ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
విశాఖపట్నం : fb.com/vaartha
Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
14-6-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 135 పేజీలు: 12 వెల: 6.50

ఉగ్రమూకల ఏరివేతకు కార్యాచరణ: ప్రధాని
ఎన్నికల్లో ఓడిన మాజీలు రాజ్యసభకు
5లో

# మెగా డీఎస్సీపై తొలి సంతకం



గురువారం సచివాలయంలో తొలి సంతకాలు చేసిన సిఎం చంద్రబాబు. చిత్రంలో మంత్రులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, నిమ్మల, పయ్యావుల తదితరులు

## లాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై మలి సంతకం చేసిన సిఎం చంద్రబాబు

## అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ, పెన్షన్ల పెంపు, నైపుణ్య గణనపై కూడా సంతకాలు

## సచివాలయానికి వస్తున్న చంద్రబాబుకు భారీగా స్వాగతం పలికిన రైతులు

**విజయవాడ,జూన్ 13,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజాగ్రహానికి గురైన ఎంతటి వారైన కాలగతిలో కలిసి పోవాల్సిందేనని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ప్రజలు తనపై అపార నమ్మకంతో ఇచ్చిన అధికార బాధ్యతలను అత్యంత అంకితభావంతో నిర్వహిస్తానని స్పష్టం చేసారు.ముఖ్యమంత్రిగా నిన్న ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబునాయుడు గురువారం సాయంత్రం 4.41 గంటలకు సచివాలయంలోని మొదటి బ్లాక్‌లోని తన చాంబర్‌లో వేదపండితుల మంత్రోచ్ఛరణ మధ్య ప్రత్యేక పూజలు చేసి బాధ్యతలు చేపట్టారు.ఆయన ఈ సందర్భంగా ఆయన ఎంతో ఉత్సాహంగా కన్పించారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించడానికి వెలగపూడి సచివాలయానికి ప్రత్యేక వాహనంలో ఉండవల్లి నుంచి బయలుదేరారు.దారి పోడువున అమరావతి రైతులు ఆయన పూలు జల్లి,హర్షధ్వనులు ఘన స్వాగతం పలికారు.
సచివాలయానికి నిర్దేశిత సమయానికి చేరుకుని చంద్రబాబు ముఖ్యమంత్రిగాబాధ్యతలను నిర్వహించారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన చంద్రబాబుకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్, రాష్ట్ర మంత్రులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్ తదితరులు అభినందించారు, సిఎం హోదాలో సచివాలయానికి వచ్చిన చంద్రబాబుకు వివిధశాఖల ఉన్నతాధికారులు,ఉద్యోగ సంఘాల నేతలు ఘనస్వాగతం పలికారు.ఇక ముఖ్యమంత్రి బాధ్యతలను స్వీకరించిన వెంటనే 15,347 ఉపాధ్యాయుల పోస్టుల భర్తీకి సంబంధించి మెగా డీఎస్సీ దస్త్రంపై సంతకం చేసారు. మేగా డీఎస్సీలో కేటగిరి వారిగా >>2



గురువారం తిరుమలలో ధ్వజస్తంభానికి మొక్కుతున్న సిఎం చంద్రబాబు నాయుడు దంపతులు

# తిరుమల నుంచే ప్రక్షాళన చేస్తా

## దేశంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలుపుతా: సిఎం చంద్రబాబు

**తిరుమల, జూన్ 13ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో గత ఐదేళ్ల అరాచక పాలననుండి ప్రజాపాలన దిశగా అడుగులు వేస్తున్నామని, పేదరికం లేని సమాజం కోసం నిత్యం పనిచేస్తానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలిపారు. కులదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమల పవిత్రతను కాపాడుతానని, ఇక్కడ గోవింద నామం తప్ప మరొకటి వినిపించకూడదన్నారు.రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నానన్నారు. ముఖ్యమంత్రిగా నాల్గవ సారి >>2

# శాఖలపై మల్లగుల్లాలు

- ఇంకా కొలిక్కిరాని కసరత్తు
- ఉపముఖ్యమంత్రిగా పవన్ ఖాయం
- స్పీకర్‌గా జనసేన ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ ప్రస్తావన
- నాదెండ్లకు పౌరసరఫరాలు ఇచ్చే సూచన



**విజయవాడ,జూన్13, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ మంత్రులకు శాఖల కేటాయింపు ఇంకా కసరత్తు జరుగుతునే ఉంది., మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన 24మంది మినిస్టర్స్‌కు సిఎం చంద్రబాబు శాఖలను కేటాయించాల్సి ఉంది, ఆయన తిరుమల స్వామివారి దర్శనం చేసుకుని విజయవాడ చేరుకున్నారు.అక్కడ శ్రీకనకదుర్గమ్మ వారిని దర్శించుకుని ఉండవల్లిలోని తన నివాసగృహంలో మంత్రుల శాఖలపై కసరత్తు చేసారు. అయితే ఒక కొలిక్కిరాలేదు.ఈ రాత్రిగాని శుక్రవారం ఉదయంగాని మంత్రుల శాఖలు ప్రకటిస్తామని చంద్రబాబు ప్రకటించారు.మంత్రుల అభీష్టం, వారి సామర్థ్యాన్ని బట్టి శాఖలు కేటాయిస్తామని ఇప్పటికే చంద్రబాబు చేసారు.ఈ క్రమంలో మంత్రి పదవులపై భాగస్వామ్య పక్షాలతో ఆయన అవగాహనకు వచ్చారంటున్నారు. పంచాయతీరాజ్‌శాఖ మంత్రిత్వశాఖతో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు చంద్రబాబు అవకాశం ఇచ్చినట్టు సమాచారం ఇచ్చారు.కందుల దుర్గేష్‌కు సినిమాటోగ్రఫీ శాఖ,నాదెండ్ల మనోహర్‌కు పౌరసరఫరాలశాఖ కేటాయిస్తారన్నది స్పష్టమైంది.ఇక అసెంబ్లీ స్వీకరుగా జనసేన అవనిగడ్డ అభ్యర్థి డాక్టర్ మండలి బుద్ధప్రసాద్‌కు సభాపతి అవకాశం దక్కుతుందంటున్నారు.
ప్రస్తుతం హోంశాఖ/ఆర్థిక మంత్రిత్వశాఖలకు అచ్చెన్ననాయుడు, ఐటీశాఖ నారా లోకేష్ కేటాయించే అవకావం ఉంది. వైద్య ఆరోగ్యశాఖ సిఎం చంద్రబాబు తన దగ్గర ఉంచుకునే వీలుంది. పురపాలక శాఖకు ఆనం నారాయణరెడ్డి, ఇరిగేషన్‌కు సంబంధించ పార్ధసారధికి, పశు సంవర్ధకశాఖ కొల్లు రవీంద్రకు వంగలపూడి అనితకు స్త్రీ శిశుసంక్షేమశాఖలు కేటాయించే అవకాశం ఉంది.

**'అయిదేళ్ల తర్వాత మిమ్మల్ని కలిశాం'**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గురువారం సాయంత్రం 4.41 గంటలకు సచివాలయంలో తన ఛాంబర్‌లో బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల హామీలపై తొలిసంతకాలు పెట్టారు. అనంతరం ఇంటికి వెళుతున్న చంద్రబాబు నాయుడు సచివాలయం మొదటి బ్లాక్ వద్ద మీడియా ప్రతినిధులను చూసి కారు ఆపారు.. కారు దిగి ముందుకు వచ్చి మీడియా ప్రతినిధులను స్వయంగా పలకరించారు. సీనియర్ రిపోర్టర్లను పేర్లతో పలకించి ఎలా ఉన్నారు. ఏం చేస్తున్నారు అని ఆప్యాయంగా అడిగారు. 5 ఏళ్ల తర్వాత తాము సిఎంను కలిశామని, స్వేచ్ఛగా దగ్గరకు వచ్చి మాట్లాడుతున్నామని మీడియా ప్రతినిధులు బదులిచ్చారు.
రాష్ట్ర పరిపాలనా కేంద్రమైన సచివాలయంలో ఉండే తాము గత అయిదేళ్లుగా సిఎంను కనీసం కలవలేకపోయామని, పాలనా అంశాలపై కూడా మాట్లాడలేదని రిపోర్టర్లు అభిప్రాయం వ్యక్తం చేశారు. సచివాలయంలో వార్తలు కవర్ చేసి తాము 5ఏళ్ల తర్వాత సిఎంను కలిశామని నవ్వుతూ అన్నారు.
ఇకనుంచి మీకు చాలా పని ఉంటుంది అంటూ సిఎం వారితో అన్నారు. పాలనలో సమూల మార్పు ఉంటుందని, అన్ని చోట్లా మార్పు ఉండబోతుందని సిఎం మీడియా ప్రతినిధులతో వ్యాఖ్యానించారు. తనకు శుభాకాంక్షలు తెలిపిన మీడియా ప్రతినిధులకు సిఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. మళ్లీ కలుద్దాం అంటూ ఉండవల్లి నివాసానికి వెళ్లారు.



విద్యుత్ ధగధగల్లో సచివాలయం

# రాజధానిలో వెలుగు జిలుగులు

## ఇక నిరంతరాయంగా విద్యుత్ సరఫరా

**విజయవాడ,జూన్13,ప్రభాతవార్తప్రతినిధి:** నవ్యాంధ్ర రాజధాని అమరావతిలో సచివాలయం, అసెంబ్లీ, హైకోర్టుతోపాటు ఎయిమ్స్ వంటి ప్రతిష్ఠాత్మకమైన సంస్థలు ఉన్నందున అంతరాయాలు లేకుండా విద్యుత్తు సరఫరా చేసేందుకు వీలుగా పనులు ప్రారంభించారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో 33 కేవీ సబ్ స్టేషన్లు 20 నిర్మించి, వాటి నుంచి వినియోగదారులకు 440 వోల్టుల సరఫరా ఇవ్వాలని నిర్ణయించారు. ప్రభుత్వం మారడంతో ఆ పనులు ఎక్కడికక్కడ ఆగిపోయాయి. వాటన్నింటినీ ఇప్పుడు తెరపైకి తెచ్చి అధ్యయనం చేస్తున్నారు. తాజాగా ప్రతి సబ్ స్టేషన్‌నూ రెండు నుంచి మూడు 33 కేవీ లైన్లతో అనుసంధానం చేస్తున్నారు. ప్రస్తుతం ఎయిమ్స్ లోని సబ్ స్టేషన్ నుంచి 33 కేవీ లైను ద్వారా సచివాలయం, హైకోర్టు, అసెంబ్లీ విద్యుత్ సరఫరా అవుతోంది. దీనికి అదనంగా తాడికొండ 132 కేవీ స్టేషన్ నుంచి మరో 33 కేవీ లైనును సచివాలయం వద్ద ఉన్న కేంద్రానికి అనుసంధానించారు. ఒకవేళ ఎయిమ్స్, తాడికొండల్లో సమస్యలు తలెత్తినా.. కొండవీటివాగు వద్ద ఉన్న కేంద్రం నుంచి సచివాలయానికి సరఫరా ఇచ్చేందుకు కొత్తగా 33 కేవీ లైను నిర్మిస్తున్నారు. ఎయిమ్స్‌లో ఉన్న కేంద్రంలో సాంకేతిక సమస్యలు ఏర్పడినా ఆసుపత్రికి సరఫరా ఆగిపోకుండా ఉండేందుకు కొండవీటివాగు కేంద్రం నుంచి 33 >>2



# గ్రామ వలంటీర్ వ్యవస్థ యధాతథం

## - మంత్రి నిమ్మల

**విజయవాడ,జూన్13,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో గ్రామ వాలంటీరు వ్యవస్థ కొనసాగుతుందని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేసారు. ఈ వ్యవస్థ రద్దు కాలేదని తెలిపారు.కేవలం ఎన్నికల సమయంలో తాత్కాలికంగా వారిని విధుల నుంచి దూరంపెట్టినట్లు చెప్పారు. వాలంటీర్లు, ప్రభుత్వం నుంచి గౌరవవేతనం పొందుతున్న వ్యక్తులని పేర్కొన్నారు.త్వరలోనే ప్రభుత్వం ఈ వ్యవస్థపై సమీక్ష నిర్వహిస్తుందన్నారు.ఆయన గురువారం సాయంత్రం మీడియాతో మాట్లాడుతూ వాలంటీర్లు, ప్రభుత్వంనుంచి గౌరవ వేతనం పొందుతున్న వ్యక్తులని పేర్కొన్నారు.త్వరలోనే ప్రభుత్వం ఈ వ్యవస్థపై సమీక్ష నిర్వహిస్తుందని, వారిని ప్రజాసేవ కోసం వినియోగించుకుంటుందని చెప్పారు.ప్రజలకు ఇంటి వద్దే పించణు అందించే ప్రయత్నం చేస్తున్నట్లు వెల్లడించారు. ఒక్కొక్కటిగా అన్ని హామీలు నెరవేరతాయని తెలిపారు.శాఖల వారిగా శ్వేత పత్రాలు విడుదల చేస్తున్నామన్నారు.

# ఇక చంద్రబాబు తప్పులను లెక్కిద్దాం

## ప్రస్తుతం కూటమి హనీమూన్ నడుస్తోంది
## మనకు ప్రతిపక్ష హోదా సందేహమే..
## కార్యకర్తల సమావేశంలో జగన్



**విజయవాడ,జూన్13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రస్తుతం మహాకూటమి హనీమూన్ నడుస్తుందని మాజీ సీఎం జగన్ వ్యాఖ్యానించారు. మనం ఎప్పటికి ప్రజల్లో ఉండే వాళ్ల బలంలోనే అధికారంలోకి వచ్చాం,ఎక్కడో ఎదో జరిగింది, దానిపై పునరాలోచన చెద్దాం. చంద్రబాబు మనల్ని ఏమీ చేయలేడు,మహా అయితే నాలుగు కేసులు పెడతారు.ఇబ్బందులు పెడతారు. దేన్నయినా ఎదుర్కొందామన్నారు. మళ్లీ జనంలోకి వెళ్లనున్నట్లు వైకాంగ్రెస్ పార్టీ నేతల కీలక సమాచారం. ఇందు అనుగుణంగా జగన్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.రోజు ముఖ్యనేతలు,మాజీ మంత్రులతో బేటీ అవుతున్నారు.ఆయా నియోజకవర్గాల్లో పార్టీ క్యాడర్ ఎన్నికల తరువాత ఎలా ఉన్నారని ఆయన వారిని అడుగుతున్నారు.దాడులపై ఇప్పటికే పార్టీపరంగా ఆయన కమిటీల వేసినట్లు చెబుతున్నారు. అసెంబ్లీ సమావేశాలు మరో నాలుగు రోజుల్లో జరుగుతాయనే కథనాల క్రమంలో గురువారం వైకాంగ్రెస్ శాసనమండలి సభ్యులతో మాజీ సీఎం జగన్ సమావేశం నిర్వహించారు. గతంలో నేను 14 నెలలపాటు పాదయాత్ర చేసాను, ఆ వయస్సు,ఆ సత్తువ నాలో ఇప్పటికి ఉన్నాయి.ప్రజలతో కలిసి పోరాటం ముమ్మరం చేద్దామన్నారు.మనం చేయాల్సిందల్లా వాళ్ల పాపాలు పండేదాకా వేచి చూడటమేనని జగన్ వ్యాఖ్యానించారు.ఇక అసెంబ్లీ మనకున్న సంఖ్యా బలం ప్రకారం ప్రతిపక్ష హోదా ఇస్తారా అనేది సందేహమే. మనం కచ్చితంగా ప్రజల్లోనే ఉందాం, రోజులు గడిచేకొద్ది మనం ప్రజల్లో వెళదాం,త్వరలో జనంలోకి వెళ్లాలని ఆయన పార్టీ నేతలకు స్పష్టంగా చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా >>2



# అరుణాచల్ సిఎంగా పెమాఖండూ

**ఇటానగర్, జూన్ 13:** అరుణాచల్ బిజెపి శాసనసభా పక్ష నేతగా పెమా ఖండూఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో గురువారం ఆయన అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారంచేసారు. గవర్నర్ లెఫ్టినెంట్ ఝనరల్ కెటి పర్నాయక్ పెమాఖండుచేత ప్రమాణంచేయించారు. రాజధాని ఇటానగర్‌లోని దోర్జీ ఖండూ కన్వెన్షన్ హాలులో జరిగిన ప్రమాణ స్వీకారోత్సవంలో పలువురు మంత్రులు కూడా ప్రమాణస్వీకారంచేసారు. రాష్ట్ర డిప్యూటి సిఎంగా చౌనా మీన్ ప్రమాణంచేసారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, కేంద్రమాజీ మంత్రి రవి శంకర్ ప్రసాద్, అస్సాం సీఎం హిమంత బిశ్వశర్మ, సిక్కిం ముఖ్యమంత్రి ప్రేమ్‌సింగ్ తమాంగ్ తదితరప్రముఖులు పెమా ఖండూ ప్రమాణస్వీకార కార్యక్రమానికి హాజరయ్యారు. కొత్తకేబినెట్‌లో ఎనిమిది మంది కొత్తవారికి స్థానం కల్పించారు. వారిలో మాజీ సీఎం సతీమణి దాసంగ్లు పుల్ కూడా ఉన్నారు. ఆ తర్వాత వారికి పోర్టుఫోలియోలు కేటాయింపు జరుగుతుందని ప్రకటించారు. ముందురోజు పెమాఖండు >>2

# పిన్నెల్లి బెయిలు పిటిషన్‌పై విచారణ 20కి వాయిదా

## అరెస్టు చేయకుండా ఇచ్చిన ఉత్తుర్వులు కొనసాగింపు




**విజయవాడ,జూన్13,ప్రభాతవార్తప్రతినిధి:** మాచర్ల మాజీ ఎంఎల్‌ఏ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌పై గురువారం హైకోర్టులో విచారణ జరిగింది.పాల్వాయిగేటు పోలింగ్ కేంద్రంలో ఇవిఎం ధ్వంసం సహా మరో నాలుగు కేసుల్లో ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్లపై విచారణను హైకోర్టు ఈ నెల 20కి వాయిదా వేసింది.అరెస్ట్ నుంచి పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి రక్షణ కల్పిస్తూ హైకోర్టు గతంలో ఇచ్చిన ఉత్తర్వులు జూన్ 20 వరకు పొడిగిస్తూ ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది.గత నెల13న ఎన్నికల పోలింగ్ సందర్భంగా పాల్వాయిగేటు పోలింగ్ కేంద్రంలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తన అనుచరులతో కలిసి దౌర్జన్యంగా ప్రవేశించి ఇవిఎంలు బద్దలు కొట్టారన్న అభియోగాన్ని ఇసి చేసింది.ఈ ఘటనకు సంబంధించి ఏడేళ్ళ వరకు శిక్ష పడే 10 కేసులు నమోదు చేసినట్లు ఇసి ప్రకటించింది.ఆయన అరెస్ట్ చేసే క్రమంలో పిన్నెల్లి అరెస్ట్‌పై నిర్దేశిత గడువు వరకు హైకోర్టు మధ్యంతర స్టేను జారీ చేసింది.తాజాగా ఈ గడువును హైకోర్టు ఈ నెల 20 వరకు పెంచింది.

**వాసుదేవరెడ్డి బెయిల్ పిటిషన్ వాయిదా**

ఆంధ్రప్రదేశ్ స్టేట్ బెవరేజస్ కార్పొరేషన్ లిమిటెడ్ మాజీ ఎండీ,ఐఆర్‌టీఎస్ అధికారి వాసుదేవరెడ్డిపై సిఐడి కేసు నమోదు చేసింది. ఆయనపై సంస్థకు చెందిన కీలక డాక్యుమెంట్లు మాయం చేసారని సిఐడి ఆరోపణ చేసింది.
ఈ కేసులో తనకు బెయిల్ ఇవ్వాలంటూ వాసుదేవరెడ్డి ఏపీ హైకోర్టు ఆశ్రయించారు.ఈ కేసులో తనకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని వాసుదేవరెడ్డి హైకోర్టు కోరారు.అయితే సిఐడి తరపు న్యాయవాది పోసాని వెంకటేశ్వర్లు వాదనలు విన్పించారు. అనంతరం పిటిషన్‌పై విచారణను హైకోర్టు వాయిదా వేసింది.ఈ లోపు అరెస్ట్ నుంచి రక్షణ కల్పించేందుకు హైకోర్టు నిరాకరించింది. ఏపీఎస్‌బీసీఎల్ ప్రధాన కార్యాలయం నుంచి దస్త్రాలు, కంప్యూటర్లు పరికరాలు,ఇతర పత్రాలను వాసుదేవరెడ్డి ఈ నెల 6న కారులో తరలిస్తుండగా చూసామంటూ కంచికచర్ల వాసి గద్దె శివకృష్ణ ఇచ్చిన ఫిర్యాదుపై సిఐడి కేసు పెట్టింది.విలువైన ఆధారాలు,వస్తువులు ధ్వంసం, చోరీ, నేరపూరిత కుట్ర తదితరం అభియోగాలపై ఐపిసి 427.379 రెడ్‌విత్ 120బీ సెక్షన్ల కింద సిఐడి కేసు నమోదు చేసింది.

# రాష్ట్రమంతా బడులు మొదలు

## విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

**విజయవాడ జూన్ 13 ప్రభాతవార్త ప్రతినిధి:** వేసవి సెలవుల అనంతరం ఏపీలో గురువారం పాఠశాలలు తెరుచుకునున్నాయి. విద్యార్థులు, ఉపాధ్యాయులు నేటి నుంచి బడిబాట పట్టనున్నారు. ప్రతి ఏటా జూన్ 12 నుంచి తరగతులు ప్రారంభమవుతాయి. కానీ ఈ ఏడాది నూతన ప్రభుత్వం కొలువుదీరనున్న నేపథ్యంలో అదనంగా ఓ రోజు సెలవువచ్చింది. బడులు ప్రారంభమవుతున్న నేపథ్యంలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.
మొదటి రోజే విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు ఇస్తామని పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్‌ప్రకాష్ గతంలో చెప్పారు. ఈ క్రమంలో నేటి నుంచే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, కిట్లు పంపిణీ చేయనున్నారు. యూనిఫారంతో పాటు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, విద్యాకానుకను పూర్తిస్థాయిలో అందించేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు.
రాష్ట్రంలో మొత్తం 62,023 స్కూల్స్ ఉండగా వీటిలో ప్రభుత్వ యాజమాన్యంలో 44,954 పాఠశాలలు, ప్రైవేటు యాజమాన్యంలో 15,784, ఎయిడెడ్‌లో మరో 1,225 పాఠశాలలు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వ ఆదీనంలో మరో 60 పాఠశాలలు ఉన్నాయి. కేంద్ర పాఠశాలలు మినహా మిగతా పాఠశాలలు నేడు ప్రారంభమవుతాయి. ఇక కేంద్రీయ విద్యాలయాలు ఈనెల 21న, నవోదయ విద్యాలయాలు 30న ప్రారంభం కానున్నాయి.



గురువారం విజయవాడ కనకదుర్గమ్మ దర్శనానికి వచ్చిన సిఎం చంద్రబాబు దంపతులకు అమ్మవారి చిత్రపటాన్ని బహూకరిస్తున్న దృశ్యం

## దుర్గమ్మను దర్శించిన చంద్రబాబు దంపతులు

**ఇంద్రకీలాద్రి, జూన్ 13, ప్రభాతవార్త :** దుర్గమ్మను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దంపతులు గురువారం దర్శించుకున్నారు. ముఖ్యమంత్రిగా నాలుగోసారి ప్రమాణస్వీకారం చేసిన అనంతరం దుర్గమ్మను దర్శించుకోటానికి ఆలయానికి వచ్చారు. ఆయనకు జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు దేవదాయ శాఖ కమీషనర్ ఎస్ సత్యనారాయణ, ఆర్‌జెసి రత్నరాజు, ఆలయ ఇఓ కెఎస్ రామారావు, మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఆర్‌డిఓ బిహెచ్‌ఒ భవానీ శంకర్, రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపిలు కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, టిడిపి నేతలు బుద్దా వెంకన్న, కె పట్టాభిరాం, నాగుల్‌మీరా, జంపాల సీతారామయ్య తదితరులు ఘన స్వాగతం పలికారు. అనంతరం చిన్నారులు సంప్రదాయ నృత్యంతో స్వాగతం నడుమ ముఖ్యమంత్రి దంపతులు రాజగోపురం వద్దకు చేరుకున్నారు. అక్కడి నుండి ఆలయ వేదపండితులు పూర్ణకుంభంతో ముఖ్యమంత్రి దంపతులకు స్వాగతం పలికి వేదమంత్రోచ్ఛారణతో అమ్మవారి దర్శనానికి తోడ్కొని వెళ్ళారు. అంతరాలయంలో అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆశీర్వాద మండపంలో వేదపండితులు వేదాశీ ర్వచనం పలికారు. దేవదాయ శాఖ కమీషనర్, ఆలయ ఇఓలు ముఖ్యమంత్రి దంపతులకు అమ్మ వారి శేష వస్త్రం, పట్టువస్త్రాలను, అమ్మవారి ప్రసాదాలను, అమ్మవారి జ్ఞాపికను అందజేశారు. అనంతరం ముఖ్యమంత్రి దంపతులు అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు.

## ప్రక్షాళన చేస్తా

>> ప్రమాణస్వీకారం చేసిన అనంతరం తొలిసారిగా కుటుంబంతో కలసి చంద్రబాబు, మంత్రులు నారాలోకేశ్, నారాయణ గురువారం ఉదయం శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. కేంద్రమంత్రి పీయూష్‌గోయల్ దంపతులు ఆలయంలోనికి చేరుకుని చంద్రబాబుతో కలసి శ్రీవారిని దర్శించుకున్నారు. నాల్గవసారి సిఎం హోదాలో తొలిసారిగా గురువారం ఉదయం గాయత్రినిలయం అతిథిగృహంలో మీడియాప్రతిని ధులతో మాట్లాడారు. తాను ఏ సంకల్పంచేసినా ఒక్కనిమిషం వేంకటేశ్వరస్వామిని తలచుకుని ఆ సంకల్పం ప్రకారం చేయడం జరుగుతుందన్నారు. వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం,దేశ రాజకీయాల్లో ముఖ్యపాత్ర పోషించే పరిస్థితి వచ్చిందన్నారు. 1983లో అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీరామారావు తలపెట్టిన ఉచిత భోజనం పథకం నిరంతరాయంగా కొనసాగుతోందన్నారు. తరువాత దేవాన్ష్ పుట్టినప్పటి నుండి ఒకరోజు అన్నదానం కార్యక్రమానికి విరాళం ఇస్తున్నాన్నారు. తాను ఎప్పుడూ వేంకటేశ్వరస్వామిని ఒక్కటే కోరుకుంటానని, తాను పవిత్రమైన మనసుతో నిద్రలేచి బయటకు వచ్చేముందు నిమిషంపాటు స్వామివారిని ధ్యానం చేస్తాన్నారు.

# మెగా డీఎస్సీపై తొలి సంతకం

>> గమనించినప్పుడు ఎస్టీటీ 6371, సిఐటి 132, స్కూల్ అసిస్టెంట్లు 7725, టిజిటి 1781, పిజిటి 286, ప్రిన్సిపల్స్ 52 ఉన్నాయి.రాష్ట్రంలో సుదీర్ఘకాలం నుంచి ఉపాధ్యాయుల పోస్టుల భర్తీ కోసం నిరుద్యోగ ఉపాధ్యాయులు ఎదురు చూస్తున్నారు.వారికి ఎన్నికల వాగ్దానంగా ముఖ్యమంత్రిగా బాధ్యతలను స్వీకరించిన వెంటనే సంబంధిత ఫైల్‌పై సంతకం చేస్తానని చంద్రబాబు వాగ్దానం చేసారు.అన్నట్లుగానే డీఎస్సీ నోటిఫికేషన్‌పై చంద్రబాబు తన తొలిసంతకం చేసారు. ఏపి ల్యాండ్ టైటిలింగ్ యాక్టురద్దు ఫైల్‌పై చంద్రబాబు రెండో సంతకం చేసారు.ఈ యాక్ట్ అమలులోకి వస్తే ఎవ్వరి భూములపై వారికి హక్కులుండవని,ప్రభుత్వమే వీటిని స్వాధీనం చేసుకుంటుందని భయం రైతాంగంలో బాగా పాతుకుని పోయింది దీంతో ఈ యాక్ట్‌ను రద్దు చేస్తానని చంద్రబాబు స్పష్టం చేసారు.అన్నట్లుగా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ బిల్లును ఆయన రద్దు చేసారు.వృద్ధులకు ఏప్రిల్ నెలనుంచి వర్తించే విధంగా నెలకు రూ.4వేలు పెన్షన్ పెంపు వర్తించే విధంగా చర్యలు తీసుకుంటానని చంద్రబాబు ఎన్నికల్లో ప్రకటించారు.అన్నట్లుగానే పెన్షన్‌ను పెంచుతూ రూపొందించిన ఫైల్‌పై సిఎం చంద్రబాబు తన మూడో సంతకం చేసారు.గతంలో చంద్రబాబు ప్రభుత్వంలో సామాన్య ప్రజలకు ఉపయుక్తం రూ.5కే అల్పాహారం,భోజనం అందించే అన్నా క్యాంటీన్లు అమలు చేసారు.ఇవి పేదలకు ఎంతో ఉపకరంగా ఉండేవి.వీటిని జగన్ ప్రభుత్వం రద్దు చేసిన వాటి స్థానే తిరిగి అన్నా క్యాంటీన్లు తీసుకుని వస్తానని చంద్రబాబు ప్రకటించారు.ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన బాబు అన్నట్లుగానే నాలుగొవ సంతకం అన్నాక్యాంటీన్లు ప్రారంభానికి సంబంధించిన ఫైల్‌పై సంతకం చేసారు.నైపుణ్యగణనపై ఐదో సంతకం చేసారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ తాము ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేస్తామన్నారు.ప్రతి కార్యక్రమాన్ని విశ్లేషించిన తరువాతే వాగ్దానం చేసామన్నారు. వాటికి సంబంధించి నిపుణులతో విశ్లేషించి అమలు చేస్తామన్నారు.పరిపాలన వ్యవస్థను ప్రజల వద్దకు తీసుకువె దిశలో తమ ఆలోచన సరళి ఉందన్నారు.ఇక సిఎం చంద్రబాబును కలిసేందుకు భారీగా ఐఎఎస్ అధికారులు క్యూలుకట్టారు. వారిలో గత ప్రభుత్వహయంలో కీలకంగా వ్యవహరించిన అధికారులున్నారు. వారందరు సిఎం చంద్రబాబును కలుసుకుని అభినందించారు.

## కేంద్ర సహాయ మంత్రిగా 'పెమ్మసాని' బాధ్యతల స్వీకారం

### అవకాశం కల్పించిన మోడీ, సిఎం చంద్రబాబుకు ధన్యవాదాలు : చంద్రశేఖర్



గురువారం న్యూఢిల్లీలో పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్న పెమ్మసాని చంద్రశేఖర్

**అమరావతి, జూన్ 13, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజాసేవకు అవకాశం కల్పించిన నరేంద్రమోడీ, ఎపి సిఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు అని కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. ప్రజలు, నాయకుల అంచనాలకు తగిన విధంగా పనిచేస్తానని అన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించే ఏ ఒక్క అవకాశాన్ని కూడా వదిలిపెట్టను అని అన్నారు. ఢిల్లీలోని స్థానిక సంచార్ భవన్‌లో కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రిగా డాక్టర్ పెమ్మసాని బాధ్యతలు చేపట్టారు. కార్యాలయంలోకి అడుగుపెట్టిన పెమ్మసాని సంబంధిత అధికారులు ఆత్మీయంగా ఆహ్వానం పలికారు. బాధ్యతల స్వీకరణ అనంతరం అధికారులతో ఆయన మాట్లాడారు. శాఖాపరమైన వివరాలు, కార్యాలయం తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు.

అలాగే ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేసే క్రమంలో అందరి సహకారం ఉండాలని, మన మేధస్సును రాష్ట్రాన్ని, దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిం చేందుకు ఉపయోగించాలని అన్నారు. తనను, తన వ్యక్తిత్వాన్నినమ్మి ఇంతటి బాధ్యతను అప్ప గించిన ప్రధానమంత్రి మోడీ, సిఎం చంద్రబాబు నాయుడుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రతిభావంతులైన జ్యోతిరాధిత్య సింధియా, శివరాజ్‌సింగ్ చౌహాన్‌లతో కలిసి పనిచేయటం ఎంతో గర్వంగా ఉందన్నారు. రాష్ట్ర, దేశఖ్యాతిని దశదిశలా ఇనుమడింప చేసేలా .. తన పనితీరు ఉండబోతోందని అన్నారు. ఈ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో సంబంధిత శాఖ ఉన్నతాధికారులు, అధికారులు పాల్గొన్నారు.



గురువారం న్యూఢిల్లీలో పౌరవిమానయాన శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తున్న రామ్మోహన్ నాయుడు

## పదవీ బాధ్యతలు స్వీకరించిన కింజరాపు రామ్మోహన్‌నాయుడు

**శ్రీకాకుళం, జూన్ 13 ప్రభాతవార్త:** ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల్లో ఎంపీగా గెలుపొందిన కింజరాపు రామ్మోహన్‌నాయుడు ఆయన తండ్రి దివంగత ఎర్రనా న్నయుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, నరేంద్రమోడీ, జిల్లా ప్రజల ఆశీర్వాదంతో పౌర విమానయాన శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈజ్ ఆఫ్ ఫ్లయింగ్ అనే ఉద్దేశ్యంతో తన పదవీ కాలంలో భారతీయ విమానయాన రంగాన్ని గ్లోబల్ లీడర్ లలో ఒకటిగా చేయాలని ఆయన తెలిపారు. దేశంలో ఉండే ఎయిర్‌పోర్ట్స్ గాని, మనం చేసే కార్యక్రమాలుగాని ఎకో ఫ్రెండ్లీ, పర్యావరణానికి అనూకలంగా చేసే విధంగా కార్యక్రమాలు చేస్తామని అన్నారు. దానితో పాటు ఎయిర్ పోర్ట్స్ నిర్మాణాలు చేపడతామని, బడ్జెట్ కూడా నెల రోజుల్లో ప్రవేశపెట్టబోతున్నారు కాబట్టి దానికి కావల్సినటువంటి ఫండ్స్, స్కీంలు మా తాలుక ఆలోచన అంతా టైర్ టు టైర్ సీటీస్ కూడా ఎయిర్‌పోర్ట్స్, సౌకర్యాలు చేరువ చేస్తామన్నారు.

ఒక సాధారణ వాహనంకింద ఎయిర్ ఫ్లైయింగ్‌ని సామాన్యునికి అందుబాటులో తెస్తామని దీని కోసం మౌళిక సదుపాయాలు, ప్రాజెక్ట్స్ కొత్తగా మొదలు పెట్టాల్సినవి కావు గతం నుంచి నిర్వహించబడుతున్నాయని, కొన్ని మధ్యలో ఉన్నాయని, కేంద్ర ప్రభుత్వ సహకారంతో పూర్తి స్థాయిలో చేస్తామని తెలిపారు.

# తప్పులను లెక్కిద్దాం

>> పర్యటిస్తానని వారికి ఆయన సమాచారం అందించారు. ప్రజల్లో మన పట్ల అపార అభిమానం ఉంది. మన కార్యకర్తలకు దైర్యం ఇవ్వాల్సిన అవసరం ఉంది.నేను నేరుగా వారి వద్దకు వస్తాను.దైర్యం చెబుతానని జగన్ వ్యాఖ్యానించారు. ఇటీవలి ఎన్నికల ఫలితాలు శకుని పాచికల మాదిరిగా ఉన్నాయి.ఈవీఎంల గురించి దేశ వ్యాప్తంగా చర్చ జరగాలన్నారు. ఎన్నికల ఫలితాలతో మనోస్థైర్యం కోల్పోవద్దు. మేనిఫెస్టోను పరమ పవిత్రంగా భావించి 99శాతం హామీలు అమలు చేసామన్నారు.ప్రజామోదం పొందిన తరువాత ఎన్నికలకు వెళ్ళాం,ఎన్నికల్లో ఏం జరిగిందో అర్ధం కావడం లేదన్నారు, 2019-24 మధ్యకాలం వేగంగా గడిచింది.మరో అయిదేళ్ళు అలానే గడిచిపోతాయి,చంద్రబాబు తప్పులు పండుతాయి.మనం అధికారంలోకి వస్తామన్నారు.గెలిచిన 11 మంది ఎంఎల్‌ఏలతో జగన్ రేపు సమావేశం అయ్యే అవకాశం ఉంది.

## వెలుగు జిలుగులు

>> కేవీ లైను వేస్తున్నారు. తాడికొండ నుంచి సచివాలయానికి వచ్చే 33 కేవీ లైను నుంచి రాయపూడి వద్ద ట్యాప్ చేసి దొండపాడు టిడ్కో ఇళ్ల వద్ద ఉన్న ఉప కేంద్రానికి కొత్తగా మరో లైను నిర్మిస్తున్నారు. ఉండవల్లిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసానికి ప్రస్తుతం ఎయిమ్స్ వద్ద ఉన్న సబ్ స్టేషన్ నుంచి 33 కేవీ లైను ద్వారా సరఫరా ఇస్తున్నారు. ఈ లైనులో ఇబ్బందులు తలెత్తితే జనరేటర్ వినియోగిస్తున్నారు. ఇకపై అలా కాకుండా ఉండేందుకు కొండవీటివాగు కేంద్రం నుంచి ఉండవల్లిలోని ఉప కేంద్రానికి 33 కేవీ లైను వేయాలని నిర్ణయించారు. తద్వారా సీఎం నివాసానికి విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా చూస్తారు.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:13/06/24

| DAY - SINGAM SERIES Dr No:243 | DAY - KUIL SERIES Dr No:243 |
|---|---|
| 1st Prize Rs.100000/- 527648 | 1st Prize Rs.100000/- 469304 |
| 2nd Prize Rs.7000/- 33697 | 2nd Prize Rs.7000/- 33390 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00278 05212 10684 12151 21723 | 03896 05072 12864 22653 23115 |
| 34867 36245 46315 51329 95159 | 39101 46700 47753 64515 75550 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 3075 3144 3688 3938 5074 5146 5514 | 0133 1469 1755 1958 3962 4398 4958 |
| 6366 8115 8822 | 5509 6427 9651 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1337 1423 2882 4987 5129 6130 6194 | 1547 3836 4373 5635 7072 7219 8160 |
| 7489 7853 9321 | 8370 8384 8435 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0001 1585 2748 4612 6326 7810 9110 | 0097 1765 3353 4894 6743 8166 9386 |
| 0029 1611 2804 4615 6526 7834 9172 | 0162 1945 3580 4969 6928 8197 9443 |
| 0046 1632 2839 4639 6709 7897 9225 | 0218 1988 3590 5114 6947 8283 9547 |
| 0055 1689 2857 4716 6809 8024 9471 | 0264 2061 3620 5144 6974 8568 9605 |
| 0072 2014 2949 5063 6873 8186 9546 | 0304 2244 3839 5776 7034 8580 9714 |
| 0286 2020 3192 5172 6888 8338 9628 | 0421 2420 4048 5783 7286 8599 9738 |
| 0389 2024 3284 5234 6896 8352 9752 | 0535 2570 4093 5897 7359 8697 9758 |
| 0502 2073 3314 5608 6898 8560 9808 | 0725 2577 4211 6069 7471 8747 9846 |
| 0883 2097 3419 5730 6920 8567 9835 | 0800 2618 4325 6146 7523 8864 9971 |
| 0963 2130 3663 5813 7217 8615 9854 | 0879 2650 4358 6204 7774 8901 9985 |
| 1065 2272 3781 5837 7299 8651 | 1305 2704 4384 6506 7815 9085 |
| 1214 2496 4301 5965 7396 8755 | 1487 2871 4392 6562 7836 9106 |
| 1373 2550 4315 5971 7540 8771 | 1596 2970 4429 6616 7885 9152 |
| 1390 2597 4415 6221 7553 8967 | 1608 3171 4601 6692 7893 9184 |
| 1460 2712 4609 6238 7798 9042 | 1651 3221 4646 6694 7934 9192 |

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:13/06/24

| DAY - ROSA SERIES Dr No:243 | DAY - DEAR SERIES Dr No:243 |
|---|---|
| 1st Prize Rs.100000/- 631137 | 1st Prize Rs.100000/- 356775 |
| 2nd Prize Rs.7000/- 96270 | 2nd Prize Rs.7000/- 19205 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01690 25753 28071 33661 45268 | 18039 46510 57524 58195 64741 |
| 71995 75686 85491 89586 90475 | 65239 74526 89471 89670 96128 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1276 1811 3240 4027 4366 4476 4934 | 0201 4663 5459 5488 7293 8627 9093 |
| 7167 7309 9073 | 9488 9623 9927 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0880 1532 4085 5481 5684 6013 6205 | 1735 2274 3999 4626 5634 5725 7134 |
| 7545 7905 8952 | 7226 7963 8351 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0003 1574 2699 3870 5762 7614 9385 | 0033 1384 2695 4022 5660 7056 8801 |
| 0121 1629 2815 4052 5981 7647 9464 | 0049 1419 2985 4114 5706 7343 9078 |
| 0171 1636 2853 4325 6154 7716 9543 | 0076 1511 3006 4118 5737 7458 9234 |
| 0174 1642 2863 4328 6419 7805 9681 | 0153 1558 3033 4259 5804 7573 9280 |
| 0459 1687 2874 4467 6502 7877 9716 | 0254 1613 3210 4335 5959 7628 9560 |
| 0601 1805 2918 4543 6580 8019 9764 | 0256 1738 3227 4394 6000 7690 9617 |
| 0666 1840 2987 4573 6627 8372 9828 | 0277 1809 3250 4410 6047 7902 9675 |
| 0838 1936 3127 4616 6689 8374 9931 | 0672 2064 3508 4457 6175 7911 9754 |
| 0977 1962 3371 4704 6787 8504 9943 | 0718 2293 3658 4720 6767 8186 9774 |
| 1071 2055 3382 4758 6880 8505 9966 | 0881 2320 3690 5114 6808 8300 9924 |
| 1335 2088 3438 4960 6938 8764 | 1005 2412 3696 5147 6826 8372 |
| 1418 2334 3492 4987 7144 8944 | 1013 2497 3778 5285 6845 8378 |
| 1502 2459 3591 5325 7222 8994 | 1120 2572 3897 5293 6851 8505 |
| 1551 2660 3836 5504 7430 9054 | 1138 2643 3904 5341 7023 8533 |
| 1560 2675 3848 5670 7463 9061 | 1358 2664 3981 5364 7032 8668 |

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:13/06/24

| DAY - THANGAM SERIES Dr No:243 | DAY - VAIRAM SERIES Dr No:102 |
|---|---|
| 1st Prize Rs.100000/- 213312 | 1st Prize Rs.50000/- 647318 |
| 2nd Prize Rs.7000/- 70570 | 2nd Prize Rs.7000/- 78588 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04366 38497 45970 48388 51472 | 03886 12243 18589 28919 44929 |
| 52644 58547 78499 83712 92151 | 52643 61464 74380 75580 90002 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0736 0956 1261 1380 4904 5102 6759 | 0736 0823 0917 2367 4300 5552 7312 |
| 7171 9767 9968 | 9282 9611 9778 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0055 1932 3651 4655 5845 7883 8233 | 0113 0866 1107 2166 3242 3709 5271 |
| 8551 9242 9385 | 5818 7157 8400 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0077 1564 2988 4593 5768 7286 8895 | 0018 2586 4235 5566 6846 8020 9297 |
| 0089 1600 3054 4765 5869 7322 8987 | 0188 2623 4329 5650 6881 8158 9400 |
| 0175 1632 3208 5047 5935 7377 9027 | 0599 2828 4333 5702 6902 8179 9482 |
| 0191 1679 3242 5072 5952 7488 9088 | 0670 2909 4352 5737 6926 8228 9494 |
| 0514 1689 3347 5118 5956 7737 9244 | 1034 2959 4369 5789 7105 8338 9514 |
| 0622 1897 3355 5167 6229 7810 9353 | 1187 3014 4496 5848 7118 8510 9622 |
| 0670 1952 3492 5196 6362 8068 9664 | 1208 3135 4750 6044 7190 8546 9633 |
| 0910 1968 3521 5300 6387 8086 9776 | 1239 3225 4836 6184 7216 8727 9706 |
| 0998 2089 3661 5323 6413 8251 9945 | 1678 3282 4860 6280 7269 8772 9753 |
| 1085 2254 3944 5415 6516 8395 9988 | 1864 3427 4887 6364 7418 8856 9880 |
| 1208 2394 3957 5507 6616 8420 | 1911 3582 4910 6444 7583 8892 |
| 1280 2573 4252 5509 6630 8540 | 2025 3665 5015 6539 7603 9005 |
| 1329 2832 4302 5511 6777 8696 | 2108 3686 5170 6620 7623 9013 |
| 1471 2893 4322 5637 6953 8840 | 2425 3806 5303 6735 7758 9020 |
| 1492 2897 4537 5672 7076 8872 | 2579 4042 5563 6802 7999 9200 |

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:13/06/24

| DAY - NALLANERAM SERIES Dr No:243 | DAY - MANI SERIES Dr No:102 |
|---|---|
| 1st Prize Rs.50000/- 659495 | 1st Prize Rs.50000/- 971479 |
| 2nd Prize Rs.7000/- 42138 | 2nd Prize Rs.7000/- 32538 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02369 02768 13261 19816 31200 | 16004 44008 55425 63232 67307 |
| 42091 52278 53630 57040 96531 | 68856 83106 85965 88862 98878 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0415 2305 3364 4376 4439 4604 5000 | 0855 1538 3898 4014 5128 6365 7024 |
| 6529 7062 7712 | 9089 9748 9899 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0796 1319 1767 3120 4805 5812 6818 | 2833 4554 5054 5096 5941 6868 7388 |
| 7938 9464 9647 | 8040 9084 9537 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0108 1394 2386 3491 5109 7185 9083 | 0064 1791 3823 4866 6259 8004 9386 |
| 0192 1608 2652 3542 5383 7187 9158 | 0156 1880 3926 4889 6383 8036 9621 |
| 0518 1720 2827 3754 5526 7399 9243 | 0182 1881 4092 5009 6458 8060 9676 |
| 0528 1747 2852 3763 5851 7432 9452 | 0206 2031 4127 5022 6538 8415 9707 |
| 0754 1853 2954 3848 6160 7490 9583 | 0387 2076 4178 5167 6598 8426 9711 |
| 0801 1854 3013 4218 6195 7773 9661 | 0526 2231 4186 5364 6696 8506 9784 |
| 0804 1943 3047 4225 6290 7851 9776 | 0530 2374 4187 5375 6946 8529 9898 |
| 0841 1968 3077 4247 6490 8418 9938 | 0557 2640 4342 5380 7098 8553 9918 |
| 0965 2009 3179 4557 6724 8504 9961 | 0677 3058 4441 5385 7164 8693 9975 |
| 0973 2103 3319 4634 6950 8541 9985 | 0741 3246 4503 5463 7319 8808 9997 |
| 0994 2161 3325 4733 7003 8579 | 0861 3372 4540 5575 7398 8893 |
| 1125 2215 3350 4768 7063 8650 | 1053 3373 4652 5736 7633 8912 |
| 1183 2286 3444 4804 7082 8703 | 1071 3491 4699 5932 7731 8958 |
| 1215 2306 3448 4926 7100 8851 | 1158 3637 4722 5948 7802 9242 |
| 1360 2370 3483 5049 7168 8881 | 1559 3757 4731 6220 7980 9373 |

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:13/06/24

| DAY - KUMARAN SERIES Dr No:243 | DAY - VISHNU SERIES Dr No:243 |
|---|---|
| 1st Prize Rs.50000/- 422959 | 1st Prize Rs.50000/- 158254 |
| 2nd Prize Rs.7000/- 64215 | 2nd Prize Rs.7000/- 42731 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02722 13727 13751 26607 48695 | 07735 21529 54235 56659 65564 |
| 56371 70318 72567 74899 83517 | 65872 83392 85816 85866 88310 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0774 2198 2220 2961 4346 6045 6923 | 1445 1935 2084 2356 4317 5570 5660 |
| 6969 7106 7820 | 5941 6524 9294 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2614 4790 4881 5607 5883 5910 6203 | 0256 0864 1664 2786 4802 5555 6418 |
| 6272 6920 9710 | 6854 6913 7710 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0373 2025 3359 5037 5732 7055 8871 | 0028 0729 2913 4925 6363 8207 9106 |
| 0465 2026 3424 5075 5912 7118 9010 | 0067 1146 3283 4938 6450 8281 9142 |
| 0475 2290 3548 5110 5996 7640 9028 | 0076 1182 3483 5125 6733 8297 9197 |
| 0592 2295 3614 5277 6025 7715 9043 | 0095 1186 3691 5454 6885 8345 9260 |
| 0593 2321 3633 5295 6044 7779 9308 | 0135 1651 3704 5535 6959 8394 9450 |
| 0766 2538 3699 5368 6074 7798 9401 | 0148 1739 3982 5542 6978 8422 9455 |
| 0902 2552 3740 5381 6112 7799 9702 | 0183 1798 4010 5664 7201 8528 9517 |
| 0959 2612 3794 5387 6167 7995 9816 | 0298 1835 4024 5718 7322 8574 9542 |
| 1004 2646 3840 5410 6219 8033 9884 | 0305 1986 4195 5792 7359 8661 9817 |
| 1057 2732 3997 5488 6228 8474 9920 | 0308 1996 4240 5854 7567 8701 9928 |
| 1274 2883 4343 5546 6400 8654 | 0321 2214 4285 5896 7624 8794 |
| 1354 2887 4361 5558 6441 8702 | 0330 2259 4345 5911 7780 8833 |
| 1465 3044 4462 5608 6568 8710 | 0514 2351 4402 5977 7852 8954 |
| 1527 3163 4823 5640 6762 8771 | 0545 2383 4430 6001 7947 8984 |
| 1553 3230 4851 5671 7037 8852 | 0630 2546 4476 6196 8131 9007 |

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:13/06/24

| SWARNALAXMI SERIES Dr No:243 | DAY - LION SERIES Dr No:102 |
|---|---|
| 1st Prize Rs.50000/- 672598 | 1st Prize Rs.50000/- 836965 |
| 2nd Prize Rs.7000/- 26147 | 2nd Prize Rs.7000/- 93174 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15628 26594 37442 48286 59483 | 14565 25604 36348 47389 58173 |
| 61286 72132 83534 83825 94678 | 58724 69427 71512 82655 93489 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0278 1890 2175 3294 3401 7566 8290 | 0300 0325 2402 2628 3275 4106 6015 |
| 9676 9689 9918 | 6977 9761 9989 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0719 0875 1425 2770 3418 5031 5288 | 2918 3710 4303 4665 4709 6929 7089 |
| 9277 9345 9968 | 9249 9720 9816 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0011 1347 2420 3705 5478 6795 8262 | 0023 1207 2629 4611 6156 7544 9060 |
| 0031 1514 2426 3748 5767 6798 8874 | 0044 1283 2635 4731 6297 7687 9079 |
| 0090 1538 2461 3856 5917 7106 9116 | 0215 1307 2647 4775 6355 7688 9104 |
| 0147 1587 2492 4114 6009 7473 9185 | 0409 1328 2880 5038 6498 7694 9223 |
| 0192 1725 2509 4343 6012 7522 9301 | 0480 1457 2904 5059 6818 7778 9334 |
| 0267 1989 2563 4563 6096 7604 9523 | 0524 1471 2950 5146 6821 7826 9423 |
| 0279 2054 2853 4611 6304 7726 9553 | 0589 1521 2992 5262 6892 7937 9458 |
| 0330 2093 3065 4634 6323 7850 9669 | 0768 1531 3101 5351 7008 7947 9863 |
| 0341 2100 3209 4707 6339 7957 9797 | 0845 1816 3119 5420 7063 8210 9874 |
| 0354 2130 3226 4737 6371 7975 9849 | 0854 2023 3297 5580 7167 8449 9942 |
| 0444 2164 3329 4779 6447 7985 | 0899 2110 3633 5670 7185 8492 |
| 0494 2240 3464 4810 6463 8042 | 0951 2292 4166 5779 7224 8813 |
| 0568 2249 3491 4859 6530 8076 | 1103 2338 4342 5830 7271 8823 |
| 0602 2314 3601 5105 6744 8132 | 1148 2359 4384 6000 7382 8904 |
| 0911 2341 3662 5116 6759 8195 | 1151 2382 4592 6147 7387 8916 |



గురువారం కుటుంబ సభ్యులతో కలిసి తిరుమలేశుని దర్శించుకున్న సిఎం చంద్రబాబు, కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ దంపతులు కూడా చిత్రంలో ఉన్నారు.

## సిఎం చంద్రబాబు ముఖ్యకార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన సీనియర్ ఐఎఎస్ అధికారి ముద్దాడ

**విజయవాడ,జూన్13. ప్రభాతవార్తప్రతి:** సీఎం చంద్రబాబు ముఖ్యకార్యదర్శిగా బాధ్యతలు సీనియర్ ఐఏఎస్ అధికారి ముద్దాడ రవిచంద్ర బాధ్యతలను స్వీకరించారు.గురువారం ఉదయం బాధ్యతలను స్వీకరించిన వెంటనే ఆయన మర్యాదపూర్వకంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్‌ను కలుసు కున్నారు. సీఎం చంద్రబాబు ముఖ్యకార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి ముద్దాడ రవిచంద్ర బాధ్యతలు తీసుకోవాలని రవిచంద్రను ప్రభుత్వం ఆదేశించింది. ముద్దాడ రవిచంద్ర గతంలో ఐఎఎస్ అధికారిగా అనేక కీలక బాధ్యతలను నిర్వహించారు.

అయితే గత ప్రభుత్వం కొంత కాలం కితం నుంచి ఆయనకు పోస్టింగ్ ఇవ్వని పరిస్దితి ఉంది.ఇప్పటి వరకు పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్న ముద్దాడ రవి చంద్రకు సిఎం చంద్రబాబు ముఖ్యకార్యదర్శిగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ నియమించారు.

# అరుణాచల్ సిఎంగా పెమాఖండూ

>> సీనియర్ బిజెపి నాయకులు తరుణ్‌చుగ్; ఇతర ఎమ్మెల్యేలతోకలిసి గవర్నర్ లెఫ్టినెంట్‌జనరల్ కెటిపర్నాక్‌ను రాజ్‌భవన్‌లో కలిసి ప్రభుత్వం ఏర్పాటుకు తమను ఆహ్వానించాలని కోరుతూ లేఖ ఇచ్చారు. దీనితో గవర్నర్ కూడా ఖండును ప్రభుత్వం ఏర్పాటుచేయాలని ఆహ్వానించారు. వెనువెంటనే గురువారం దోర్జీఖండూ హాలులో ప్రమాణ స్వీకారం జరిగింది. ఖండూ పేరును బిజెపి అధ్యక్షుడు బియూరమ్ వాఘే ప్రతిపాదించారు. ఆ తర్వాత 46 మంది పార్టీ ఎమ్మెల్యేలు బలపరిచారని చుగ్ చెప్పారు. 60 మంది సభ్యులున్న అరుణాచల్ అసెంబ్లీలో బిజెపి మూడోసారి అధికారంలోకి వచ్చింది. మొత్తం పది స్థానాలు ఏకగ్రీవం చేసుకోగా మరో 36 స్థానాలు ఎన్నికల్లో గెలిచింది. ఈశాన్యరాష్ట్రంలో ఖండూ ప్రముఖ నేతగా ఎదిగారు. 2016లో లేచిన రాజ్యాంగ సంక్షోభంతో అరుణాచల్‌లో రాష్ట్రపతి పాలన విధించారు. తన తండ్రి అకాల మరణంతో ఆయన రాజకీయ ఇన్నింగ్స్ ప్రారంభించారు. మాజీ సీఎం దోర్జీ ఖండూ 2011లో జరిగిన హెలికాప్టర్‌ప్రమాదంలో మరణించారు. ఉప ఎన్నికలో ముక్తోస్థానంనుంచి ఎన్నికయి తన తండ్రి స్థానం భర్తీచేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం నబామ్ తుకి ఆధ్వర్యంలో ఆయన పర్యాటక మంత్రిగా పనిచేసారు. 2016లో ఏర్పడి రాజ్యాంగ సంక్షోభంతో రాష్ట్రపతి పాలనకు అంకురార్పణ జరిగింది. రాష్ట్రపతి పాలన ఎత్తివేసిన తర్వాత కలిఖోపుల్ ప్రభుత్వంలో మంత్రిగా వచ్చారు. ఆనాడు బిజెపి మద్దతుతోప్రభుత్వం ఏర్పాటయింది. అయితే స్వల్పకాలం మాత్రమే ఈప్రభుత్వం ఉంది. సుప్రీంకోర్టు ఉత్తర్వులతో మళ్లీ నబాంతుకి ముఖ్యమంత్రిగా వచ్చారు. అటుతర్వాత జరిగిన రాజకీయ పరిణామాల్లో పెమాఖండూ ముఖ్యమంత్రిగా వచ్చారు. 37 ఏళ్ల వయసులో చిట్టచివరి ఈశాన్యరాష్ట్రానికి ముఖ్యమంత్రిగా బాధ్యతలుచేపట్టారు. బౌద్ధ మతస్తుడుఅయిన మోంగ్పా గిరిజన తెగకు చెందిన పెమా ఖండూ ఢిల్లీ హిందూ కళాశాలలో చదువుకున్నారు. గత ఏప్రిల్‌లోజరిగిన లోక్‌సభ, అసెంబ్లీ ఏకకాలం ఎన్నికల్లో అవినీతిరహిత సుపరిపాలన అందిస్తామని ప్రచారంచేసారు. ప్రజాప్రయోజన విధానాలతో పారదర్శకపాలన అందిస్తామని 45 ఏళ్ల పెమా ఖండూ తన తండ్రిస్థానం ముక్తోనుంచే మళ్లీ ఎన్నికయ్యారు. అరుణాచల్ సరిహద్దుజిల్లా తవాంగ్‌లో ఈ నియోజకవర్గం ఉంది. ఆయనతోపాటే మరో తొమ్మిదిమంది పోటీలేకుండా ఎన్నికయి చరిత్ర సృష్టించారు.

## వారం - వర్జ్యం

తేది : 14-06-2024, శుక్రవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
అష్టమి రా.12.04,
ఉత్తర పూర్తి
వర్జ్యం మ.1.15-3.04,
దు.ఉ.8.19-9.12,
2) మ.12.42-1.35,
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది. ఋణాలు కొంత వరకు తీరుస్తారు.

**వృషభం:** వృత్తి, వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం లభిస్తుంది.

**మిథునం:** ముఖ్యమైన పనులలో జాప్యం జరిగినా పూర్తిచేస్తారు. వివాదాలకు, కోపతాపాలకు దూరంగా వుండండి.

**కర్కాటకం :** భాగస్వామ్య వ్యాపారాలు లాభిస్తాయి. నూతన వస్తువులు, వస్త్ర ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

**సింహం:** నూతన కార్యక్రమాలకు చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు. ఆకస్మిక ధనలాభం పొందుతారు.

**కన్య :** జీవిత భాగస్వామితో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకుంటారు. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**తుల :** ఎంత శ్రమించినా ఫలితం ఉండదు. ఋణాలు కొంత వరకు తీరుస్తారు.

**వృశ్చికం:** నూతన కార్యక్రమాలు ప్రారంభించి విజయవంతంగా పూర్తి చేస్తారు.

**ధనుస్సు:** కొత్త మిత్రులు పరిచయమై నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. అనుకోని అతిథులను కలిసి కష్టసుఖాలు పంచుకుంటారు.

**మకరం:** ఆర్థిక ఇబ్బందులు ఎదురైన మిత్రుల సహాయంతో అధిగమిస్తారు. అనుకోని ప్రయాణాలు లాభిస్తాయి.

**కుంభం:** మిత్రులతో కలహాలు ఏర్పడినా పరిష్కరించుకుంటారు. శ్రమధికం. ఋణాలు కొంత వరకు తీరుస్తారు.

**మీనం :** దూరప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# మంత్రి వర్గంలో నిన్నటి ఎమ్మెల్సీలు, నేడు ఎమ్మెల్యేలు

**విజయవాడ జూన్ 13 ప్రభాతవార్త ప్రతినిధి:** గతంలో ఎమ్మెల్సీలుగా ఉండి ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యేలుగా గెలుపొందిన నలుగురికి చంద్రబాబు ప్రస్తుత మంత్రివర్గంలో చోటు దక్కింది. సీనియర్ నేత ఎన్ఎండీ ఫరూక్, నారా లోకేశ్. పొంగూరు నారాయణ, గుమ్మిడి సంధ్యా రాణిలు మంత్రులుగా బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. 2014-19 మధ్యకాలంలో అప్పటి చంద్రబాబు మంత్రివర్గంలో లోకేశ్, నారాయణ ఫరూక్ (అప్పటికి ముగ్గురు ఎమ్మెల్సీలు) మంత్రులుగా పనిచేశారు. 2015-21లో ఎమ్మెల్సీగా వ్యవహరించిన సంధ్యారాణికి ఇప్పుడు మొదటిసారి మంత్రి పదవి దక్కింది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో నంద్యాల, మంగళగిరి, నెల్లూరు పట్టణం, సాలూరు నియోజకవర్గాల నుంచి వీరు శాసనసభకు ఎన్నికయ్యారు. వీరిలో సీనయర్ నేత ఫరూక్ మాత్రమే రెండు (అసెంబ్లీ, మండలి) సభల్లో సభ్యుడిగా వ్యవహరించిన అనుభవం ఉంది. కూటమి తరపున విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం నుంచి జనసేన అభ్యర్థిగా వంశీకృష్ణ శ్రీనివాసయాదవ్ గెలుపొందినా మంత్రివర్గంలో చోటు దక్కలేదు. మండలి నుంచి ఒక్కరికీ దక్కని అవకాశం కొత్త మంత్రివర్గంలో మండలి నుంచి ఒక్కరికీ స్థానం కల్పించలేదు. ఈ ఎన్నికల్లో 164 స్థానాల నుంచి కూటమి తరపున పోటీ చేసిన అభ్యర్థులు గెలుపొందారు. దీంతో ప్రత్యక్ష ఎన్నికల్లో గెలుపొందిన వారి మధ్య మంత్రి పదవుల కోసం తీవ్ర పోటీ నెలకొంది.



# సీఎం చంద్రబాబును కలిసిన ఎస్ఆర్ఎం కులపతి

**మంగళగిరి,జూన్ 13,ప్రభాతవార్త :** ఏపి ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం వ్యవస్థాపక ఉపకులపతి,మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ టిఆర్ పారివేందర్,యూనివర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ పి.సత్యనారాయణన్‌లు బుధవారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిశారు. ఉండవల్లిలోని చంద్రబాబు నివాసానికి వెళ్ళిన డాక్టర్ పారివేందర్ ముఖ్యమంత్రిని ఆత్మీయంగా ఆలింగనం చేసుకొని పుష్పగుచ్ఛాన్ని అందించి ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఏపి ప్రజల ఆశీర్వాదంతో ఏర్పడిన నూతన ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధిని వేగవంతం చేస్తుందన్న ఆశా భావాన్ని కులపతి డాక్టర్ పారివేందర్ వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రజల సంక్షేమం,అభివృద్ధి కోసం ప్రణాళికాబద్ధమైన పాలన అందించాలని ఆయన కోరారు.అమరావతిలోని ఎస్ఆర్ఓం యూనివర్సిటిని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తామని ప్రెసిడెంట్ డాక్టర్ సత్యనారాయణన్ పేర్కొన్నారు.

రాష్ట్రాభివృద్ధితోపాటు అమరావతి పునరి ్నర్మాణ పనులు వేగవంతం చేయనున్నామనీ, ఎస్ఆర్ఎం వర్సిటీకి అన్ని విధాలా అవసరమైన సహాయ సహకారాలను తప్పక అందిస్తామని సీఎం చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు.సీఎంను కలసిన వారిలో ఎస్ఆర్ఎం యూనివర్సిటీకి చెందిన పలువురు అధికారులు కూడా ఉన్నారు.

# తిరుమల సమాచారం

## 18న ఆర్జిత సేవా టిక్కెట్లు విడుదల

**తిరుమల, జూన్13 ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండ కోటి బ్రహ్మాండనాయకుడు.. కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామికి రోజు వారీగా, వారాంతపుసేవలుగా నిర్వహించే సేవాటిక్కెట్లు తిరుమల తిరుపతి దేవస్థానం ఆన్‌లైన్‌లో 90రోజుల ముందే విడుదల చేస్తోంది. రానున్న సెప్టెంబర్‌నెలకు సంబంధించి ఈ సేవా టిక్కెట్లు ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ డిప్ విధానంలో,కొన్నిసేవలు ముందువచ్చిన భక్తులకు ముందు అనే ప్రాతిపదికన భక్తులు నేరుగా బుక్‌చేసుకునే సదుపాయం కల్పించారు. సామాన్యభక్తులు దేవదేవుని దర్శనార్థం సేవా టిక్కెట్లు బుక్‌చేసుకునేందుకు వీలుగా ఈనెల 18వతేదీ మంగళవారం ఉదయం 10గంటలకు ఆన్‌లైన్‌లో టిటిడి టిక్కెట్లు విడుదల చేస్తోంది. భక్తులు "తిరుపతిబాలాజీ. ఎపి.జివోవి, ఇన్" వెబ్‌సైట్‌ద్వారా బుక్‌చేసుకోవాలి. తిరుమల ఆలయంలో శ్రీవారికి జరిగే సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళపాదపద్మారాధన, నిజపాదదర్శనం టిక్కెట్లను ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ డిప్ విధానంలో కేటాయిస్తారు. ఈ సేవలను బుక్‌చేసుకునేందుకు 18వతేదీ ఉదయం 10గంటల నుంచి 20వతేదీ ఉదయం 10గంటలవరకు గృహస్థులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి.

ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ డిప్ విధానంలో గృహస్థులకు టిక్కెట్ల కేటాయింపు జరుగుతుంది. టిక్కెట్లు పొందినవారి జాబితాను 20వతేదీ మధ్యాహ్నం 12గంటల తరువాత వెబ్‌సైట్‌లో పొందుపరుస్తారు. అలాగే గృహస్థులకు ఎస్ఎంఎస్,ఈ మెయిల్ ద్వారా తెలియజేస్తారు. టిక్కెట్లు పొందిన భక్తులు రెండు రోజుల్లో నగదు చెల్లించాల్సి వుంటుంది. ఇక కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, సహస్రదీపాలంకరణసేవ టిక్కెట్లను ముందు వచ్చిన వారికి ముందు అనే ప్రాతిపదికన భక్తులు నేరుగా బుక్‌చేసుకోవచ్చు. అంగప్రదక్షణ, సీనియర్‌సిటిజన్లు, దివ్యాంగులు దర్శన కోటాను నిర్ణత తేదీల్లోనే విడుదల చేస్తుంది.

# రాష్ట్రంలో తిరిగే తిరుమల ఎక్స్‌ప్రెస్ సహా పలు రైళ్లకు కొత్త నంబర్లు

**గుంతకల్లు రైల్వే, జూన్ 13 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తిరిగే పలు రైలు నెంబర్లను సవరిస్తూ రైల్వే శాఖ ఆదేశాలు జారీ చేసింది. విశాఖపట్నం-తిరుపతి-కడప-విశాఖపట్నంల మధ్య తిరిగే తిరుమల ఎక్స్‌ప్రెస్‌ల కొత్త నెంబర్లు ఇలా ఉన్నాయి. విశాఖపట్నం నుంచి కడప వెళ్లే తిరుమల ఎక్స్‌ప్రెస్ కొత్త నెంబర్ 18521, కాగా కడప నుంచి విశాఖపట్నం వెళ్లే తిరుమల ఎక్స్‌ప్రెస్ కొత్త నెంబర్ 18522. అలాగే హుబ్లీ నుంచి గుంతకల్లు వెళ్లే నెంబర్ 07337 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ కొత్త నెంబర్ 56911, కాగా గుంతకల్లు నుంచి హుబ్లీ వెళ్లే నెంబర్ 07338 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ కొత్త నెంబర్ 56912, అనంతపురం జిల్లా రాయదుర్గం మీదుగా హొస్పేట నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 06243 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ కొత్త నెంబర్ 56519, కాగా హొస్పేట నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 06244 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ కొత్త నెంబర్ 56520, ఈ రైలు తెలుగు రాష్ట్రాల ప్రజలు అధికంగా ఉండే తోరణగల్లు, బళ్లారి, రాయదుర్గం, చిత్రదుర్గం, కదూర్, అరసికెర, తుమకూరుల మీదుగా తిరుగుతుంది.

# తెలుగు రాష్ట్రాల రైల్వే ఇంజినీరింగ్ ఉన్నతాధికారుల బదలీలు

### - గుంతకల్లు సీనియర్ డిఇఎస్ కోఆర్డినేటర్‌గా జీబియస్ శ్రీనివాస్..

**గుంతకల్లు రైల్వే, జూన్ 13 ప్రభాతవార్త :** తెలుగు రాష్ట్రాల్లో పనిచేస్తున్న దక్షిణ మధ్య రైల్వే సివిల్ ఇంజినీరింగ్‌క్యాడర్ ఉన్నతాధికారులకు స్థాన చలనం కల్పిస్తూ సంబంధిత అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం గుంతకల్లు డివిజన్‌లో సీనియర్ డిఇఎన్ కోఆర్డినేటర్‌గా పని చేస్తున్న ఉన్నం అక్కిరెడ్డిని జోనల్ ప్రధాన కేంద్రంలో డిప్యూటీ చీప్ ఇంజినీర్ ట్రాక్ విభాగం-1గా బదిలీ చేశారు. ఆయన స్థానంలో జోనల్ ప్రధాన కేంద్రంలో ఇదే హోదాలో పని చేస్తున్న జీబియస్ శ్రీనివాస్‌ను గుంతకల్లు డివిజన్‌లో సీనియర్ డిఇఎస్ కోఆర్డినేషన్‌గా బదిలీ చేశారు. జోనల్ కేంద్రంలో డిప్యూటీ చీఫ్ ఇంజినీర్ (టిపి)గా పని చేస్తున్న జి.వామన మూర్తిని సికింద్రాబాద్ డివిజన్ సీనియర్ డిఇఎన్(నార్త్)ను, గుంతకల్లులో సీనియర్ డిఇఎన్ (సెంట్రల్)గా పనిచేస్తున్న బి.సంజీవ్ కుమార్‌ను రైల్వే నిర్మాణాల విభాగం డిప్యూటీ చీఫ్ ఇంజినీర్-1గాను, జోనల్ ప్రధాన కేంద్రంలో డిప్యూటీ చీఫ్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న ఈ.మల్లిఖార్జునను సికింద్రాబాద్ డివిజన్‌లో డిప్యూటీ చీఫ్ ఇంజినీర్ (జిఎస్)గాను, నాందెడ్ డివిజన్‌లో సీనియర్ డిఇఎన్ (పశ్చిమ)గా పని చేస్తున్న కె.శ్రీనివాస్‌ను గుంతకల్లు డివిజన్‌లో సీనియర్ డిఇఎన్ (సెంట్రల్)గా నియమించారు. రైల్వే నిర్మాణాల విభాగంలో డిప్యూటీ చీఫ్ ఇంజినీర్-1గా పని చేస్తున్న కె.లక్ష్మిరెడ్డిని జోనల్ ప్రధాన కేంద్రంలో డిప్యూటీ చీఫ్ ఇంజినీర్ (టియం)గాను, సికింద్రాబాద్ డివిజనల్‌లో సీనియర్ డిఇఎన్(నార్త్)గా పనిచేస్తున్న కౌశల్ పాండేను డిప్యూటీ చీఫ్ ఇంజినీర్(ఆర్ఎస్‌పి)గా, నాందేడ్ డివిజన్‌లో సీనియర్ డిఇఎన్(ఎస్ఈ)గా పనిచేస్తున్న రితేష్‌కుమార్‌ను జోనల్ ప్రధాన కేంద్రంలో డిప్యూటీ చీఫ్ ఇంజినీర్(టిపి)గా, జోనల్ ప్రధాన కేంద్రంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్(టియం)గా

పని చేస్తున్న సుజీత్ కుమార్‌ను నాందేడ్ డివిజనల్ సీనియర్ డిఇఎన్(పశ్చిమ)గా సర్దుబాటు చేశారు. గుంతకల్లు డివిజన్‌లో డిప్యూటీ చీఫ్ ఇంజినీర్(జిఎస్)గా పని చేస్తున్న యస్.రమేష్‌బాబును రైల్వే విద్యుదీకరణ విభాగం డిప్యూటీ చీఫ్ ఇంజినీర్‌గా బదిలీ చేశారు. గుంతకల్లు డివిజన్‌లో సీనియర్ డిఇఎన్(నార్త్)గా పని చేస్తున్న ఎంఎన్‌కిష్టప్పను, రమేష్‌బాబు స్థానంలో నియమించారు. జోనల్ ప్రధాన కేంద్రంలో ట్రాక్ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా పని చేస్తున్న ఎల్.నరేందర్‌రెడ్డిని జోనల్ ప్రధాన కేంద్రంలో డిప్యూటీ చీఫ్ ఇంజినీర్ (ట్రాక్ విభాగం-2)గా పదోన్నతి కల్పించి సర్దుబాటు చేశారు.

# నోబెల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో గుంతకల్లు చిన్నారి క్రిస్టినా సియారా

### - జిల్లాకు గర్వకారణం కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



నోబెల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో పేరు నమోదు చేసుకున్న గుంతకల్లుకు చెందిన చిన్నారి క్రిస్టనా సియారాను అభినందిస్తున్న కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

**గుంతకల్లు రైల్వే, జూన్ 13 ప్రభాతవార్త** అనంతపురం జిల్లా గుంతకల్లు పట్టణానికి చెందిన రైల్వే విద్యుత్ వవిభాగంలో పని చేస్తున్న సి.సుధాకర్-సింధు దంపతుల నాలుగు నెలల చిన్నారి క్రిస్టినా సియారా ప్లాష్‌కార్డులను (అల్ఫా బిట్స్, అనిమల్స్, ఫ్రూట్స్, బర్డ్ ్స లాంటివి) గుర్తించడంలో అతిచిన్న వయస్సు కలదిగా నోబెల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో పేరు నమోదు చేసికొని రికార్డు సృష్టించింది. అనంతపురంజిల్లా కలెక్టరేట్లఓని గురువారంజిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో చిన్నారి క్రిస్టినా సియారాతో కలిసి తల్లిదండ్రులు జిల్లా కలెక్టర్ కలిశారు. చిన్నారిని వెరీ గుడ్ అంటూ జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. చిన్నారిని సాధారణ అమ్మాయిలా పెంచాలని తల్లిదండ్రులకు సూచించారు. చిన్నారిలో ఎంతో ప్రతిభ ఉందని, భవిష్యత్తులో కూడా చిన్నారికి ప్రోత్సహం అందించాలన్నారు. చిన్నారి తల్లిదండ్రులు మాట్లాడుతూ.. 149 ప్లాష్ కార్డ్‌లను గుర్తించి నోబెల్ బుక్ ఆఫ్ రికార్డులో చిన్నారి క్రిస్టినా సియారా పేరు నమోదు చేసిందన్నారు. గతంలో కర్ణాటకకు చెందిన ఓ చిన్నారి 125 ప్లాష్ కార్డులను గుర్తించిందని, ఆ పాప రికార్డును ప్రస్తుతం ఈ చిన్నారి బ్రేక్ చేసిందని తెలిపారు. ఈ నెల 7వ తేదిన చిన్నారి 3 నెలల 15 రోజుల వయస్సులో వరల్డ్ రికార్డు నెలకొల్పిందని నోబెల్ బుక్ ఆఫ్‌వరల్డ్ రికార్డు నుంచి సర్టిఫికేషన్ రావడం జరిగిందన్నారు. తమ చిన్నారిని అభినందించడం పట్ల జిల్లా కలెక్టర్‌కి వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న గుంతకల్లు ఆర్డిఓ శ్రీనివాసుల రెడ్డి పాల్గొన్నారు.

# దుర్గమ్మ సేవలో రాష్ట్ర మంత్రులు



మంత్రి వంగలపూడి అనితకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, జూన్ 13, ప్రభాత'వార్త' :** రాష్ట్రంలో నూతనంగా కొలువుతీరిన ప్రభుత్వంలో మంత్రులు వంగలపూడి అనిత, గుమ్మడి సంధ్యారాణి లు , విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) లు దుర్గమ్మను గురువారం దర్శించుకున్నారు. వారికి ఆలయ ఇఓ కెఎస్ రామారావు దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసి, శ్రీ అమ్మవారి దర్శనానంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటో అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**- నిత్యాన్నదానానికి విరాళం:**

దుర్గమ్మ ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి గురువారం గుంటూరుకు చెందిన బొమ్మారెడ్డి శివమ్మ రు.1లక్ష విరాళాన్ని ఇఓ కెఎస్ రామారావుకు అందించారు. వారికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**- శ్రీదక్షిణామూర్తికి ప్రత్యేక పూజలు:**

దుర్గమ్మ ఆలయంలో వేంచేసియున్న శ్రీ మల్లేశ్వరస్వామివారి ఆలయంలోవున్న శ్రీ దక్షిణామూర్తి

సా ్వమివారికి గురువారం సందర్భంగా ప్రత్యేక పూజలను నిర్వహించారు.

ఈ సందర ్భంగా ధూప, దీప నైవేద్యాలు సమర్పించి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు.

# మంత్రుల కేటాయింపుల్లో జనసేన బిసి ప్రతినిధులకు అన్యాయం

### రాష్ట్ర ఫిషర్‌మెన్ జెఎసి ఛైర్మన్ సైకం రాజశేఖర్

**విజయవాడ, జూన్ 13, ప్రభాత'వార్త' :** నూతనంగా ఏర్పడిన టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వంలో జనసేన పార్టీకి చెందిన బిసిలకు ముఖ్యంగా మత ్స్యకారులకు అన్యాయం జరిగిందని ఏపి ఫిషర్‌మెన్ జెఎసి ఛైర్మన్ సైకం రాజశేఖర్ అన్నారు. విజయ



వాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ మంత్రివర్గ కూర్పులో బిసిల్లో అత్యధిక జనాభా కలిగిన మత ్స్యకారులకు జనసేన పార్టీ నుండి సామాజిక న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే కాలంలో రాజ్యసభ, ఎమ్మెల్సీ, జిల్లాపరిషత్ ఛైర్మన్ వంటి పలురకాల నామినేటెడ్ పోస్టుల్లో కూడా కేటాయింపుల్లో మత్స్యకారులకు న్యాయం చేయాలని కోరుతున్నామయన్నారు.

# సీఎం చంద్రబాబుకు సచివాలయం వద్ద ఘనస్వాగతం



**సచివాలయం, జూన్13.ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించేందుకు వెళ్తుండగా ఆయనకు ప్రజలు భారీగా తరలివచ్చి ఘన స్వాగతం పలికారు.గురువారం సాయంత్రం ఉండవల్లిలోని తన నివాసం నుంచి వెలగపూడి సచివాలయానికి బయల్దేరిన చంద్రబాబు సీడ్ యాక్సెస్ రోడ్‌లో దారి పొడువునా పూల చల్లి అఖండ స్వాగతం పలికారు.అమరావతికి మళ్ళీ మంచి రోజులు వచ్చాయని హర్షం వ్యక్తం చేసారు.క్రేన్ సాయంతో భారీ గజమాల వేసి తమ అభిమానం చాటుకున్నారు. చంద్రబాబుకు స్వాగతం పలికేందుకు రాజధాని రైతులు భారీగా తరలివచ్చారు.దారి పొడువునా రైతులకు అభివాదం చేస్తూ సీఎం చంద్రబాబు ముందుకు సాగారు.మహిళలు ముఖ్యంగా అమరావతి నుంచి వచ్చిన వారు బాబు వాహనానికి ఎదురు వచ్చి హరతులు పట్టారు.దాదాపు సచివాలయానికి చేరుకునే వరకు చంద్రబాబు అఖండ స్వాగతం,జై నీరాజనాలు లభించాయి.

# ఆంధ్రాలో ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దుపట్ల హర్షాతిరేకం



టిడిపి జాతీయ కోశాధికారి, ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్‌కు నోట్ పుస్తకాలు అందిస్తున్న మెప్మా సిబ్బంది

**జగ్గయ్యపేట, జూన్ 13, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలను స్వీకరించిన నారా చంద్రబాబునాయుడు తాను ఇచ్చిన హామీ మేరకు ల్యాండ్ టైటలింగ్ చట్టాన్ని రద్దుచేస్తూ గురువారం రెండో ఫైల్ సంతకం చేసినందుకు హర్షాతికేకలు వ్యక్తం అవుతున్నాయి. ఈమేరకు ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని దస్తావేజు లేఖరులు కృతజ్ఞతలు తెలుపుతూ టిడిపి జాతీయ కోశాధికారి, స్థానిక ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)ను ప్రత్యేకంగా కలుసుకుని సత్కరించారు. అలాగే మెప్మా సిబ్బంది టిఎంసిలు, సిఓలు, ఆర్‌పిలు ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్‌ను గురువారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని అభినందిస్తూ బాలల కోసం నోట్ పుస్తకాలను కానుకగా అందజేశారు. పెనుగంచిప్రోలు శ్రీగోపయ్య సమేత లక్ష్మీ ృతిరుపతమ్మ అమ్మవారి దేవస్థాన అర్చకులు రాజగోపాల్ వద్దకు విచ్చేసి వేద ఆశీర్వాదం అందించి అమ్మవారి ప్రసాదాలు సమర్పించారు. స్వాత్రిక ఎన్నికల్లో భారీ విజయం సాధించిన శ్రీరాం రాజగోపాల్‌ను అభినందిస్తూ పెద్దవరం క్రక్స్ బయోటెక్ కంపెనీ ఎండి రవిచంద్ర, వాసిరెడ్డి ప్రసాద్, విఆర్ఓల సంఘ నాయకులు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమాల్లో దస్తావేజు లేఖరులు చిల్లకంటి పూర్ణచంద్రరావు, చామర్తి శ్రీనివాసరావు, గడివేముల రాము, కిరణ్, ఉమా, నజీర్, కిషోర్, అనంత్, నరేష్, చందు, వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# గురువుకు విశేషాభిషేకాలు దక్షిణామూర్తి దర్శనంతో పునీతం

**శ్రీకాళహస్తి జూన్ 13 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన గురుదక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు,హోమాలు, అభిషేకాలు ఆలయ ప్రదానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.ఈ సేవల్లో పాల్గొన్న భక్తులు భక్తి పారవశ్యంతో పునీతులయ్యామని భావించారు. గురువారం దక్షిణామూర్తి అభిషేకానికి ఆదరణ పెరుగుతుంది. స్థానిక భక్తులే కాకుండా తమిళనాడు నుంచి వచ్చే భక్తులు కూడా విశేషంగా వస్తున్నారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో కాలుమోపిన వారికి తెలియని అనుభూతి కల్గిస్తుంది. ఆలయంలో ప్రవేశించిన వెంటనే బాహ్య ప్రపంచాన్ని మరచిపోతారు. శివయ్య సేవలో తరిస్తారు. అంతటి మహిమాన్విత దివ్యక్షేత్రంలో వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం పండగలా పూజలు నిర్వహించటం ఈ దివ్యక్షేత్రంలో ఆచారంగా వస్తుంది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో కంచుగడప నుంచి ప్రవేశిస్తూనే మొట్టమొదట దర్శనమిచ్చేది. గురుదక్షిణామూర్తి. ఇక్కడ దక్షిణామూర్తి క్షేత్రపాలకుడుగా విరాలజిల్లుతున్నారు.ఈ ఆలయం వద్ద ప్రతి గురువారం విశేష పూజలు అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. ఇక్కడి ఆలయాన్ని భక్తుల భాగస్వామ్యంతో బంగారుతాపటం జరిపించారు.అంతేకాక గురువారం షోడషాభిషేకాలు నిర్వహించారు. ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు.ఉదయం ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురుదక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు.

# పాస్ పుస్తకాలపై జగన్ బొమ్మ తొలగించాలి

### రాష్ట్ర గ్రామీణ రెవెన్యూ ఆఫీసర్స్‌సంఘం



మీడియాతో మాట్లాడుతున్న రవీంద్రరాజు

**విజయవాడ, జూన్ 13, ప్రభాత'వార్త' :** పాస్‌పుస్తకాలపై జగన్ బొమ్మను వెంటనే తొలగించాలని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ రెవెన్యూ ఆఫీసర్స్ సంఘం డిమాండ్ చేసింది. గురువారం విజయవాడలో ఏపి గ్రామీణ రెవెన్యూ ఆఫీసర్స్ సంఘం 13 జిల్లాల అధ్యక్ష కార్యదర్శుల రాష్ట్ర కమిటీ సభ్యులు సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రవీంద్రరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఎంతో సంతోషంగా వుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు పవన్‌కళ్యాణ్, కేంద్ర మంత్రులకు శుభాకాంక్షలు తెలిపారు. కూటమి విజయంలో ప్రధాన పాత్ర వహించిన ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగులకు రావాల్సి బకాయిలు, పిఆర్‌సి అమలు అంశాల్లో తీవ్ర నిరాశకు గురయ్యామన్నారు. 100 రోజుల్లో భూ రీసర్వే చేయాలన్నారు. గత ప్రభుత్వ హయంలో జరిగిన భూకబ్జాల విషయంలో విఆర్‌వోలు సస్పెండయ్యారన్నారు. రెవెన్యూశాఖను ప్రక్షాళన చేయాలన్నారు. కార్యక్రమంలో ఏపి గ్రామీణ రెవెన్యూ ఆఫీసర్స్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అప్పలనాయుడు పాల్గొన్నారు.

# తూర్పుపూండ్లలో టిడిపి, వైఎస్సార్సీ వర్గీయుల మధ్య ఘర్షణ

**సైదాపురం,(నెల్లూరు) జూన్ 13, ప్రభాతవార్త** సైదాపురం మండల పరిధిలోని తూర్పుపూండ్ల గ్రామంలో బుధవారం రాత్రి టీడీపీ నాయకులు, కార్యకర్తలు విజయోత్సవ సంబరాలు చేసుకుంటున్న క్రమంలో ఆ గ్రామంలోని వైసీపీ, టీడీపీ నాయకులు, కార్యకర్తల మధ్య వివాదం చోటుచేసుకుని ఘర్షణకు దారి తీసింది. దీంతో ఒకరిపై ఒకరు కర్రలతో దాడులు చేసుకోవడంతో ఇరు పార్టీలకు సంబంధించిన కొంత మంది వ్యక్తులకు తీవ్ర గాయాలు అయ్యాయి. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. ఆ గ్రామంలో పోలీసులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పహారా కాస్తున్నారు. ఈ సందర్భంగా సంఘటన స్థలాన్ని నెల్లూరు జిల్లా ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్ పరిశీలించి విచారణ చేపట్టారు. ఈ దాడి ఘటనలో కొంత మంది వైసీపీకి చెందిన నాయకులు టీడీపీ వాళ్ళు ఏర్పాటు చేసిన డీజే స్పీకర్లను, ట్రాక్టర్లను పెట్రోల్ పోసి తగలబెట్టడంతో ఘటనా స్థలాన్ని ఆత్మకూరు డీఎస్పీ కోటారెడ్డి పరిశీలించారు.


**IN THE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM**

# 31-31-21, Ground & 1st Floor, Sri Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

**O.A. 474/2024**

**Between:**
**Union Bank of India, Main Branch - III, Visakhapatnam Rep. by its Branch Manager .. APPLICANT**
**And**
**M/s. Aashi Homes, rep. by its proprietor Didla Ashok Vardhan and 2 others ..... DEFENDANTS**
**To**
**1) M/s. Aashi Homes, Prop. Didla Ashok Vardhan, Son of Sri D. Purushotham,** Door No.4-63-2/4, Opp. E-Seva, Sree Devi Enclave, Lawsons Bay Colony, Visakhapatnam, Andhra Pradesh-530017 **(DEFENDANT NO.1)**
**2) Mr. Didla Ashok Vardhan, Son of Sri D. Purushotham,** Door No.4-63-2/4, Opp. E-Seva, Sree Devi Enclave, Lawsons Bay Colony, Visakhapatnam-530017, Andhra Pradesh. **(DEFENDANT NO.2)**
**3) Mrs. Vemana Krishnaveni, Wife of Sri Didla Ashok Vardhan,** Door No.4-63-2/4, Opp. E-Seva, Sree Devi Enclave, Lawsons Bay Colony, Visakhapatnam-530017, Andhra Pradesh **(DEFENDANT NO.3)**

**SUMMONS TO DEFENDANTS BY WAY OF PAPER PUBLICATION.**

Whereas the applicant has instituted an application U/S 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 against both of you for the recovery of sum mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this Tribunal at 10.30 a.m. or at such time immediately thereafter according to the convenience of Tribunal on **05.07.2024** to answer the claim.

2. You are directed to collect the application and its annexures on your appearance before the Tribunal.

3. If you intend to file any documents, you may file the same with a list along with the written statement.

4. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed.

5. Take notice that, in default of, your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

**Given under my hand and the seal of this tribunal on this the day of 12th June, 2024 at Visakhapatnam.**
**Signature of the Officer**
**Authorized to issue summons**

వార్త

పుస్తకాలు చదవాలనే అభిలాష ఉన్నవారు ఎక్కడ ఉన్నా సుఖంగా ఉంటారు.

-ఆస్కార్‌వైల్డ్

# కువైట్‌లో విషాదం

పుట్టిపెరిగిన ఊరు, కని,పెంచిన వారిని భార్యాబిడ్డలను, బంధుమిత్రులను వదిలి కడుపు చేతపట్టుకొని జీవనోపాధి కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లినవారు అగ్నిప్రమాదానికి గురై కానరాని లోకాలకు వెళ్లిపోయారనే వార్త మనసులను కదిలించేస్తున్నది. ఒకరు కాదు, ఇద్దరు కాదు ఏకంగా యభై మందికిపైగా ఇలా పరలోకానికి పయనం కట్టారు. మరో ముప్పై మందివరకు క్షతగాత్రులయ్యారు. అందులో అర డజన్ మందికిపైగా పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు వైద్యవర్గాలే వెల్లడిస్తున్నాయి. మృతిచెందిన వారిలో నలభైరెండు మంది భారతీయులేనని స్పష్టమవుతున్నది. బుధవారం తెల్లవారుజామున కువైట్‌లో భారతీయ కార్మికులు నివాసంఉండే అపార్ట్‌మెంట్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో ఆహుతైపోయారు. వారిలో కేరళ, తమిళనాడు, ఉత్తరప్రదేశ్‌కు చెందినవారు ఉన్నట్లు సమాచారం. మృతి చెందిన వారు ఇరవైఒక్కమంది కేరళవాసులేనని చెబుతున్నారు. ఈజిప్ట్, నేపాల్, పాకిస్థాన్ ఫిలిప్పీన్స్ జాతీయులున్నట్లు తెలుస్తున్నది. కార్మికులంతా గాఢనిద్రలోఉండగా వంటగదిలో చెలరేగిన మంటలు క్షణాల్లో భవనం అంతా వ్యాపించడంతో ప్రాణనష్టం జరిగింది. కువైట్‌లోనిమంగఫ్ మున్సిపాలిటీ పరిధిలోని ఎన్‌బిటిసి గ్రూపు భవనంలో ఈ దారుణ సంఘటన చోటుచేసుకున్నది. ఈ కార్మికులకు వసతి కల్పించేందుకు ఆ కంపెనీ కువైట్‌లోని వేర్వేరు ప్రాంతాల్లో భవనాలు నిర్మించింది. మంగఫ్ నగరంలోని ఆరు అంతస్తుల భవనంలో 196 మంది మళయాళీలు, తమిళులు, మరికొందరు ఇతరులు నివసిస్తున్నారు. దీన్ని మళయాళీల క్యాంపుగా కువైట్‌లో ఉండే భారతీయులు పిలుస్తుంటారు. బుధవారం తెల్లవారుజామున నాలుగు గంటల నలభై నిమిషాల సమయంలో ఈకార్మికులు నివసించే భవనం గ్రౌండ్‌ఫ్లోర్‌లో ఉన్న వంట గదిలో అగ్ని ప్రమాదం చోటు చేసుకున్నది. అయితే వంటగదిలో ఉన్న గ్యాస్ సిలిండర్ పేలడంతో మంటలు ఒక్కసారిగా పై అంతస్తులకు వ్యాపించాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరి మంటలు ఆర్పేందుకు శతవిధాలుగా ప్రయత్నం చేశారు. సుమారు ఆరుగంటలకు మంటలు అదుపులోకి వచ్చినా జరగాల్సిన ఘోరం జరిగిపోయింది. సంఘటనా స్థలంలోనే ముప్పైఐదుకుపైగా మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు అధికార వర్గాలు ప్రకటించాయి. అయితే అగ్నిప్రమాదం నుంచి తప్పించుకునేందుకు కొందరుపై నుండి కిందికి దూకడం వల్ల మృతిచెందితే మరికొందరు ఒక్కసారిగా మంటలు వ్యాపించడం, దట్టమైన పొగ చుట్టుముట్టడంతో శ్వాసపీల్చుకోలేక మృతిచెందినట్లు ఆ వర్గాలు పేర్కొంటున్నాయి. క్షతగాత్రులను సమీప ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నట్లు వైద్యవర్గాలు పేర్కొన్నాయి. మరణించినవారిని గుర్తించేందుకు చర్యలు చేపట్టారు. సహాయక చర్యల సందర్భంగా అగ్నిమాపక దళ సభ్యులు కొందరు గాయపడ్డారు. కువైట్ హోంశాఖా మంత్రి షేక్ ఫహీద్ ఆల్ యుసుఫ్ ఆల్ సభ సంఘటనా స్థలాన్ని సందర్శించారు. భవన యజమానితోపాటు ఈ సంఘటనకు కారణమైనవారిని అరెస్టు చేయాలని ఆదేశాలు ఇచ్చారు. ఇక గాయపడిన వారిని,వారు చికిత్స పొందుతున్న ఆస్పత్రులను కువైట్‌లోని భారత రాయబారి ఆదర్శ్‌స్వైక సందర్శించి బాధితులను పరామర్శించారు. ఆస్పత్రిలో ఉన్నవారి పరిస్థితి నిలకడగా ఉందని ప్రకటించారు. అగ్నిప్రమాదంపై ప్రధాని నరేంద్రమోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బుధవారం సాయంత్రం ఈ సంఘటనకు సంబంధించి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. మృతుల కుటుంబాలకు రెండు లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశాలు ఇచ్చారు. ప్రధాని ఆదేశాలతో విదేశాంగశాఖ సహాయ మంత్రి కీర్తివర్ధన్‌సింగ్ కువైట్‌కు బయలుదేరారు. మరోకపక్క ఈ అగ్నిప్రమాదంపై దర్యాప్తుకు కువైట్‌పాలకులకు షేక్‌మేషాల్ ఆల్‌అహ్మద్ ఆల్ జబేర్ ఆల్ సభ ఆదేశాలు ఇచ్చారు. బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను కోరారు. ఇప్పటికే సంఘటనకు బాధ్యులు చేస్తూ పలువురు మున్సిపల్ అధికారులను సస్పెండ్ చేశారు. ఎవరు ఎన్ని చర్యలు తీసుకున్నా, ఎన్ని ఓదార్పు మాటలు చెప్పినా పోయిన ప్రాణాలు తిరిగిరావు. ఆ కుటుంబ సభ్యుల శోకాన్ని తీర్చలేం. ఎక్కడో కానరాని దేశాలకు వెళ్లి ఆకస్మికంగా ఇలాంటి ప్రమాదాల్లో తనువు చాలిస్తే ఆ కుటుంబాలు పడుతున్న వేదన మాటల్లో వర్ణించలేం. కొందరికి కనీసం కడసారి చూపులకు కూడా నోచుకోలేని పరిస్థితులు ఎదురవుతాయి. ఇవేకాదు రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నవారి సంఖ్య కూడా తక్కువేమీ కాదు. అమెరికా లాంటి దేశాల్లో భద్రత కూడా కరవైంది. ఎందుకు ఎప్పుడు ఎవరి మీద కాల్పులు జరుపుతారో ఊహించని పరిస్థితులు దాపురించాయి. ఈ కాల్పుల్లో బలైపోతున్నవారిలో అధికశాతం భారతీయులే ఉన్నారు. ఇటీవల కాలంలో మరింతగా పెరిగిపోయింది. జీవనోపాధికి విదేశాలకు వెళ్తున్న యువతీ యువకులకు భద్రత ప్రశ్నార్థకంగా మారుతున్నా ఇక్కడ జీవనోపాధి లేకపోవడంతో ఏదోరకంగా ఆ దేశాలకు చేరుకొని అక్కడే ఏదోరకంగా జీవనం సాగించేందుకు ప్రయత్నం చేసుకుంటున్నారు. ఈ జీవన పోరాటంలో వారు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. ఇక దళారుల చేతిలో మోసపోయి అక్కడ బందీలుగా మారి వెట్టిచాకిరిలో మగ్గిపోతున్నవారెందరో ఉన్నారు. విదేశీబాట పడుతున్నవారిలో అగ్రస్థానంలో భారతదేశం నుంచి వెళ్తున్నవారే ఉన్నారు. వీటన్నింటికి మూలం నిరుద్యోగమే. ఆ కోణంలో ఆలోచించగలిగితే ఏదో ఒక జీవనోపాధి చూపించగలిగితే ఈ విదేశీబాట కొంతమేరకైనాతగ్గుతుంది. అలాగే విదేశాలకు వెళ్లేవారి భద్రత విషయంలో కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టిసారించాల్సిన అవసరం ఉంది.

విజయం సాధించగలమనే విశ్వాసం ఉన్నవాళ్లు విజయం సాధించి తీరుతారు.




డబ్ల్యు. ఎమర్సన్

విషయాలను అన్ని కోణాల నుంచి చూసి తెలుసుకోగల సామర్థ్యాన్ని మేల్కొల్పడానికి ఉపయోగపడేదే విద్య.



స్వామి వివేకానంద

# ప్రజావాక్కు



## నీట్ పరీక్షలో గందరగోళం

వైద్యకోర్సుల్లో ప్రవేశార్హతకు నిర్వహించే నీట్ పరీక్ష గతంలో ఎన్నడూ లేనివిధంగా అప్రతిష్టపాలవడం బాధాకరం. దేశంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ పరీక్ష నిర్వహణలో కనీస జాగ్రత్తలు తీసుకున్నారా? ఎంతో చిత్తశుద్ధితో నిజాయితీగా నిర్వహించాల్సిన పరీక్షల్లో పారదర్శకతేదీ? అంటూ అంతటా చర్చ సాగుతోంది. పరీక్షను రద్దు చేయాలంటూ విద్యార్థులు పెద్దఎత్తున ఆందోళన చేస్తున్నారు. ప్రశ్నాపత్రం లీకైందంటూ కొన్ని ఫొటోలతో పరీక్ష జరిగిన మే 5నే సోషల్ మీడియా హోరెత్తింది. ఫలితాలు విడుదల చేయొద్దని, నీట్ మళ్లీ నిర్వహించాలనే డిమాండ్లు నాటి నుంచే ప్రారంభమయ్యాయి. దానితోపాటు ప్రశ్నాపత్రం లీక్ చేస్తామని బలవంతపు వసూళ్లకు పాల్పడిన వారిని అరెస్ట్ చేసిన ఘటనలు కూడా జరిగాయి. 2019, 2020లోఒక్కొక్కరు2021లో ముగ్గురు టాపర్లుగా నిలిస్తే ఈ యేడాది 67మంది టాపర్లుగా ఎలా ఎంపికయ్యారు? ఒకే పరీక్షా కేంద్రంలో ఒకే హాల్‌టిక్కెట్ సిరీస్ ఉన్న 8 మంది ఎలాటాపర్లయ్యారు అన్న ప్రశ్నలకు సమాధానం ఇవ్వడంలో నేష నల్ టెస్టింగ్ ఏజెన్సీ విఫలమయింది.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## కొత్త సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాలి

కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ ఇటీవలకాలంలో నూతన ప్రభుత్వాలు ఏర్పడినాయి. గత కొన్ని సంవత్సరాల క్రితం ప్రారంభించిన సంక్షేమ పథకాలు కొన్ని అమలు జరగడం లేదు. వాటిస్థానంలో కొత్తసంక్షేమ పథకాలను ప్రారంభించాలి. పేదఎస్సీ,ఎస్టీ, బిసి మైనారిటీ మహిళలు వికలాంగులకు ఆయా సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నూతన ప్రభుత్వాలు నూతన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టాలి. వాటి కోసం కేంద్ర,రాష్ట్రబడ్జెట్లో నిధులుకేటాయించాలి. నిరుద్యోగ నిర్మూలన, పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వాలు కృషి చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

## అధికంగా బస్సులు నడపాలి

విజయవాడ నుంచి రాయచూర్‌కు అధికంగా బస్సులు నడపాలి. ప్రస్తుతం తక్కువ సంఖ్యలో బస్సులున్నాయి. కర్ణాటక ప్రాంతమైన రాయచూర్‌లో విజయవాడ ప్రాంతం వారుస్థిరపడిఉన్నారు. ఆర్టీసి వారు ఈప్రాంతం ప్రాధాన్యతను గుర్తించి అధికంగా బస్సులు నడపడాలి.

-స్నేహిత, శాంతినగర్

## చర్యలు తీసుకోవాలి

వాయుకాలుష్యానికి, ఆత్మహత్యలకు మధ్య సంబంధం ఉన్నట్లు అమెరికా పరిశోధకులు చైనాలో చేపట్టిన అధ్యయనం సూచిస్తుంది. చైనాప్రభుత్వ వాయుకాలుష్య నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడటం వల్లే బలవన్మరణాలు తగ్గుముఖం పట్టాయని పరిశోధకులు విశ్లేషించారు. కాలుష్యకారకాలు నాడీ మండలాన్ని దెబ్బతీసి ఆత్మహత్యలకు పురిగొల్పుతున్నట్లు వారు గుర్తించారు. ఇకనైనా ప్రభుత్వాలు మేల్కోవాలి. కాలుష్య నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

## దేవాలయాలను అభివృద్ధి చేయాలి

తెలంగాణ నుండి మరిన్ని దేవాలయాలను ప్రసాద్ పథకంలో చేర్చాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే చేర్చిన జోగులాంబ గద్వాల్‌తోపాటు జైనం విలసిల్లిన కొలనుపాక, బడ్డగేశ్వరుడి సన్నిధిలో ఉన్న వేములవాడా కొండగట్టు లాంటి ప్రాంతాలను ప్రసాద్ పథకంలో చేర్చాల్సిన అవసరం ఉంది. అంత మాత్రమే కాదు విష్ణుకుందినుల సాంస్కృతిక ప్రాంతంగా వెలసిన బావపురి, తెలంగాణకే ప్రతీకగానిలిచిన భద్రకాళి అమ్మవారు ఇలా మరిన్ని ప్రాంతాలను చేర్చడం ద్వారా మరింత అభివృద్ధి జరిగి చిరు వ్యాపారులు అసంఘటిత రంగ వ్యాపారులు అభివృద్ధి చెందే అవకాశం ఉంటుంది. ఎలాగైతే ప్రాజెక్ట కాశీని చేపట్టారో అదే మాదిరిగా అసొంలోని బడ్డదువ దేవాలయం అలాగే అంబాబాచి జాతరను మేడారం జాతరలాగా అభివృద్ధి చేయాలి.

-భారత అవినాష్, జనగామ

## కారుణ్య నియామకాలు కల్పించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 164 మోడల్ స్కూల్స్‌లో 2650 డైరెక్ట్ రిక్రూట్మెంట్, రెగ్యులర్‌సిబ్బంది (ప్రిన్సిపల్స్, పోస్టు గ్రాడ్యుయేటే టీచర్స్, టీచర్స్ ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్స్ రెగ్యులర్ విధానంలో 2013 నుండి ఆరో తరగతి నుండి ఇంటర్మీడియేట్ వరకు బోధన చేస్తున్నారు. గత 11 యేళ్లగా అమలుకు నోచుకోని ఎపిజిఎల్ఐ, జిఐఎస్, హెల్త్‌స్కీం, మెడికల్ రీయింబర్స్‌మెంట్ వంటి ప్రయోజనాలు, సర్వీస్ నిబంధనలు, కారుణ్య నియామకాలు అమలయ్యే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆకాంక్షిస్తున్నాం. కారుణ్య నియామకాలు అమలు చేసి కుటుంబాలను ఆదుకోవాలి. మోడల్ స్కూల్స్‌లో నెలకొన్న దీర్ఘకాలిక ఆర్థికేతర పెండింగ్ అంశాలను పరిష్కరించాలి.

-బి.సురేష్, ఆంధ్రప్రదేశ్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# పొగాకు నిషేధంతోనే సత్ఫలితాలు

**దాదాపు 2.6 కోట్ల మంది రైతులు, వ్యవసాయ కార్మికులు పొగాకు ద్వారా జీవనోపాధి పొందుతున్నారు. మొత్తం 4.57 కోట్ల మంది ప్రజలు పొగాకుపై ఆధారపడి జీవిస్తున్నారు. అయితే పొగాకు ఉత్పత్తులపై పూర్తిస్థాయి నిషేధం విధించే ముందు పొగాకుపై ఆధారపడి జీవిస్తున్న రైతులు, చిరువ్యాపారులకు ప్రత్యామ్నాయ ఉపాధిమార్గాలు చూపెట్టాలి. ఆ తర్వాత నియంత్రణ చర్యలుమానుకొని పూర్తిస్థాయి నిషేధంవిధించేలా అడుగులు వేయాలి. అవసరమైతే పార్లమెంట్‌లో ప్రత్యేక చట్టం చేయాలి. అప్పుడే పొగాకుఉత్పత్తుల ద్వారా కలిగే దుష్పరిణామాల నుంచి దేశాన్ని, ప్రజలను కాపాడుకోగలుగుతాం.**

ఫిరోజ్ ఖాన్

ఆరోగ్యానికి హానికరంగా మారిన గుట్కాపై నిషేధాన్ని మరో యేడాది పాటు పొడిగిస్తూ ఇటీవల తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు గుట్కా తయారీ, క్రయవిక్రయాలను నిషేధిస్తూ ఫుడ్ సేఫ్టీ విభాగం ఉత్తర్వులు జారీ చేసింది. గుట్కా, పాన్‌మసాలాల్లో ఆరోగ్యానికి హాని కలిగించే పొగాకు, నికోటిన్ ఉండడం మూలంగానే వాటిని నిషేధించినట్లు పేర్కొంది. 2025 మే 24 వరకు ఈ నిబంధనలు అమల్లో ఉంటాయని, గుట్కాను తయారు చేసినా, నిల్వ ఉంచినా, విక్రయాలు జరిపినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టంచేసింది. అయితే తెలంగాణతోపాటు మరికొన్ని రాష్ట్రాలు గుట్కా విక్రయాలపై ఇలాంటి నిర్ణయమే తీసుకున్నా ఇప్పటికీ క్రయవిక్రయాలు జరుగుతూనే ఉన్నాయి. నిబంధనలు సరిగా అమలు చేయలేకపోవడం, కోర్టు కేసుల కారణంగా అడ్డంకులు వస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా గుట్కా, పొగాకు విక్రయాలను నిషేధిస్తూ పార్లమెంటులో చట్టం చేస్తేనే సత్ఫలితాలు వచ్చే అవకాశముంది. ఆహార భద్రత ప్రమాణాల చట్టం2011 ప్రకారం పొగాకు ఉత్పత్తులపై 2012 నుంచి పలు రాష్ట్రాలు వాటిని నిషేధించడం మొదలు పెట్టాయి. ఉమ్మడిరాష్ట్రంలో ఎపి ప్రభుత్వం 2013 జనవరి 9న గుట్కా ఉత్పత్తులను నిషేధించింది. యేటా నిషేధం కొనసాగించేలా గెజిట్ జారీచేసింది. అయితే గుట్కాను మాత్రమే నిషేధించడంతో పొగాకుతో తయారయ్యే పాన్ మసాలా ఉత్పత్తులు మార్కెట్‌లో బాగా పెరిగాయి. దీంతో 2014 జనవరి 9న సమగ్రంగా ఆదేశాలు ఇచ్చింది. నికోటిన్, పొగాకు ఆనవాళ్లు ఉండి నోటి ద్వారా తీసుకునే అన్ని ఉత్పత్తులపైనా నిషేధం విధించింది. చాప్ టొబాకో, ప్యూర్ టొబాకో, ఖైనీ, ఖారా, పొగాకు ముక్కలు,పొగాకు ఆనవాళ్లు ఉండేవన్నీ నిషేధిత జాబితాలో ఉంటాయని వివరణ ఇచ్చింది. తెలంగాణ ఏర్పాటైన తర్వాతకూడా ఇవే ఆదేశాలు అమలవుతున్నాయి. గుట్కా,పాన్ మసాలాలపై నిషేధాన్ని సవాల్ చేస్తూ తెలంగాణ హైకోర్టులో 160 పిటిషన్లు దాఖలు కాగా, 2021నవంబర్‌లో వీటన్నింటిని న్యాయస్థానం కొట్టివేసింది. గుట్కా నిషేధాన్ని సమర్థించింది. అయితే ఆ తర్వాత వ్యాపారులు సుప్రీంకోర్టును ఆశ్రయించి నిషేధంపై స్టే తెచ్చుకున్నారు. తమిళనాడులోనూ 2018లో గుట్కాపై నిషేధం విధించగా, దీన్ని మద్రాస్ హైకోర్టు కొట్టివేసింది. ఢిల్లీ, ఆంధ్రప్రదేశ్‌లోనూ దాదాపు ఇలాగే జరిగింది. అయితే తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించగా 2023 ఏప్రిల్‌లో హైకోర్టు ఉత్తర్వులపై స్టే విధించింది. దీంతో నిషేధం కొనసాగినట్లయింది. పొగాకు ఉత్పత్తుల వినియోగంపై 2014లో భారత్ చట్టం చేసింది. దీని తరువాత



సిగరెట్ పెట్టెపై 'పొగతాగడం ఆరోగ్యానికి హానికరం' అనే పదాలు రాయాలని సూచించింది. ఈ నిర్ణయంపై సిగరెట్ తయారీదారులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. 2016లో సుప్రీంకోర్టు ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థించింది. అంతేకాకుండా పొగతాగే అలవాటును మాన్పించడాన్ని అనేక రకాలైన ఆంక్షలను అమల్లోకి తెచ్చారు. గుట్కాను నిషేధించడం, బహిరంగ ప్రదేశాలలో సిగరెట్లు తాగనివ్వకపోవడం, పొగాకు ఉత్పత్తుల ప్రచారాలపై నిషేధం, పద్దెనిమిదేళ్లలోపు పిల్లలకు పొగాకు ఉత్పత్తులను విక్రయించకుండా ఉండడం, పాఠశాలలు, కళాశాలల సమీపంలో పొగాకు ఉత్పత్తుల విక్రయాలను నిషేధించారు. సిగరెట్ ప్యాకెట్లు, గోడలు, బిల్‌బోర్డులు, హోర్డింగులు, సినిమా థియేటర్లలో ఇంకా అనేకమార్గాల్లో పొగాకు తాగడం హానికరమంటూ విస్తృతంగా ప్రచారం చేశారు. పన్నులు కూడా భారీగా పెంచారు. అయితే వాటితో అనుకున్నంత సత్ఫలితాలు కనిపించలేదు. ఎంతగా ప్రచారం చేసినా, సిగరెట్లు, బీడీలు, గుట్కా, ఖైనీల రూపంలోపొగాకు వాడకం యేటేటా పెరుగుతోందని అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. పొగాకు, నికోటిన్ ఉత్పత్తుల వినియోగంతో అధిక శాతం మంది నోటి కేన్సర్ బారినపడుతున్నారు. గ్లోబల్ అడల్ట్‌టుబాకో సర్వే ప్రకారం సిగరెట్లు, బీడీల కంటే ఎక్కువగా పొగరహిత పొగాకుకే ప్రజలు ఆకర్షితులవుతున్నారని తేలింది. దాదాపు 26 శాతం మంది పెద్దలు పొగలేని పొగాకును ఉపయోగిస్తున్నారని స్మోక్‌లెస్ పొగాకు వాడకం మహిళల్లో 18.4శాతం ఎక్కువగా ఉందని నిర్ధారించారు. 12 శాతం మంది పురుషులు, 27 శాతం మంది మహిళలు పదిహేనేళ్ల నిండకముందే పొగలేని పొగాకును ఉపయోగించడం ప్రారంభిస్తున్నట్లు గురించారు. పొగాకు సంబంధిత అలవాట్లుకారణంగా యేటా ప్రపంచవ్యాప్తంగా 80లక్షల మందిచనిపోతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక చెబుతోంది. పొగాకు ఉత్పత్తులను నేరుగా వాడేవారు 70లక్షలమంది చనిపోతుంటే 10 నుంచి 13లక్షల మంది పాసివ్ స్మోకింగ్ కారణంగా మృత్యువాతపడుతున్నారు. వీరిలో మహిళలే అధికం. పొగాకు ఉత్పత్తుల ద్వారా ప్రభుత్వ పన్ను రాబడిలో రూ.50వేల కోట్లకుపైగా జమ అవుతున్నాయి. దీని ద్వారా వార్షిక విదేశీ మారకపు ఆదాయం 2022-23లో రూ.9000 కోట్లుగా ఉన్నది. ఇండియాలో 4.64లక్షల హెక్టార్లలో పొగాకు సాగవుతున్నది. దాదాపు 80కోట్ల కిలోల వార్షికఉత్పత్తితో దేశం ప్రపంచంలోనే రెండో అతిపెద్ద పొగాకు ఉత్పత్తిదారుగా ఉన్నది. ముఖ్యంగా పొగాకును ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, గుజరాత్, మహారాష్ట్ర, బీహార్,తమిళనాడు, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలలో ఎక్కువగా పండిస్తున్నారు. దాదాపు 2.6 కోట్ల మంది రైతులు, వ్యవసాయ కార్మికులు పొగాకు ద్వారా జీవనోపాధి పొందుతున్నారు. మొత్తం 4.57 కోట్ల మంది ప్రజలు పొగాకుపై ఆధారపడి జీవిస్తున్నారు. అయితే పొగాకు ఉత్పత్తులపై పూర్తిస్థాయి నిషేధం విధించేముందు పొగాకుపై ఆధారపడి జీవిస్తున్న రైతులు,చిరువ్యాపారులకు ప్రత్యామ్నాయ ఉపాధిమార్గాలు చూపెట్టాలి. ఆ తర్వాత నియంత్రణ చర్యలుమానుకొని పూర్తిస్థాయి నిషేధంవిధించేలా అడుగులు వేయాలి. అవసరమైతే పార్లమెంట్‌లో ప్రత్యేక చట్టం చేయాలి. అప్పుడే పొగాకుఉత్పత్తుల ద్వారా కలిగే దుష్పరిణామాల నుంచి దేశాన్ని, ప్రజలను కాపాడుకోగలుగుతాం. ●

# రక్తదానం ఆరోగ్యానికి ప్రయోజనకరం

రామ కిష్టయ్య సంగనభట్ల

అన్నిదానాల కంటే ముఖ్యమైనది రక్తదానం. చావుతో కొట్టుమిట్టాడుతున్న మనిషిని బతికిస్తుంది రక్తం. ఎ, ఒ,బి, బ్లడ్ గ్రూపులను కనుగొన్న కార్ల్‌లేండ్ స్టీనర్ జ్ఞాపకార్థం ఆయన పుట్టిన రోజైన జూన్ 14న ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలలో జరుపుకుంటారు. రక్తదాతలకు ధన్యవాదాలు తెలిపేందుకు, సురక్షితమైన రక్తం అవశ్యకతను తెలియచేసేందుకు, రక్తదాతల నుంచి సేకరించిన రక్తాన్ని భద్రపరిచే విధానాలను మెరుగుపరుచుకునేందుకు 2005లో ఈ కార్యక్రమం ప్రారంభమయింది. రక్తదానం చేయాలంటే చాలా మంది ముందుకు రారు. రక్తం తగ్గితే తమఆరోగ్యానికి ప్రమాదమని భయపడుతుంటారు. అయితే దీనిపై ప్రతి ఒక్కరికి అవగాహన రావాలి. ఎంత రక్తం బయటికిపోతే అంత స్వచ్ఛమైన రక్తం మళ్లీ తయారవుతుంది. దీంతో మనిషి మరింత ఆరోగ్యంగా ఉంటారని నిపుణులు చెబుతున్నారు. కారల్ ల్యాండ్ స్టీనర్ అనే వైద్యశాస్త్రవేత్త 1900 సంవత్సరంలో రక్తాన్ని తొలిసారిగా వర్గీకరించారు. తన పరిశోధనల్లో నాలుగు రక్తవర్గాలను కొనుగొన్నారు. అవి ఎ,బి,ఎబి, ఓ అనే వర్గాలుగా విభజించారు. ఆ తర్వాత వీటిని మళ్లీ ప్రతి గ్రూపులోనూ నెగిటివ్, పాజిటివ్‌గా వర్గీకరణ చేశారు. రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయడానికి వీలులేదు. శరీరంలో అత్యంత కీలకమైన ద్రవరూప కణజాలం రక్తమే. మొత్తం శరీర బరువులో ఎనిమిది శాతం బరువు రక్తానిదే. రక్తాన్ని పరిశీలించాలనుకుంటే పరీక్ష నాళికలో వేసిన కొంత సేపటికే అది మూడు పొరలుగా విడిపోతుంది. ఈమూడింటిలో ఎక్కువ మందం ఉన్నపొర, ఎండుగడ్డి రంగులో, పారదర్శకంగా పైకి తేలుతూ కనిపిస్తుంది. దీనిని ప్లాస్మా అంటారు. దీని దిగువన, అతి తక్కువ మందంతో ఉండే తెల్లడి పొర తెల్లరక్తకణాలు. అట్టడుగు దరిదాపు ప్లాస్మా లేయర్ ఉన్నంత మందంగానూ ఎర్రటిపొర ఎర్రరక్త కణాలుగా గుర్తించవచ్చు. రక్తంలో మొత్తం నాలుగు వేల విభాగాలున్నా అందులో ముఖ్యమైనవి నాలుగు మాత్రమే. ఇవి ఎముక మజ్జలో ఎప్పటికప్పుడు తయారవుతుంటాయి. అయితే దాతలు ఎవరైనా రక్తాన్ని దానం చేసి, మరొకరి ప్రాణాలను కాపాడొచ్చు. రోగ నివారణ కోసం, ప్రమాదాల సమయంలో, విపత్కర ఆరోగ్య పరిస్థితుల్లో బాధితుల శరీరం



లో రక్తం తగినంతగా లేకపోతే మరొకరి నుంచి రక్తాన్ని ఎక్కిస్తుంటారు. ఇలా ఒకరి రక్తం మరొకరికి ఇచ్చేవిధానమే రక్తదానం. ఇలా రక్తదానం చేయడం కేవలం సేవ మాత్రమే కాదు, ప్రతి ఒక్కరి బాధ్యత. రక్తాన్ని తీసుకొనే వ్యక్తిని 'గ్రహీత' అని, ఇచ్చే వ్యక్తిని 'దాత' అని అంటారు. ఓ గ్రూప్ రక్తం కలిగిన వారిని 'విశ్వదాత' అని ఎబిగ్రూపుల రక్తం కలిగినవారిని 'విశ్వగ్రహీత' అని అంటారు. రక్తం రంగుచూడడానికి అంతా ఒకేలా ఎర్రగా కన్పించినా కొంతమంది రక్తం కొన్ని గ్రూపుల వారికే ఉపయోగపడుతుంది. ఎవరు ఎవరికి రక్తం దానం చేయవచ్చుంటే ఎబి గ్రూప్ వారు ఎబి గ్రూప్‌కి, ఎ గ్రూప్ వారు ఎబి గ్రూపుల వారికి, బి గ్రూప్ వారు బి, ఎబి గ్రూపుల వారికి, ఓ గ్రూప్ ఎ,బి, ఎబి, ఓ గ్రూపుల వారందరికి దానం చేయవచ్చు. అదేవిధంగా ఎవరు ఎవరి నుంచి రక్తం తీసుకోవచ్చుంటే ఎబి గ్రూప్ ఉన్నవారు అన్ని గ్రూపుల నుంచి, బిగ్రూప్ వారు బి,ఓ గ్రూపుల వారి నుంచి, ఎ గ్రూపు వారు ఎ,ఓ గ్రూపుల వారి నుంచి, ఓ గ్రూపు వారు ఓ గ్రూపు నుంచి మాత్రమే రక్తాన్ని తీసుకోవాలి. తగినంత ఆరోగ్యంగా ఉంటూ 16 నుంచి 60 సంవత్సరాల వయసులోపల ఉన్నవారెవరైనా రక్తదాతలు కావొచ్చు. 45 కేజీల కంటే అధిక శరీర బరువు కలిగిన వారు రక్తపోటు, నాడీ రేటు, గుండె కొట్టుకునే స్థితి, సాధారణంగా ఉన్నవారు రక్తాన్ని దానంచేయవచ్చు. ఒక వ్యక్తి ప్రతి మూడు, నాలుగు నెలలకు ఒకసారి రక్తాన్నిదానం చేయవచ్చు. 18యేళ్లు నిండినవారు జీవితకాలంలో 168సార్లు రక్తదానం చేయవచ్చు. ఈ లెక్కన ప్రతి ఒక్కరూ 672 మంది ప్రాణాలు కాపాడొచ్చు. రక్తాన్ని సేకరించిన తర్వాత 35నుంచి 45రోజుల పాటు నిల్వ చేస్తారు. ఈ రక్తాన్ని మూడురూపాల్లో విభజిస్తారు. రెడ్‌సెల్స్, ప్లాస్మా, ప్లేట్లెట్స్ అనే ఈమూడు రకాలని ముగ్గురికి వారి వారి అవసరాలను బట్టి అందిస్తారు. రక్తం అవసరమైనవారికే కాదు, దానిని దానం చేసేదాతలకూ ఆరోగ్యానికి మేలుకలుగుతుంది. రక్తదానం చేసేవారిలో గుండెకు సంబంధించిన రోగాలు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. తరచూ రక్తదానం చేయడంవల్ల శరీరంలో ఉత్పత్తయ్యే ఇనుముశాతం పూర్తినియంత్రణలో ఉండడమే దీనికి కారణం. రక్తదానం కేన్సర్ బారినపడే అవకాశాల్ని దాదాపుగా తగ్గిస్తుంది. రక్తదానం చేసేవారికి తమ శరీరానికి సంబంధించిన అనేకరకాలైన రక్తపరీక్షలను పూర్తిగా, ఉచితంగా చేసుకునే అవకాశం దొరుకుతుంది. రక్తదానం చేయడంవల్ల శరీరంలోని కేలరీలు ఖర్చుఅవుతాయి. దీంతో బరువు పెరిగే ప్రమాదంనుంచి సులభంగా తప్పించుకోవచ్చు. కొవ్వు తగ్గుతుంది. ఆరోగ్యవంతుడైన దాత ప్రతీ56రోజులకు ఒకసారి ఎర్రరక్తకణాలను డొనేట్ చేయవచ్చు. దాత కనీసం ఏడురోజుల విరామంతో సంవత్సరానికి 24సార్లు ప్లేట్‌లెట్స్ దానం చేయవచ్చు. ●

# కాలం చెల్లిన విధానాలతో మావోలు



పుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

దండకారణ్యంలో మావోయిస్టులకు మరోగట్టి ఎదురుదెబ్బ తగిలింది. తాజాగా ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్ -దంతెవాడ జిల్లాల సరిహద్దు అటవీ ప్రాంతంలో శనివారం భారీ ఎన్‌కౌంటర్ చోటుచేసుకోగా ఆరుగురు సాయుధ మావోలు మరణించారని బస్తర్ రేంజ్ ఐజి సుందర్ రాజన్ మీడియాకు వివరించారు. ఈ ఘటనలో పెద్దఎత్తున ఆయుధాలు, మందుగుండు సామాగ్రి, తూటాలు, ఇతర సామాగ్రితోపాటు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్టు ఆయన ప్రకటించారు. 18వ లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుండి దండకారణ్యంలో భద్రతాబలగాల చేతిలో మావోలు వరుసగా మరణిస్తూ ఉన్నారు. తాజాగా ఎన్నికల ప్రక్రియ ముగిసి ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటైంది. హ్యాట్రిక్ ప్రధానిగా మోడీ ప్రమాణస్వీకారం చేయడానికి కొన్ని గంటల ముందు జూన్ 8న దండకారణ్యంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. ఎన్నికల ప్రక్రియ ప్రారంభమై ముగిసే సమయానికి నూటపాతిక మంది మావోలు మరణించడం గమనార్హం. అంతేగాకఎన్నో ఆధునిక ఆయుధాలను, మందుగుండును మావోలు కోల్పోయారు. ఇది మావోయిస్టులకు ఊహించని శరాఘాతం. అంతేగాక సహచరులను కోల్పోయిన అయోమయ స్థితిలో కొందరు మావోలు పోలీసులకు లొంగిపోయారు. మరెందరో అరెస్టు అయ్యారు. మరోవైపు దండకారణ్యంలోని మావోల ప్రాబల్యం గల ప్రాంతాల్లో ప్రజలు, ఆదివాసీలు పెద్దఎత్తున పోలింగ్‌లో పాల్గొని పార్లమెంట్‌కు తమ ప్రతినిధిని ఎన్నుకోవడం, గత రెండు దశాబ్దాల కాలంలో ఎన్నికల్లో పాల్గొనని వారు, మావోల ఎన్నికల బహిష్కరణ పిలుపునకు తలొగ్గి పోలింగ్‌కు దూరంగా ఉన్న ఆదివాసీలు సైతం ఈసారి ఉత్సాహంగా ఓట్లు వేసిన సమాచారాన్ని మీడియా ప్రపంచానికి చూపింది. కేవలం దండకారణ్యంలోనే కాదు జార్ఖండ్, బీహార్ రాష్ట్రాల్లోని ఒకప్పటి 'రెడ్ కారిడార్'లోని ఆదివాసీ ప్రాంతాల్లోనూ తొలిసారిగా ఓటువేసిన వారు ఎందరో ఉన్నారని పత్రికలు అనేక ఫొటోలు, కథనాలను ప్రచురించాయి. దీంతో వ్రతం చెడినా ఫలితం దక్కని చందంగా మావోల పరిస్థితి మారింది. కోట్లాది మంది భారతీయులు ఎన్నికలను ఉత్సవంగా, పండుగ వాతావరణంలో జరుపుకుంటూ, ప్రజాస్వామ్యం పరిఢవిల్లేందుకు తమవంతు బాధ్యతను తాము నిర్వహించేందుకు కదిలిన తీరు అందరిని అబ్బురపరిచింది. భారత్ అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని కోట్లాది మంది ఓటర్లు రుజువు చేశారు. ఇంతపెద్ద క్రతువును ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహించడం అపురూపమని విజ్ఞుల మాట. అలాంటి ఈ క్రతువును, ఎన్నికల్ని బహిష్కరించమని పిలుపునిస్తూ, సాయుధ చర్యలకు, విధ్వంసకర సంఘటనలకు మావోలు పాల్పడటం ఏవిధంగా చూసినా అతకని వ్యవహారంగా మారింది. ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామిక వ్యవస్థలు పరిఢవిల్లుతూ,



దానిలోని మేలిమిని చివరి పౌరుడి వరకు చేరవేసేందుకు నిరంతరం కృషి జరుగుతున్న వేళ నాల్గవ పారిశ్రామిక విప్లవ వెలుగులు తేజోవంతంగా పరచుకోగా, వాటి ఫలాలు సాధారణ ప్రజలు ప్రపంచవ్యాప్తంగా ఆస్వాదిస్తున్న తరుణంలో ఆ పరిమళం మరింత చిక్కబడుతున్న సమయాన మావోయిస్టులు ఇలా పూర్తి వ్యతిరేక దిశలో కాలం చెల్లిన కమ్యూనిస్టు భావజాలంతో, సాయుధంగా అలజడి సృష్టించడం వల్ల ఒరిగేది ఏమిటి? బూడిద శూన్యం. జూన్ 10న తెలంగాణ సరిహద్దుల్లోని చర్లప్రాంతంలో పోలీసులు బూబీ ట్రాప్స్ కనుగొన్నారు. భారత్ ఇప్పుడు ఆర్థికంగా ప్రపంచంలోనే శరవేగంగా దూసుకుపోతోంది. వర్తమానంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఉండగా త్వరలో మూడవస్థానానికి తీసుకెళ్లేందుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయి. అగ్రరాజ్యాలుగా చెప్పుకుంటున్న దేశాలు సైతం ఇప్పుడు భారత్‌వైపు ఆశగా చూస్తున్నాయి. ఈ 'దృశ్యం' స్పష్టంగా అందరికి కనిపిస్తోంది. సాంకేతిక రంగంలోనూ, అంతరిక్ష రంగంలోనూ భారత్ ప్రదర్శిస్తున్న అద్భుత విజయాలతో నిఖిల లోకం నివ్వెరపోతోంది. ఇలాంటి సందర్భంలో ఈ విజయ పరంపరను చూడ నిరాకరిస్తూ వందేళ్ల పూర్వం పొరుగు దేశం చైనాలో అక్కడి నాయకుడు మావో చూపిన మార్గం ఇప్పుడు భారత్‌కు మేలైనదని భావిస్తూ తుపాకిగొట్టంద్వారా రాజ్యాధికారం సాధించేందుకు సుదీర్ఘకాల సాయుధ పోరాటం అంటూ, అందులో భాగంగా 'లాంగ్‌మార్చ్' చేస్తూ ముందుగా పల్లెల్ని, పట్టణాల్ని, నగరాల్ని ప్రజాసైన్యం ద్వారా విముక్తి చేస్తామని పునఃపునః ప్రకటిస్తూ కవాతు చేయడం కాలంచెల్లిన పద్ధతి అని గుర్తించకపోవడం విషాదం,మహావిషాదం. యుద్ధం, యుద్ధతంత్రం, యుద్ధనైపుణ్యం, చాతుర్యం, ఆయుధాలు సమస్తం సంపూర్ణంగా మారిపోయిన సందర్భంలో సాయుధ మావోయిస్టులు వందేళ్ల క్రితం చైనా మోడల్‌ను గెరిల్లా పోరును తలకెత్తుకుని అమాయకుల జీవితాలను బలితీసుకోవడం దుర్మార్గంగాక ఏమవుతుంది?ప్రపంచంలోని పలుప్రాంతాల్లో జరుగుతున్న సాయుధ ఘర్షణలు, ఫలితాలను గమనిస్తూనే విజ్ఞతకు విషయ పరిజ్ఞానానికి మారుపేరుగా భావించే మావోలు ఇలా దశాబ్దాల తరబడి దండకారణ్యాన్ని ఎర్రబార్చడం, ఆదివాసీల జీవితాలతో ఆడుకోవడం, వారి అభివృద్ధికి, సమకాలీన జ్ఞానానికి అడ్డుకాలుపెట్టడం ఏవిధంగా ఆహ్వానించదగ్గ విషయమవుతుంది? మావోలు ఎంచుకున్న మార్గానికి మాన్యత లేదని ప్రపంచం ఇప్పటికే కోడైకూస్తోంది. మానవుని చైతన్యం, జ్ఞానం, అతని ఆకాంక్షలు కమ్యూనిస్టు నియంతృత్వ స్థాయిని ఎప్పుడో దాటింది. పెద్దపెద్ద అంగలు వేస్తూ ఇప్పటికే ఎంతోదూరం ముందుకుసాగింది. ఆ నడక ఆ ప్రస్థానం ప్రస్ఫుటంగా కనిపిస్తున్నా పట్టించుకోకపోతే నేరం ఎవరిదవుతుంది? ఇదిపూర్తిగా పిడివాదుల లక్షణం. కేంద్రంలో ఎన్డీయే సర్కారు 2047నాటికి వికసిత భారత్, ఆత్మనిర్భర్ భారత్ కలతో,అందుకు అనుగుణమైన ప్రణాళికలతో సిద్ధమవుతున్న వేళ బాధ్యతగల సామాజిక స్పృహగల ప్రతిపౌరుడు మావోయిస్టుల కాలం చెల్లిన విధానాలపై, వైఖరిపై స్పందించాల్సిన సమయమిది. ఆ స్పందనతో సదరు మావోల పిడివాదం కాస్త విచ్చుకుపోతుందని భావిద్దాం. కొసమెరుపు ఏమిటంటే ఎన్డీయే సర్కారు ప్రమాణ స్వీకారోత్సవానికి నేపాల్ మావోయిస్టు నాయకుడు ప్రచండ అతిథిగా హాజరయ్యారు. దీన్ని బట్టి ఏం అర్థమవుతుంది మిత్రమా! ●

# ఉగ్రమూకల ఏరివేతకు కార్యాచరణ



## జమ్ముకాశ్మీర్ పరిస్థితిపై ప్రధాని మోడీ సమీక్ష

**న్యూఢిల్లీ,జూన్ 13:** జమ్ముకాశ్మీర్‌లో పరిస్థితులను పూర్తిగా సమీక్షించి కఠిన కార్యాచరణ అమలు చేయాలని ప్రధానిమోడీ సూచించారు. జాతీయ భద్రతా సలహాదారు అజిత్‌దోవల్ ఇతర సీనియర్ అధికారులతో కలిసి జమ్ముకాశ్మీర్‌లోని ప్రస్తుతపరిస్థితులను ఆయన సమీక్షించారు. ఇటీవలి కాలంలో వరుసవెంబడి జరుగుతున్న ఉగ్రదాడులు, ఎన్‌కౌంటర్లపైనా సమావేశంలో సమీక్షించారు. అత్యంత కీలకంగా జరిగిన ఈ సమావేశంలో జమ్ముకాశ్మీర్‌లోని ప్రస్తుతపరిస్థితిని అధికారులు వివరించారు. ఉగ్రవాద వ్యతిరేకచర్యల్లో పూర్తి శక్తివంతమైన కార్యాచరణ చేపట్టాలని, కాశ్మీర్‌లోయలో పూర్తిశాంతియుత వాతావరణం ఏర్పాటుకావాలని మోడీ సూచించారు.

కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, జమ్ము కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్‌మనోజ్ సిన్హా ఇతర సీనియర్ అధికారులతో ప్రస్తుత జమ్ముకాశ్మీర్ పరిస్థితులు, ఉగ్రవ్యతిరేక కార్యకలాపాలప్రగతి వంటి వాటిపై చర్చించారు. లెఫ్టినెంట్ గవర్నర్ సిన్హా కూడా జమ్ముకాశ్మీర్‌లో పాలనా యంత్రాం గంచేపట్టిం చర్యలపై సమగ్ర నివేదిక ఇచ్చారు. జమ్ములోని రియాసీ, కతువా, దోడా జిల్లాల్లో ఇటీవల జరిగిన ఉగ్రదాడులు కూడా సమావే శంలో ప్రస్తావించారు. తొమ్మిది మంది యాత్రీ కులు మృతిచెందడం, మరొక సిఆర్‌పిఎఫ్ జవాను కూడా చనిపోవడం వంటివి జరిగాయి. మరో ఏడుగురు సెక్యూరిటీ సిబ్బంది, సామాన్య పౌరులు పలువురు గాయపడినట్లు తేలింది. జమ్ముకాశ్మీర్‌లోని అటవీ ప్రాంతంలో గాలింపు చర్యలను మరింత ముమ్మరం చేసారు.

ఉగ్రవాదుల ఏరివేతను చేపట్టారు. ఇప్పటికే ఇద్దరు ఉగ్రవాదులను మట్టుపెట్టారు. నలుగురు ఉగ్రవాదుల స్కెచ్‌లను కూడా విడుదలచేసారు. అలాగే 20 లక్షలరూపాయల రివార్డును కూడా ప్రకటించారు. భదేర్‌వాహ్, థాత్రి, గన్డోహ్ వంటి ఎగువ ప్రాంతాలనుంచే వీరు ఉగ్రకార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు భద్రతా బలగాలు గుర్తించాయి. సుందర్‌బని, నౌషేరా, దోమానా, లాంబేరి, అఖ్నూర్ ప్రాంతాలు, ఇతర జమ్ముజిల్లాలుకూడా హైఅలర్ట్‌లో ఉన్నాయి.

సెక్యూరిటీ సిబ్బంది స్థావరాలపై ఉగ్రవాదుల దాడులు ఉండవచ్చని ముందుగానే కేంద్ర నిఘా సంస్థలు హెచ్చరిం చాయి. కొన్ని ఉగ్రవాద సంస్థలు ఫిదాయీన్ అంటే ఆత్మాహుతి దాడులకు కూడా కుట్రలుచేస్తు న్నట్లు తేలింది. భద్రతా బలగాల స్థావరాలు, ఇతర ఆయుధ డంప్‌లున్నచోటనే ఈ ఆత్మాహుతి దాడులు చేయాలని ఉగ్రవాదులు కుట్రలుచేస్తు న్నట్లు ఉన్నతాధికారులు గుర్తించారు. ఎలాంటి పరిస్థితులనైనా సరే ఎదుర్కొనే సామర్థ్యం మన సిబ్బందికి ఉందని, సమూలంగా ఏరివేతకే ప్రాధాన్యం ఇవ్వాలని మోడీ ఉన్నతాధికారులకు ఆదేశాలిచ్చారు.



## జాతీయ భద్రతా సలహాదారుగా అజిత్ దోవల్ పునర్నియామకం

**న్యూఢిల్లీ, జూన్ 13:** జాతీయభద్రతా సలహాదారు అజిత్ దోవల్ పునర్నియామకం జరిగింది. ఆయనతోపాటు ప్రధానమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శి పికెమిశ్రా పదవీకాలాన్ని కూడా పొడిగించినట్లు అధికారిక ప్రకటన వెలువడింది. జూన్ పదవ తేదీనుంచి తదుపరి ఉత్తర్వులు వెలువడేంతవరకూ పొడిగించారు. జమ్ము కాశ్మీర్‌లో అధికరణం రద్దు తర్వాత ఏర్పడిన పరిస్థితులను అంచనావేసి భద్రతా బలగాలను సమన్వయంచేస్తూ సాధారణ స్థితికి తీసుకు రావడంలో ఆయన కీలకపాత్రపోషించారు. అలాగే పుల్వామా దాడి జరిగి 41మంది సైనికులు అమరులయిన తర్వాత ప్రతీకారంగా భారత్ నిర్వహించిన మెరుపుదాడుల రూపకర్తకూడా అజిత్‌దోవల్‌అనే చెపుతారు. ఆయన్నే మళ్లీ జాతీయభద్రతా సలహాదారుగా నియమిస్తూ గురువారం ఉత్తర్వులు జారీచేసారు. దోవల్‌కు కేబినెట్‌మంత్రి హోదా లభిస్తుంది. ఆయన నియామకానికి సంబంధించిన నియమ నిబంధనలు విడిగా ఆయనకు పంపించడం జరుగుతుందని కేంద్ర నియామకాల శాఖ ప్రకటించింది.



## ఢిల్లీలో నీటి సంక్షోభం
## సుప్రీం కోర్టులో హిమాచల్ యూటర్న్

**న్యూఢిల్లీ, జూన్ 13:** దేశ రాజధానిలో నీటి సంక్షోభంపై సుప్రీంకోర్టులో జరుగుతోన్న విచారణలో భాగంగా హిమాచల్ ప్రదేశ్ వినిపించిన వాదన ఆశ్చర్యపరిచింది. ఢిల్లీకి నీరు విడుదల చేశామని ఇటీవల చెప్పిన రాష్ట్రం తమ వద్ద మిగులు జలాలే లేవని తాజాగా కోర్టులో పేర్కొంది.

ఢిల్లీ వాసులు కొద్దిరోజులుగా హీట్‌వేవ్, నీటి ఎద్దడితో ఇబ్బందిపడుతున్నారు. ఇందుకు పరిష్కారంగా 137 క్యూసెక్కుల అదనపు జలాలను హిమాచల్‌ప్రదేశ్ విడుదల చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఆ నీటి ప్రవాహం ఢిల్లీకి సరఫరా అయ్యేలా సహకరించమని హర్యానాకు సూచించింది. ఈ నేపథ్యంలో నిన్న హిమాచల్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు మీడియాతో మాట్లాడుతూ మేం ఇప్పటికే నీటిని విడుదల చేశాం. ఇదే విషయాన్ని సుప్రీం కోర్టుకు వెల్లడించాలని మా న్యాయవాదులకు సూచించాం అని చెప్పారు. కానీ ఈ రోజు కోర్టులో ఆ రాష్ట్ర తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ మా దగ్గర అసలు మిగులు జలలే లేవు. ఇంతకుముందు ఈ విషయాన్ని మేం సరిగా చెప్పలేకపోయాం. ప్రవాహానికి ఆటంకం కలిగిందని గతంలో చేసిన ప్రకటనను వెనక్కి తీసుకుంటున్నాం అని వెల్లడించారు. దీనిపై చర్యలు తీసుకునే వీలుందంటూ కోర్టు తీవ్రంగా స్పందించింది. దాంతో ఆ న్యాయవాది కోర్టుకు క్షమాపణలు చెప్పారు. ఈ నీటి సంక్షోభానికి ఒక ముగింపు పలికేలా పరిష్కారం చూపాలని అప్పర్ రివర్ యమునా బోర్డుకు సూచించింది. హీట్‌వేవ్ కారణంగా కొద్ది కాలంగా రాష్ట్రంలో నీటి డిమాండ్ గణనీయంగా పెరిగిందని తన పిటిషన్‌లో పేర్కొంది. ఈ క్రమంలోనే సుప్రీంలో విచారణ జరుగుతోంది.

## పశ్చిమ యుపిలో బల్యాన్ వర్సెస్ సోమ్
### ఎన్నికల్లో ఓటమికి అంతర్గత కుమ్ములాటలే కీలకం

**లక్నో,జూన్ 13:** సార్వత్రిక ఎన్నికల్లో పశ్చిమ యూపిలో బిజెపికి షాక్ తగిలిన సంగతి తెలిసిందే. నేతలమధ్య అంతర్గత కుమ్ములాటలే ఇందుకు దోహదంచేసాయని ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయి. ఇపుడు నేతలందరూ ఒకరిపైఒకరు విమర్శలు చేసుకుంటూ బహిరంగ పడటంతో అసలు చిత్రం బయటపడుతోంది. పశ్చిమ యుపిలోని ఇద్దరు కీలక నేతలు సంజీవ్ బల్యాన్, సంగీత్‌సోమ్‌లు ఒకరిపై ఒకరు చేసుకుంటున్న విమర్శలే ఇందుకు అద్దం పడుతున్నాయి. సోమ్ లెటర్‌హెడ్‌పై విడుదలయిన లేఖ ఇందుకు సాక్ష్యంగా నిలిచింది. సంజీవ్ బల్యాన్ అవినీతిలోపెరిగిపోయాడని పేర్కొంటూ సోమ్ లెటర్‌హెడ్‌పై లేఖ విడుదలయింది. అయితే తాను అలాంటి లేఖను విడుదలచేయలేదని, తన లెటర్‌హెడ్‌పై తనకు నచ్చినవారెవరో ఇలా కుట్రలుచేసారని సంగీత్‌సోమ్ స్పష్టం చేసినా వివాదం ఎక్కడా సద్దుమణగలేదు. సంజీవ్ బలత్యాన్ పశ్చిమయుపిలోని ముజఫరానగర్ స్థానంలో బలమైన జాట్ నాయకుడిగా ఉన్నారు. గతడచిన రెండు ఎన్నికల్లో ఎగలిచి రెండోసారి మోడీ ప్రభుత్వంలో సహాయ మంత్రిగాకూడా పనిచేసారు. ఈసారి సమాజ్‌వాదిపార్టీహరేంద్ర సింగ్ మాలిక్‌చేతిలో ఓటమి పాలయ్యారు. రాజ్‌పుట్ నాయకుడు మాజీ ఎమ్మెల్యే సోమ్ మాట్లాడుతూ తాను బిజెపికి అంకితమైన కార్యకర్తనని, తాను ఏ ఒక్క వ్యక్తి కోసమో పనిచేయనని, కమలం గుర్తుకోసం పని చేస్తానన్నారు. సర్ధానాస్తానంలో విజయం కోసం తనకు బాధ్యతలు అప్పగించిందని, సంక్లిష్ట పరిస్థితులున్నప్పటికీ బిజెపి గెలిచిందని అన్నారు. అయితే బల్యాన్ ఓటమికి గల కారణాలేమిటో ఆయన చూసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

# రాజ్యసభకు ఎన్నికల్లో ఓడిన మాజీలు!



**న్యూఢిల్లీ, జూన్ 13:** సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి చవిచూసిన సిట్టింగ్ కేంద్రమంత్రులు ముగ్గురికి రాజ్యసభ టికెట్లు ఇవ్వాలని బిజెపి హైకమాండ్ యోచిస్తోంది,. ఓటమి చవిచూసిన కీలకనేతల్లో కనీసం ముగ్గురికి రాజ్యసభ సభ్యత్వం కల్పించాలని నిర్ణయించింది. వీరిలో ప్రతిష్టాత్మకమైన అమేథినుంచి ఓటమి చవిచూసిన కేంద్ర మాజీ మంత్రి స్మృతి ఇరాని, జార్ఖండ్‌నుంచి అర్జున్‌ముండా, ఆర్‌కే సింగ్ ఈముగ్గురూ మోడీ రెండో విడత కేబినెట్‌లో కేంద్ర మంత్రులుగా పనిచేసారు. అయితే సార్వత్రిక ఎన్నికల్లో అనూహ్యంగా ఓటమి చవిచూసారు. రాజ్యసభ సభ్యులుగా ఉంటూ లోక్‌సభకు పోటీచేసి కొందరు సభ్యులు గెలవడంతో వారి స్థానాలను భర్తీచేయాల్సిన అవసరం ఉంది. జులై 12వ తేదీ ఈస్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ఎన్నికల సంఘం కూడా ప్రకటించింది. ఈనేపథ్యంలో ఈఖాళీలు అస్సాం, బీహార్, మహారాష్ట్ర, హర్యానా, మధ్యప్రదేశ్, రాజస్థాన్, త్రిపుర రాష్ట్రాల్లో ఉన్నాయి.రాజ్యసభనుంచి లోక్‌సభకు రావడంతో ఈఖాళీలు ఏర్పడ్డాయి. వారిలో శరబానంద సోనోవాల్ అస్సాంనుంచి బీహార్ నుంచి వివేక్‌ఠాకూర్, మధ్యప్రదేశ్‌నుంచి జ్యోతిరాదిత్య సింధియా, మహారాష్ట్రనుంచి పియూష్ గోయల్‌లు లోక్‌సభకు ఎన్నికయ్యారు. వీరు ఖాళీచేసినరాజ్యసభ స్థానాలను ఓటమి పాలయిన కేంద్రమాజీమంత్రులతో భర్తీచేయాలని బిజెపి భావిస్తోంది.

స్మృతి ఇరానిని కాంగ్రెస్ కుటుంబ విధేయుడు కిశోరిలాల్‌శర్మ ఓడించారు. 48ఏళ్ల కేంద్ర మాజీ మంత్రి బిజెపినాయకత్వంలో కీలకమైన మహిళా నేతగా ఉన్నారు. పార్టీకి ఆమెసేవలు ఆస్థి వంటివని భావిస్తున్న బిజెపి ఆమెకు రాజ్యసభ సీటు ఇవ్వాలనినిర్ణయించింది. అలాగే జార్ఖండ్‌లోని కుంతి స్థానంనుంచి పోటీచేసిన అర్జున్ ముండా కాంగ్రెస్‌అభ్యర్థి కాళీ చరణ్‌ముండా చేతిలో ఓటమి చవిచూసారు. 56 ఏళ్ల ప్రముఖ గిరిజన నాయకుడు బిజెపికి అవసరమని భావిస్తోంది. జార్ఖండ్ మాజీ సీఎంగా కూడా ఆయనకు అపారమైన అనుభవం ఉంది.ముండా వంటి వారిని రాజ్యసభకు పంపిస్తే మరింత శక్తివంతం అవుతుందని భావిస్తున్నారు. దీనికితోడు ముండా కూడా బిజెపితో సుదీర్ఘ అనుబంధం కలిగి ఉన్నారు. అయన అభ్యర్థిత్వం దాదాపు ఖరారయినట్లేనని చెపుతున్నారు. అదేవిధంగా సిపిఐఎంఎల్ అభ్యర్థి సుదామా ప్రసాద్‌చేతిలో బీహార్‌లోని ఆర్రాస్థానంనుంచి పోటీచేసిన ఆర్కేసింగ్ ఓటమి చవిచూసారు. ఇంధనం, సాంప్రదాయేతర ఇంధనవనరుల సహాయ మంత్రిగాపనిచేసారు. రాజకీయంగానే కాకుండా ఆయనకు పాలనాపరంగా అపారమైన అనుభవం ఉంది. 71 ఏళ్ల ఆర్కేసింగ్ సేవలు విద్యుత్‌రంగానికి సుపరిపాలనకు అవసరమని భావిస్తున్న బిజెపి ఆయన్ను కూడా ఎగువసభకు పంపించాలనినిర్ణయించింది. ఇలాంటినేతలను రాజ్యసభకు పంపించడం ద్వారా బిజెపి వారి ప్రతిభను వినియోగించుకోవాలనిచూస్తోంది. సాంప్రదాయేతర ఇంధనవనరులరంగంలోను, విద్యుత్‌రంగంలోను ఆర్కేసింగ్‌కు మంచి అనుభవం ఉంది. దీనికితోడు అధికారిగా పనిచేసిన పాలనానుభవం కూడా మెండుగా ఉండటంతో అటు స్మృతి ఇరాని, అర్జున్‌ముండాలతో పాటు ఆర్కేసింగ్‌ను కూడా రాజ్యసభకు పంపించాలని బిజెపి హైకమాండ్ భావిస్తోంది.



## అరుణాచల్‌లో మాజీ సిఎం సతీమణి రాష్ట్రంలోనే తొలి మహిళా మంత్రి!

**ఇటానగర్, జూన్ 13:** అరుణాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రిగా పెమా ఖండూ వరుసగా మూడోసారి బాధ్యతలు స్వీకరించారు. ఆయనతో పాటు 11 మంది ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. దోర్జీ ఖండూ స్టేట్ కన్వెన్షన్ సెంటర్‌లో ఈ వేడుకను నిర్వహించారు. ఈసారి ఆ రాష్ట్ర చరిత్రలో ఒక మహిళ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఆమె దొసాంగ్లు పుల్. ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో హాయులియాంగ్ నియోజకవర్గం నుంచి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మాజీ ముఖ్యమంత్రి కలిఖో పుల్ సతీమణి అయినా ఆమెను మద్దతుదారులు ఐరన్‌లేడీ అని పిలుస్తుంటారు. భర్త మరణానంతరం ఆయన ప్రాతినిథ్యం వహించిన ఆ స్థానంలో 2016 నుంచి ఎన్నికవుతున్నారు. అయితే ప్రస్తుత క్యాబినెట్‌లో ఆమెకు ఏ శాఖ అప్పగిస్తాలో తెలియాల్సి ఉంది. మాజీ సిఎం దోర్జీ ఖండూ కుమారుడు పెమా ఖండూ. పెమా 2000లో కాంగ్రెస్‌లో చేరారు. తండ్రి మరణం తర్వాత రాజకీయాల్లో పెమా వేగంగా ఎదిగారు. నబమ్ తుకి ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారు. 2016లో అరుణాచల్‌లో రాజ్యాంగ సంక్షోభం తలెత్తింది. రాష్ట్రపతి పాలనను ఎత్తివేశాక బిజెపి మద్దతుతో ఏర్పాటైన కలిఖో పుల్ సర్కార్‌లో పెమా మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. తర్వాత పిపిఎలో చేరిన ఆయన ఆ వెంటనే తన మద్దతుదారులతోకలిసి బిజెపిలో చేరారు. తాజా ఎన్నికల్లో 60 స్థానాలకు 46 సీట్లను గెలుచుకుని వరుసగా మూడోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి బిజెపి అగ్రనేతలు అమిత్‌షా, జెపి నడ్డా, కిరణ్ రిజిజు వంటి వారు హాజరయ్యారు.

# మెట్లపైనే కాలిపోయిన మృతదేహాలు..



### కువైట్ అగ్నిప్రమాదంలో భయానక దృశ్యాలు

**న్యూఢిల్లీ, జూన్ 13:** కువైట్‌లోని మంగాఫ్‌లో ఉన్న భవనంలో జరిగిన ఘోర అగ్నిప్రమాద ఘటన మృతుల్లో 42 మంది భారతీయులు ఉన్నారు. వారి మృతదేహాలు గుర్తుపట్టలేని విధంగా కాలిపోయాయి. దాంతో వాటి గుర్తింపు కోసం డిఎన్ఎ పరీక్షలు నిర్వహిస్తున్నారని కేంద్ర మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ వెల్లడించారు. మృతులను గుర్తించిన వెంటనే వారి బంధువులకు సమాచారం అందిస్తాం. మన వాయుసేన విమానం ఆ మృతదేహాలను స్వదేశానికి తీసుకు వస్తుంది అని తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి మరికొన్ని విషయాలు వెలుగులోకి వచ్చాయి. మెట్లపై కాలిపోయిన మృతదేహాలు కనిపించాయని స్థానిక మీడియా వెల్లడించింది. కొందరుప్రాణాలు కాపాడుకునేందుకు కిటికీలో నుంచి దూకి గాయపడ్డారని పేర్కొంది. తలుపుకు తాళం వేసి ఉండటంతో భవనంపై భాగానికి వెళ్లలేకపోయినట్లు పేర్కొంది.

ఈ ఘటనపై విదేశాంగ మంత్రి జైశంకర్ కువైట్ ప్రభుత్వంతో మాట్లాడారు. అగ్నిప్రమాద మృతులను సాధ్యమైనంత త్వరగా వెనక్కి పంపేలా చూడాలని కోరారు. అలాగే గాయపడిన వారికి వైద్యసహాయం అందుతోందని చెప్పారు. మంగాఫ్‌లో ఉన్న అల్ మంగాఫ్ అనే ఆరు అంతస్తుల భవనాన్ని ఎన్‌బిటిసి అనే కంపెనీ అద్దెకు తీసుకుంది. అందులో 195 మంది కార్మికులు నివసిస్తున్నారు. వారు నిద్రిస్తున్న సమయంలో వంట గదిలో చెలరేగిన మంటలు క్షణాల్లో భవనం మొత్తం వ్యాపించడంతో భారీగా ప్రాణనష్టం సంభవించింది. ఈ ప్రమాదంలో ఇప్పటి వరకు 49 మంది ప్రాణాలు విడిచారు. ఈ ఘటన నేపథ్యంలో విదేశాల్లో నివసిస్తోన్న భారతీయుల రక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని కాంగ్రెస్ కోరింది. పని ప్రదేశాల్లో మెరుగైన వసతులు కల్పించేలా బిల్లుతీసుకురావాలని డిమాండ్ చేసింది. ఈ ప్రమాదంపై కువైట్ మంత్రి మాట్లాడుతూ కంపెనీ, భవన యజమానుల అత్యాశ వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని విమర్శించారు. ఆ భవనాన్ని ఎన్‌బిటిసి సంస్థ అద్దెకు తీసుకుంది. వారికి కనీస సౌకర్యాలు కల్పించకుండానే అక్కడ కార్మికులను ఉంచింది. ఫలితంగా 49 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో 21 మంది కేరళ, అయిదుగురు తమిళనాడుకు చెందిన వారుగా గుర్తించారు.

## బంగ్లా ఎంపి హత్య కేసులో కీలక వివరాలు వెల్లడి



**కోల్‌కతా, జూన్ 13:** వ్యక్తిగత పర్యటన నిమిత్తం కోల్‌కతాకు వచ్చి ప్రాణాలు కోల్పోయిన బంగ్లాదేశ్ ఎంపి అన్వరుల్ అజిమ్ అనార్ హత్య కేసులో మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చాయి. అతడు అపార్ట్‌మెంట్‌లోకి ప్రవేశించిన ఇద్దరు వ్యక్తులు అతని ముఖానికి దిండు అదిమి ఊపిరి ఆడకుండా చేసి హత్య చేసినట్లు తేలింది. ఇటీవల నేపాల్‌లో అరెస్టయిన మహమ్మద్ సియామ్ హుస్సేన్ పోలీసులకు పలు వివరాలు వెల్లడించాడు. హత్య అనంతరం అనార్‌కు చెందిన కొన్ని శరీరభాగాలను చిన్న చిన్న ప్లాస్టిక్ కవర్లలో పెట్టి న్యూటౌన్, బాగ్‌జోలా ప్రాంతంలోని కాలువలో పడేశారు. మరికొన్ని భాగాలను ఓ సూట్‌కేసులో ఉంచి దానిని బంగ్లాదేశ్ సరిహద్దుల్లోని బంగాన్ అనే ప్రాంతంలో వదిలేసి వచ్చారు. ఈ హత్యకు కుట్రదారుడిగా భావిస్తున్న అక్తరుజమాన్ స్నేహితురాలు కూడా తనతోపాటు అనార్‌ను హత్య చేసిందని హుస్సేన్ పోలీసులకు వెల్లడించాడు.

వ్యక్తిగత పర్యటన నిమిత్తం భారత్‌కు వచ్చిన బంగ్లాదేశ్ ఎంపి హత్యకు గురికావడాన్ని పశ్చిమబెంగాల్ సిఐడి సీరియస్‌గా తీసుకుని దర్యాప్తు చేపట్టారు. ఇప్పటికే ఈ కేసులో అయిదుగురిని అరెస్టు చేశారు. వీరిలో ముగ్గురుని ఢాకా నుంచి అదుపులోకి తీసుకున్నారు. ఈ నెల 9వ తేదీన నిందితుల నుంచి సేకరించిన సమాచారం మేరకు దక్షిణ 24 పరగణాల జిల్లాలో ఓ నది ఒడ్డున మనిషి ఎముకలను సేకరించింది. దీంతోపాటు అపార్ట్‌మెంట్ సెప్టిక్ ట్యాంక్ నుంచి కొన్ని కిలోల మానవ మాంసాన్ని వెలికితీసింది. ఆ మాంసం మనిషిదిగా తేలడంతో డిఎన్ఎ పరీక్షలకు పంపనున్నారు. గత నెల 12న చికిత్స కోసం కోల్‌కతాకు వచ్చిన బంగ్లా ఎంపి అన్వర్ గోపాల్ అనే వ్యక్తి ఇంట్లో బసచేశాడు. మర్నాడు చికిత్స నిమిత్తం వైద్యశాలకని బయలుదేరి వెళ్లాడు. అతడు తిరిగి రాకపోవడంతో 18న బిస్వాస్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

అదృశ్యం కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు. అమెరికాలో ఉండే అక్తరుజమాన్ అద్దెకు తీసుకున్న కోల్‌కతా టౌన్‌హాల్ ప్రాంతంలోని ఓ అపార్ట్‌మెంట్‌లోకి ఇద్దరు పురుషులు, ఒక మహిళతో కలిసి వెళ్లిన అన్వర్ తిరిగి వెనక్కి రాలేదు. ఈ క్రమంలో పోలీసులు ఆ అపార్ట్‌మెంట్‌కు చేరుకోగా అక్కడ వారికి రక్తపు మరకలు కనిపించాయి. ఫోరెన్సిక్ బృందాల సాయంతో మరిన్ని ఆధారాలు సేకరించారు. ఆ మహిళ అక్తరు జమాన్‌కు తెలిసిన వ్యక్తేనని ఆమె సాయంతోనే వలపు వల విసిరి పక్కా పథకం ప్రకారం ఎంపిని స్నేహితుడే దారుణంగా హత్య చేయించినట్లు పోలీసులు ఓ నిర్ధారణకు వచ్చారు.

# మంగోలియాను పీడిస్తున్న ‘జడ్’

### అతిశీతల వాతావరణం కారణంగా 71 లక్షల పశువులు మృతి!

**హనోయ్, జూన్ 13:** ప్రకృతి వైపరీత్యమైన జడ్ కారణంగా మంగోలియా సతమతవుతోంది. తీవ్ర అనావృష్టి తర్వాత అతిశీతల చలికాలం వస్తే దాన్ని మంగోలియాలో జడ్ అంటారు. అటువంటి వాతావరణ వైపరీత్యంలో పచ్చగడ్డి కూడా మొలవక పశువులు పెద్ద సంఖ్యలో చనిపోతాయి. ప్రస్తుతం మంగోలియాలో జరుగుతున్నది అదే. జడ్ వల్ల ఈ యేడాది ఒక్క ఫిబ్రవరిలోనే 21 లక్షల పశువులు, గొర్రెలు, మేకలు చనిపోగా మే నెల కల్లా ఆ సంఖ్య 71 లక్షలకు చేరింది. వాటిలో 80 శాతాన్ని 56 లక్షల జీవాలను పాతిపెట్టారు. లేదంటే అంటువ్యాధులు ప్రబలుతాయి. దేశంలో జడ్ వల్ల మున్ముందు మొత్తం కోటీ 49 లక్షల జీవాలు చనిపోవచ్చునని, ఇది మంగోలియా పశు సంపదలో 24 శాతానికి సమానమని ఉప ప్రధాని ఎస్.అమార్ సైఖాన్ చెప్పారు. మంగోలియా జనాభా 33 లక్షలైతే వారికి 6.5 కోట్ల



పశువులు, యాక్‌లు, గొర్రెలు, మేకలు, గుర్రాలు ఉన్నాయి. వీటిని జాతీయ సంపదగా ఆ దేశ రాజ్యాంగం ప్రకటించింది.

మంగోలియా ఎగుమతుల్లో గనుల నుంచి తవ్వి తీసిన ఖనిజాల తర్వాత మాంసం, ఇతర జంతు ఉత్పత్తులతే రెండో స్థానం. వ్యవసాయంలో 80 శాతం వాటా పశుపాలన, మేకలు, గొర్రెల పెంపకానిదే. దీనివల్ల మంగోలియా జిడిపిలో 11 శాతం లభిస్తోంది. కానీ, ఇప్పుడు జడ్ వల్ల మంగోలియా ఆర్థిక అస్థిరతకు లోనవుతోంది. ప్రధాన వృత్తి అయిన పశుపాలన దెబ్బతినడంతో ప్రజలు దేశ రాజధాని ఉలాన్ బటోర్‌కు, ఇతర పట్టణాలకు వలస పోతున్నారు. కానీ, అక్కడ వారందరికీ సరిపడా పనులు లేవు. గతంలో దశాబ్దానికి ఒకసారి వచ్చిన జడ్ ఇప్పుడు వాతావరణ మార్పుల వల్ల మరింత తరచుగా వచ్చిపడుతోంది.

ప్రస్తుత జడ్ గడచిన పదేళ్లలో ఆరోది. మహా తీవ్రమైనది. జనానికి తీవ్ర ఆహార ఎదురవుతోంది. మంగోలియాను ఆదుకోవడానికి 60 లక్షల డాలర్ల విరాళాలను సేకరించాలని అంతర్జాతీయ సంస్థలు తలపెట్టినా మార్చి మధ్య నాటికి అందులో 20 శాతాన్ని కూడా సేకరించలేకపోయాయి. ఉక్రెయిన్, గాజా యుద్ధాలపై ప్రపంచ దేశాల దృష్టి కేంద్రీకృతం కావడమే ఇందుకు కారణం.

## నిబంధనలను ఉల్లంఘించిన 7 స్కూలు బస్సులపై కేసులు నమోదు 1 బస్సు సీజు

మాధవధార, జూన్13, ప్రభాతవార్త



నేడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి స్కూలు, కాలేజీ బస్సులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి వివిధ రకాల నిబంధనలను ఉల్లంఘించిన 7బస్సులపై కేసులు నమోదు చేసి 1 బస్సును సీజు చేయడం జరిగిందని ఉప రవాణా కమిషనర్ రాజారత్నం తెలిపారు. ఈ తనిఖీలలో మోటారు వాహన తనిఖీ అధికార్లు కె.ప్రవీణ్ కుమార్, ఏ.ఎస్.గణేష్ రెడ్డి, హరి ప్రసాద్, మాధవి, సుమన్ కుమార్, శిరీష దేవి, లలిత, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు.

## గంజాయి కేసులో ఇద్దరు నిందితులకు 10 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

అనకాపల్లి, జూన్ 13, ప్రభాతవార్త

గంజాయి కేసులో ఇద్దరు ముద్దాయిలకు పది సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.1 లక్ష జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ కేవీ మురళీకృష్ణ తెలిపారు. జరిమానా కట్టని పక్షంలో మరో ఏడాది సాధారణ జైలుశిక్షను చోడవరం తొమ్మిదొవ అదనపు జిల్లా జడ్జికోర్టు తీర్పు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలు ఆయన తెలిపారు. చీడికాడ పోలీస్ స్టేషన్‌లో 03.10.2015న నమోదైన కేసులో గురువారం తీర్పును వెల్లడించిందని జిల్లా ఎస్పీ తెలిపారు. 03.10.2015న ఉదయం 9గం.ల సమయంలో బైలపూడి గ్రామం, కస్తూరిబా స్కూల్ తారురోడ్డు వద్ద గంజాయిని తరలిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు బైలపూడి గ్రామం, కస్తూరిబా స్కూల్ తారురోడ్డు వద్దకు ఎస్సై తన సిబ్బందితో అక్కడికి చేరుకోగా పై ఇద్దరు నిందితులు రెండు గోనె సంచులతో గంజాయి అక్రమ రవాణా చేయుటకు వాహనం కోసం ఎదురు చూస్తుండగా, పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించగా, ఎస్సై, సిబ్బంది అదుపులోనికి తీసుకున్నారని నిందితులు వద్ద ఉన్న రెండు గోనె సంచులు తనిఖీ చేయగా గంజాయిని అక్రమ రవాణాకు పాల్పడుతున్న వీరిని అరెస్టు చేసి, వారి వద్ద నుండి రూ.64వేల విలువ చేసే 32 కేజీల గంజాయిని మధ్యవర్తుల సమక్షంలో స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. ఈ కేసును అప్పటి ఎస్సై ఎ.కోటేశ్వరరావు దర్యాప్తు పూర్తి చేసి నిందితులను అరెస్ట్ చేసి, న్యాయస్థానంలో అభియోగపత్రం దాఖలు చేశారన్నారు. ఈ కేసును జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఆధ్వర్యంలో విచారణ జరపడం అయినది. తదుపరి విచారణ పూర్తయిన తర్వాత తొమ్మిదొవ అదనపు జిల్లా జడ్జికోర్టు న్యాయమూర్తి కె.రత్నకుమార్ ముద్దాయిలకు 10సం.లు కఠిన కారాగార శిక్ష, లక్ష జరిమానా విధించారని, జరిమానా కట్టని పక్షంలో మరో 1సం. సాధారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ తెలిపారు. కేసులో అడిషనల్ పి.పి యూ.వెంకటరావు వారి వాదనలు సమర్థిస్తూ తొమ్మిదవ అదనపు జిల్లా జడ్జికోర్టు, చోడవరం ఈ తీర్పును వెల్లడించారని తెలిపారు. దర్యాప్తు అధికారి ఎస్సై ఎ.కోటేశ్వరరావు, వాదనలు వినిపించిన అడిషనల్ పి.పి యూ.వెంకటరావు, చీడికాడ పీఎస్ పోలీసులు, కోర్టు మానిటరింగ్ సెల్ సిబ్బంది సాక్షులను సకాలంలో కోర్టులో హాజరు పరిచి, నిందితులకు శిక్ష పడే విధంగా దర్యాప్తు నిర్వహించిన అధికారులను ఆయన అభినందించారు.

## మద్ది గ్రామంలో రెండు మంచినీటి బోరులు

### ప్రారంభించిన ఎంపీపీ రాంబాబు

భీమునిపట్నం, జూన్ 13, ప్రభాతవార్త



మద్ది గ్రామంలో గ్రామ పంచాయితీ నిధులతో రెండు బోరులను లక్ష అరవై వేల రూపాయలు ఖర్చుతో నూతనంగా ఏర్పాటు చేశారు. ఇందులో ఒక బోరు బొడ్డువారి ఇళ్ల దగ్గర, ఇంకో బోరు కన్నయ్య కల్లాల వద్ద ఏర్పాటు చేశారు. ఈ రెండు బోరులను పద్మనాభం ఎంపీపీ రాంబాబు చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ రెండు బోరులు వేయడం వలన పరిసర ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలకు ఎంతో అందుబాటులో ఉంటుందని మంచినీటి సమస్య పరిష్కారమైందని స్థానిక సర్పంచుకు ఎంపీపీకు స్థానికులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మనాభం ఎంపీపీ కే.రాంబాబు స్థానిక సర్పంచ్ బి.సన్యాసమ్మ సత్యనారాయణ కంటుబోతు నారాయణరావు బుగత ప్రకాష్ బొడ్డు శ్రీను బుగత ఎర్నాయుడు నాయకులు కార్యకర్తలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నేడు పద్మనాభం మండలంలోని పలు గ్రామపంచాయితీలకు విద్యుత్ అంతరాయం

భీమునిపట్నం, జూన్ 13, ప్రభాతవార్త

ఈ నెల 14న శుక్రవారం ఉదయం 8గం. నుండి మధ్యాహ్నం 2గం.ల వరకు 33/11కెవి సబ్‌స్టేషన్ బోనికి సంబంధించిన 11కేవీ పాండ్రంగి, 11కెవి సోమయలస ఫీడర్ నిర్వహణ, లైన్ మరమ్మత్తుల, చెట్ల నరికివేత పనిని చేపట్టాలని ప్రతిపాదించుటచే పద్మనాభం మండలంలోని పాండ్రంగి, సోమయలస, మునివాని పాలెం, మొదలైన ప్రాంతాలకు విద్యుత్ అంతరాయం కలుగునని పోలాకి శ్రీనివాసరావు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఆపరేషన్ జోన్-3 విశాఖపట్నం తెలిపారు.

## ఆదివాసీలను కించపరిచే వాఖ్యలు చేసిన గిరిజనేతరుడిపై కేసు నమోదు చేయాలని డిమాండ్

డుంబ్రిగుడ రూరల్, జూన్ 13, ప్రభాతవార్త




ఆదివాసీలను కించపరిచే వాఖ్యలు చేసిన గిరిజనేతరుడు నాగభూషణం పై ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చెయ్యాలని గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టి.సూర్యనారాయణ డిమాండ్ చేశారు. స్థానిక డుంబ్రిగుడ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు వల్ల అరకు, పాడేరు నియోజకవర్గంలో అభివృద్ధి జరగలేదని కించపరుస్తూ హేళనగా మాట్లాడిన గిరినేతరుడుపై కేసు నమోదు చెయ్యాలని గిరిజన ప్రాంతాల్లో గిరిజనేతరులు కొంతమంది గిరిజనులను బినామీలుగా లోబర్చి గిరిజన ప్రాంతాల్లో ఉన్న ఆదివాసీ హక్కులు చట్టాలు సవరణ చేయాలని కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైన గిరిజన ప్రాంతాల్లో ఆదివాసీ సమాజం కోసం పాటుపడే గిరిజన ఉద్యోగ ఉపాధ్యాయ మేధావులు, ప్రజాప్రతినిధులు, సంఘాలు తీవ్రంగా ఖండించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల కార్యదర్శి పి.సత్య నారాయణ, పి.మోహన్ దాస్, కె.రామకృష్ణ, కె.రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు 150 రోజులు పనిదినాలు కల్పించాలి..

### కొత్త జాబ్ కార్డులు మంజూరు చేయాలి: సిపిఐ


ఎటపాక, జూన్ 14, ప్రభాతవార్త



ఉపాధి కూలీలకు కుటుంబానికి 150 రోజులు పనిదినాలు కల్పించాలనీ సీపీఐ జిల్లాసహాయ కార్యదర్శి కందుకూరి స్వర్ణ డిమాండ్ చేశారు. గురువారం ఎటపాక మండలంలోని గన్నవరం ఉపాధి పని ప్రదేశంలో పర్యటించారు. కూలీలతో ముచ్చటించి మాట్లాడారు. కుటుంబానికి ఏడాదికి 100 రోజులు పనిదినాలు కల్పించడంతో కుటుంబంలో నలుగురు వెళితే నెల రోజుల్లోనే పనిదినాలు పూర్తి అవుతున్నాయని పేర్కొన్నారు. ఈ మండలాలు కరువు మండలాలుగా ప్రకటించి 150 రోజులు పని కల్పిస్తామని చెప్పారు. కానీ ఇప్పుడు ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు ఇచ్చిన గ్రామాల వారికి మాత్రమే 150 రోజుల పనిఆని మిగతా చోట్ల 100 రోజుల పని మాత్రమే కల్పిస్తున్నారని. మిగతా ప్రాంతాల వారికీ కూడా 150 రోజులూ పని దినాలు కలపాలన్నారు. దీంతో జాబ్ కార్డ్ కీ కేటాయించిన పని దినాలు లేకపోవడంతో వారు ఉపాధి కోల్పోతున్నా రని, గత ఏడాది గోదావరి వరదలు, పంటలు వైరస్ సోకి చేలు దెబ్బ తిని నష్ట పోయాయని, దీంతో రైతు వ్యవసాయం చేయడానికి ముందుకు రావడం లేదని, రైతు పని లేకపోవడంతో పనులు లేక ఇంటి వద్దనే ఉండవల్సి వస్తుందన్నారు. పని దినాలు ఎక్కువ రోజులు కల్పిస్తే కూలీలకు మేలు జరుగుతుందన్నారు. అందువల్ల పోలవరం బ్యాక్ వాటర్ వలన పంటలు వేయలేని, అదును దాటి వేసినా పంటలు పండక పనులు లేని ఈ పరిస్థితిలో ఈ నాలుగు మండలాల వారందరికీ తక్షణమే పని దినాలు 150 రోజులకు పెంచాలని అంతే కాకుండా నూతనంగా వివాహమైన వారికి రేషన్ కార్డుతో సంబంధం లేకుండా జాబ్ కార్డులు ఇవ్వాలని కోరారు. కూలీలకు పనిముట్లు అందజేయాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గద్దం భద్రమ్మ, ఎంపిటిసి కంటే రాజు, మాజీ ఎంపిటిసి ముత్తయ్య, గద్దం వెంకటేష్ పాల్గొన్నారు.

## బాల కార్మికులను గుర్తించి కేసు నమోదు

పాడేరు, జూన్13, ప్రభాతవార్త



బాల కార్మికుల నిర్మూలన మాసోత్సవము పురస్కరించుకొని అల్లూరి సీతా రామరాజు జిల్లా హుకుంపేటలో బాల కార్మికుల స్పెషల్ డ్రైవ్ గురువారం నిర్వహించారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా 14 సంవత్సరాల లోపు ఉన్న ఇద్దరు బాల కార్మికులను గుర్తించి దుకాణ యజమానులపై కేసు నమోదు చేశామని అల్లూరి సీతారామరాజు జిల్లా ఇన్‌ఛార్జ్ కార్మిక శాఖ అధికారిణి సుజాత తెలిపారు. ఈ తనిఖీలు చోడవరం సహాయ కార్మిక అధికారి పి.సూర్యనారాయణ, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని మూగజీవ మృతి



డుంబ్రిగుడ రూరల్, జూన్ 13, ప్రభాతవార్త

మండలంలోని అరకు పాడేరు జాతీయ రహదారి వద్ద బుధవారం రాత్రి గుర్తుతెలియని వాహనం మూగజీవి దూడను ఢీకోవడంతో ప్రమాదానికి గురైంది. దూడకు తీవ్ర దెబ్బలు కావడంతో స్థానికులు మూగ జీవికి ప్రథమ చికిత్సను అందించారు. కాని అప్పటికే దూడ మృతువాత చెందింది.

## తల్లీ.. బిడ్డ క్షేమం

డుంబ్రిగుడ రూరల్ జూన్ 13 ప్రభాతవార్త



మండలంలోని కితలంకి పంచాయితీ కేంద్రంలో గిరిజన రైతు ఆవు పురిటి నొప్పులతో తీవ్ర ఇబ్బందులకు గురి కావడంతో ఆ యజమాని పశువు సంవర్ధక శాఖాధికారులకు సమాచారం అందించాడు. దీంతో హుటాహుటిన ఆ గ్రామంలో చేరుకున్న పశుసంవర్ధక సిబ్బంది పశువుకు వైద్య పరీక్షలు నిర్వహించి ప్రసవం చేయించారు. దీంతో తల్లి బిడ్డ ఆరోగ్యంతో క్షేమంగా ఉన్నట్లు పశుసంవర్ధక శాఖ సిబ్బంది చిట్టిబాబు గురువారం తెలిపారు.

## హ్యాండ్స్ ఆన్ ట్రైనింగ్ కార్యక్రమం

పీఎం పాలెం, జూన్ 13, ప్రభాతవార్త



విశాఖపట్నంలో గల ఆంధ్రా మెడికల్ కాలేజీ నందు కాంప్రహేన్సివ్ కాన్సర్ శిక్షణలో భాగంగా హ్యాండ్స్ ఆన్ ట్రైనింగ్ కార్యక్రమం జిల్లాలో గల ప్రైమరీ హెల్త్ ప్రొవైడర్స్ (మెడికల్ అధికారులు, ఎంఎల్‌హెచ్‌పిఎస్, ఎఎన్ఎంఎస్)కు డా.నిర్మలగౌరి, రాష్ట్ర సంయుక్త అధికారి, డా.పి.జగదీశ్వరరావు, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి వారు, డా.ఎన్. సమత, జిల్లా ఆర్‌బిఎస్‌కె, ఎన్‌సిడి సమన్వయకర్త, ఇతర ప్రోగ్రాం అధికారుల సమక్షంలో ఈరోజు నుండి ఒక నెలరోజుల వరకు 3 బ్యాచ్‌లుగా ఏర్పాటు చేసి ఒక్కో బ్యాచ్‌కు 40 మంది చొప్పున శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. డా.పి.జగదీశ్వర మాట్లాడుతూ ఈ శిక్షణ ఉద్దేశ్యం మారుమూల ప్రాంతాలనుండి కూడా (ఆరోగ్య ఉపకేంద్రముల నుండి కూడా) కాన్సర్ రోగులను గుర్తించి వారికి ట్రీట్‌మెంట్ ఇస్తూ కాన్సర్ రాకుండా ముందుగా గుర్తించడం ఎలా అనే దాని గురించి తెలిపారు. కనుక శిక్షణ పొందిన వారంతా తమ తమ ప్రాంతాలలో కాన్సర్ వ్యాధి రాకుండా అవగాహన కల్పించాలని, వైద్యులకు, ఎంఎల్‌హెచ్‌పిఎస్, ఎఎన్ఎంఎస్‌కు తెలిపారు. తదుపరి డా.నిర్మల గౌరీ వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల కాన్సర్ రోగులను గుర్తించుట, కాన్సర్ రాకుండా గ్రామాలలో ఆరోగ్య సిబ్బంది అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, ఒకవేళ కాన్సర్ కేసులు గుర్తిస్తే వైద్యులు, ప్రభుత్వ కాన్సర్ ఆసుపత్రికి ట్రీట్‌మెంట్ కొరకు పంపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డా.సుష్మ, ఆంకాలజీ నోడల్ ఆఫీసర్, అన్ని సామజిక ఆరోగ్య కేంద్రాలలో ఉన్నటువంటి గైనకాలజిస్ట్, డెంటల్ డాక్టర్స్, శిక్షణ పొందుతున్న డాక్టర్స్, ఎంఎల్‌హెచ్ పిఎస్, ఎఎన్ఎంఎస్, కార్యాలయ ఆరోగ్య సిబ్బంది నాగభూషణం, ఎంపిహెచ్ఈఓ పాల్గొన్నారు.

## ఆరేళ్ల పాప అత్యాచారంపై కలెక్టర్ స్పందన ఎక్కడ...?



పాడేరు,జూన్13,ప్రభాతవార్త

అల్లూరి జిల్లా పాడేరు మండల కేంద్రంలో జూన్ 9 నుండి 11 తేదీలలో శ్రీ శ్రీ మోదకొండమ్మ అమ్మవారి జాతర ఉత్సవాలు జరగడం మనకందరికీ తెలుసు అని అయితే ఓ కుటుంబానికి మాత్రం చేదు అనుభవం ఎదురయిందని గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యుడు ప్రభు ఓ ప్రకటనలో ఆవేదనను వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు నిద్రిస్తుండగా ఆరేళ్ల పాపను దుండగులు ఎత్తుకెళ్లి అత్యాచారం చేశారని పాప విన్నవించుకోవడంతో హుటాహుటిన హాస్పిటల్ తరలించి, మెరుగైన వైద్యం కోసం కేజీహెచ్ తరలించాలని వార్తలు వినిపిస్తున్న కనీసం జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత స్పందించకపోవడం చాలా చాలా దారుణమని మండిపడ్డారు. గిరిజన ప్రాంతంలో గిరిజనులతో అధికారులు తప్పకుండా మమేకం కావాలని, లేని పక్షాన తమపై గిరిజనులు ఆ గౌరవాన్ని కోల్పోతారని చెప్పడం జరిగిందని ప్రభు చెప్పారు. మోదకొండమ్మ ఉత్సవాలు బాగా జరిగాయని, మనమందరం కలిసి సమిష్టంగా జయప్రదం చేసామని అందరికీ కృతజ్ఞతలు చెప్పిన కలెక్టర్‌కు కనీసం ఆరేళ్ల పాప గుర్తుకు రాకపోవడం పెద్ద చర్చగా మారిందన్నారు. మూడు రోజుల ఉత్సవాలకు పోలీసుల బందోబస్తుకు దాదాపుగా 800 మందిని కేటాయించారని, వారు ఎక్కడ ఉన్నారని వారిపై ప్రభు విమర్శలు గురి చేశారు. ఆ పాపమే నిన్న ఘాట్ రోడ్లో రోడ్డు ప్రమాదానికి గురి అయిందని ఆయన చెప్పారు. ఇప్పటికైనా కనీసం ఆ దుండగులపై చట్టపైన చర్యలు తీసుకుని వారిని శిక్షించాలని చెప్పడం జరిగిందన్నారు. ఆ పాపకు మెరుగైన వైద్యం అందించి ప్రభుత్వమే ఆ కుటుంబానికి సహాయం అందించాలని ప్రభు డిమాండ్ చేశారు. ఇకపై ఇటువంటి చర్యలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటారని కోరడమైనది అన్నారు.

## చెరువులో పడి అక్కా, చెల్లెలు మృతి

### పరామర్శించిన ఎమ్మెల్యే శిరీష -చిన్నారుల తల్లిదండ్రులకు ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే

రంపచోడవరం, జూన్ 13, ప్రభాతవార్త

అడ్డతీగల మండలం సోమన్నపాలెం గ్రామంలో గురువారం ఉదయం కాలకృత్యాలకు వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి అక్కాచెల్లెళ్లు మృతి చెందారు. మృతులు కావ్యశ్రీ(13) సాహితీ(10)గా పోలీసులు గుర్తించారు. విషయం తెలుసుకున్న వెంటనే రంపచోడవరం ఎమ్మెల్యే శిరీష దేవి, ఆమె భర్త విజయ భాస్కర్‌లు మృతుల తల్లిదండ్రులను పరామర్శించారు. చిన్నారుల తల్లిదండ్రులను ఓదార్చారు. వారికి ఎమ్మెల్యే శిరీష ఆర్థిక సాయం అందించారు.

## మాట నిలబెట్టుకున్న ఎన్డిఏ ప్రభుత్వం

### మెగా డిఎస్సిపై మొదటి సంతకం పెట్టడంపై హర్షం

### -బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండబాబు

పాడేరు, జూన్13, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే డిఎస్సి పై మొదటి సంతకం చేస్తామన్నా హామీనీ నెరవేరుస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మెగా డిఎస్సీపై మొదటి సంతకం చెయ్యటంపై హర్షం వ్యక్తం చేస్తున్నామని బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండబాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏపీలో ఉద్యోగాల వెల్లువ మొదలైందన్నారు. నిరుద్యోగుల ఐదేళ్ళ కష్టాలు తీరేలా ఏకంగా 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వటంతో నిరుద్యోగ యువత ఆనందం వ్యక్తం చేస్తున్నారనీ అన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో ఐదేళ్ల పాటు జాబ్ క్యాలెండర్ కోసం ఎదురు చూసి చూసి విసుగు చెంది, 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డిఏ కూటమికి నిరుద్యోగ యువత, రాష్ట్ర ప్రజలు పట్టం కట్టారని అన్నారు. రాష్ట్ర నిరుద్యోగ యువత ఆకాంక్షల మేరకు నూతన రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని ఉద్యోగాల భర్తీకి సిద్ధంగా ఉందని అన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వనికి ఎన్డిఏ ప్రభుత్వానికి స్పష్టమైన తేడ కనిపించిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ యువ నాయకులు ఎన్.శివకృష్ణ, ఎన్.భానుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి వనరులు సద్వినియోగంపై అవగాహన

### ఉద్ధండపురం హెచ్.ఎం.డి.సత్యారావు

నక్కపల్లి, జూన్ 13, ప్రభాతవార్త



నీటిని పొదుపుచేసి వృధా కాకుండా ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలో గురువారం ఉద్ధండపురం హైస్కూలులో హెచ్ఎం. డి.సత్యారావు ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు చేపట్టారు. పాఠశాలలో ఎకో క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముందుగా ఈనెల 13 నుండి వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. దీనిలో భాగంగా సేవ్ వాటర్ ఎనర్జీ యాక్టివిటీస్ విద్యార్థులలో నిర్వహించి ర్యాలీ, అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. హెచ్.ఎం.సత్యారావు మాట్లాడుతూ మనం నిత్య జీవనంలో నీరు వృధాకాకుండా ప్రతీ నీటిబొట్టు ఒడిసి పట్టాలని నీటి ప్రాధాన్యత ప్రతీ ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు. ఇది ప్రతీఒక్కరు బాధ్యత అన్నారు. నీటి నిల్వలను వారంలో ఒకసారైనా శుభ్రపరచుకోవాలని అన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని విస్మరించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ వేలంశెట్టి శ్రీను సభ్యులు పాలూరి శ్రీనువాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆదివాసీ స్పెషల్ డిఎస్సీ నోటిఫికేషన్ జారీ చేయాలి

### ఏజెన్సీ ప్రాంతాల్లో నూరుశాతం రిజర్వేషన్ అమలుకు ఆర్డినెన్స్ జారీ చేయాలి -ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు జీఓ నెం.3 పునరుద్దరణకు చట్ట బద్ధత కల్పించాలి : ఆదివాసి గిరిజన సంఘం

అరకులోయ, జూన్ 13, ప్రభాతవార్త



ఆదివాసీ స్పెషల్ డిఎస్సీ నోటిఫికేషన్‌పై ముఖ్య మంత్రి ప్రకటన చేయాలని ఆదివాసి గిరిజన సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు గురువారం ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.బాలదేవ్, జిల్లా అధ్యక్షులు ధర్మన్న పడాల్, జిల్లా నాయకులు చినబాబు, సురేష్ కుమార్, కొండలరావులతో కలిసి మాట్లాడుతూ ముఖ్యమంత్రి బాధ్యతల స్వీకారం అనంతరం మెగా డిఎస్సీ ప్రకటనపై తొలి సంతకం చేస్తానని ఎన్నికలో హామీ ఇచ్చిన చంద్రబాబు నాయుడు, మెగా డిఎస్సీ ప్రకటనతో యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయన్నారు. మెగా డిఎస్సీ ప్రకటనలో పేర్కొన టీచర్ పోస్టుల వివరాలు 16,347 టీచర్ పోస్టుల భర్తీకి సంబంధించి మెగా డీఎస్సీ దస్త్రంపై సీఎం మొదటి సంతకం చేశారని, అయితే కేటగిరీల వారీగా పోస్టులు ఎస్‌జీటీ : 6,371, పీఈటీ : 132, స్కూల్ అసిస్టెంట్స్: 7725, టీజీటీ: 1781, పీజీటీ: 286, ప్రిన్సిపల్స్: 52 అని వివరించారు. జాతీయ విద్య హక్కు చట్టం ప్రకారం రాష్ట్రంలో సుమారు 50 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, గత ప్రభుత్వం పార్లమెంటు ప్రకటించిందని అన్నారు. అయినా నేడు 16349 ఖాళీలు భర్తీకి మొదటి చంద్రబాబు నాయుడు సంతకం చేశారన్నారు. మిగిలిన ఖాళీలు భర్తీకి కూడ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అయితే ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న ఆదివాసీ యువతకు మాత్రం తీవ్ర నష్టం జరిగేదిగా ఉందని, జీఓ నెం.3 రిజర్వేషన్‌కు చట్ట బద్ధత కల్పిస్తామని అరకులోయలో చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని, మెగా డిఎస్సీతో పాటు ఆదివాసీ స్పెషల్ డిఎస్సీ ప్రకటనపై కూడ ముఖ్యమంత్రి పరిశీలించాలని కోరారు. మెగా డిఎస్సీలో రూల్ అఫ్ రిజర్వేషన్ ఏజెన్సీ ప్రాంతాల్లో అమలు చేయడం, 5వ షెడ్యూల్ నిబంధనలకు విరుద్ధమన్నారు. నూరు శాతం రిజర్వేషన్ అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉండాలని కోరారు. గత జగన్ ప్రభుత్వం నిరుద్యోగులకు మోసం చేసిందని, ఆదివాసీలకు నూరుశాతం రిజర్వేషన్ పునరుద్దరణకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని, ఆదివాసీ యువత భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని తక్షణమే ఆదివాసీ స్పెషల్ డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయడం చేయాలని, ఆదివాసీ స్పెషల్ డిఎస్సీ నిర్వహణకు ఇబ్బంది లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేయాలనీ రాష్ట్ర ముఖ్యమంత్రిని వారు సందర్భంగా కోరారు.


## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం..

నక్కపల్లి, జూన్ 13, ప్రభాతవార్త

మండలంలోని ఉపమాక సబ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం విద్యుత్ సౌకర్యానికి కొంత అసౌకర్యం కలగనున్నదని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఏఈ కృష్ణ గురువారం ప్రకటనలో తెలిపారు. డిఈ రాజశేఖర్ సూచన మేరకు ఉపమాక పరిధిలో పలు మరమ్మత్తులు కారణంగా ఉదయం 5గం.ల నుంచి మధ్యాహ్నం 12గం.ల వరకు సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, ఇదే కాకుండా నక్కపల్లి నందు ఫీడర్ నుంచి ఆర్డీఎస్ పనుల నిమిత్తం ఈ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని చెప్పారు. వినియోగదారులు గమనించి ఉపమాకతోపాటు నక్కపల్లి చిన్నతీనార్ల, పెద్ద తీనార్ల, సిహెచ్ పురం, జానకయ్యపేట, కాగిత, నాయంపూడి, పెద్ద బోధిగలం, పెద్దదొడ్డిగళ్ళు, చందనాడ, బుచ్చిరాజుపేట, ఎన్.నరసాపురం, రాజయ్యపేట గ్రామాలు అన్ని విద్యుత్ సరఫరా సుమారు ఏడు గంటల పాటు ఉండదని ఇది గమనించి సహకరించాలని కోరారు.

## ప్రమాణ స్వీకారోత్సవాన్ని వీక్షించిన మండల స్థాయి అధికారులు..

నక్కపల్లి, జూన్ 13, ప్రభాతవార్త



ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడుతోపాటు మంత్రులు ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని మండల స్థాయిలో వివిధ విభాగాలకు చెందిన అధికారులు వీక్షించారు. ఎండిఓ వి.శ్రీనివాసరావు, తహశీల్దార్ శ్రీకాంత్‌తోపాటు మండల స్థాయి అధికారులు ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన టీవీలో చూశారు. వీరితోపాటు పెద్దతీనార్ల ఎంపీటీసీ మెరుగు నాగేశ్వరరావు, వివిధ విభాగాలకు చెందిన మండల స్థాయి అధికారులు నరేష్, నాగభూషణం, భాగ్యలక్ష్మి, సత్యనారాయణ, పంచాయితీ కార్యదర్శులు పీవీపీ రాజశేఖర్, మజ్జి శ్రీను, మూర్తి, జ్యోతి తదితరులు ఉన్నారు.

## దుర్గమ్మను దర్శించుకున్న మంత్రి వంగలపూడి అనిత..





నక్కపల్లి, జూన్ 13, ప్రభాతవార్త

రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన పాయకరావుపేట శాసనసభ్యురాలు వం గలపూడి అనిత గురువారం విజయవాడ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానికి వచ్చిన ఆమెకు ఆలయ అధికారులు స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి మేరకు అమ్మవారికి అనితమ్మ పట్టు వస్త్రాలు సమర్పించారు. కుటుంబ సమేతంగా దర్శించుకున్న ఆమెకు ఆలయ సంప్రదాయం ప్రకారం పురోహితులు అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి ఆశీర్వచనం ఇచ్చారు.

## ఆలయంలో పూజలు..


నక్కపల్లి, జూన్ 13, ప్రభాతవార్త



ఎన్డీఏ కూటమి అధికారంలో వచ్చిన సందర్భంగా నక్కపల్లి జనసేన కోసూరి నానిబాబు ఆధ్వర్యంలో స్థానిక నూకాలమ్మ ఆలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ముందుగా అమ్మవారికి కూటమి విజయంపై పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షుడు వెంకటేష్, బీజేపీ మండల అధ్యక్షులు కోసూరి శ్రీనివాస్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పోలినాటి నానాజీలు మాట్లాడుతూ ప్రజా సేవలో ప్రతి ఒక్కరు నిమగ్నం అవ్వాలని ఏ ఒక్కరికి ఏ కష్టం వచ్చినా యువకులు ముందుండి పని చేయాలని సహకారాన్ని అందించాలని పిలుపునిచ్చారు.

## అయ్యన్నను సత్కరించిన మంత్రి వంగలపూడి అనిత..

నక్కపల్లి, జూన్ 13, ప్రభాతవార్త



రాష్ట్ర మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, నర్సీపట్నం శాసన సభ్యులు చింతకాయల అయ్యన్న పాత్రుడు రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన పాయకరావుపేట శాసనసభ్యులు వంగలపూడి అనిత విజయవాడలోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా గురువారం ఉదయం కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన శభాష్ అనిత అంటూ కష్టపడ్డ ప్రతిఫలం దక్కింది. ప్రజలకు మంచి సేవలు అందించాలని దీవించారు. ఆమెతోపాటు అయ్యన్న కలిసిన వారిలో కుమారుడు నిఖిల్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడులు ఉన్నారు.



**రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వంగలపూడి అనితకు టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ జడ్పిటిసి కురుందాసు నూకరాజు విజయవాడలోని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన దృశ్యం (నక్కపల్లి-ప్రభాతవార్త)**



## డొమెస్టిక్ క్రూయిజ్ టూరిజం మెరుగుపై సమావేశం



8లో

## కేంద్రమంత్రిగా రామ్మోహన్ బాధ్యతలు



విశాఖపట్నం, జూన్ 13, ప్రభాతవార్త

టిడిపి యంగ్ ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు కేంద్ర మంత్రిగా గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఢిల్లీలోని తన కార్యాలయంలో మధ్యాహ్నా 1.10 గంటల సమయంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్నారు. దేశంలో అత్యంత పిన్నవయసులో కేంద్ర కేబినెట్ మంత్రి పదవిని రామ్మోహన్ చేపట్టారు. ఈసందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ శ్రీకాకుళం ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు. సీఎం చంద్రబాబు తనకు కేంద్ర మంత్రిగా అవకాశం ఇచ్చారన్నారు. తనపై నమ్మకంతో ప్రధాని నరేంద్రమోడీ పౌర విమానయాన శాఖ అప్పగించారన్నారు. తనపై నమ్మకంతో ప్రధాని నరేంద్రమోడీ పౌర విమానయాన శాఖ - మిగతా 8లో

పాడేరు రోడ్డు ప్రమాదంపై ...

## సిఎం రమేష్ దిగ్భ్రాంతి

- మృతిచెందిన వారి కుటుంబ సభ్యులకు సానుభూతి
- క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని అధికారులకు ఆదేశం



8లో

## రాష్ట్రంలో స్వర్ణశకం ఆరంభం

- మాజీమంత్రి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

విశాఖపట్నం, జూన్ 13, ప్రభాతవార్త

రాష్ట్రంలో గడిచిన ఐదేళ్లలో అదిగో డిఎస్సీ... ఇదిగో డిఎస్సీ...అంటూ ఊదర గొట్టి నిరుద్యోగుల్లో ఆశలు రేకెత్తించిన వైసిపి ప్రభుత్వాన్ని ప్రజలు ఇంటికి పంపించారని, నేటి నుంచి రాష్ట్రంలో స్వర్ణశకం ఆరంభమైందని మాజీమంత్రి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిరుద్యోగుల ఐదేళ్ల కష్టాలు తీరేలా ఏకంగా 16,347 ఉపాధ్యాయ పోస్టులతో మెగా డిఎస్సీపై సిఎం చంద్రబాబు తొలి సంతకం చేసి యువతకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారన్నారు. ఈయనతోపాటు టిడిపి నేతలు, కార్యకర్తలు , తదితరులు ఉన్నారు.



## వైజాగ్‌లో ఆర్బీఐ ప్రాంతీయ కార్యాలయం



8లో

విశాఖ పోర్టును


## సందర్శించిన నేపాల్ ప్రతినిధి బృందం



8లో

## ప్రజల తీర్పుతో మరింత బాధ్యత పెరిగింది

- విజయనగరం ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు



8లో

## ఈ సారైనా.. గంగమ్మ కరుణిస్తుందా?

- గంపెడాశతో వేటకు సిద్ధమవుతున్న జాలర్లు ... 14వ తేదీ రాత్రి నుంచి మళ్లీ వేటకు



8లో

## ప్రజాసమస్యల పరిష్కారంలో వంశీకృష్ణ చొరవ

- అధికారులతో మాట్లాడి క్లియర్ చేస్తున్న దక్షిణ ఎమ్మెల్యే



8లో

## జూలై 29 నుంచి ప్రత్యేక లోక్‌అదాలత్‌లు

- జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్

విశాఖపట్నం, జూన్ 13, ప్రభాతవార్త

సుప్రీం కోర్టు నందు పెండింగ్లో ఉన్న కేసుల పరిష్కారం కోసం జూలై 29 నుంచి ఆగస్టు 3వ తేదీ వరకు సుప్రీంకోర్టు ఆధ్వర్యంలో ప్రత్యేక లోక్ అదాలత్‌లు నిర్వహించనున్నట్లు విశాఖపట్నం జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అత్యున్నత కోర్టు ఆదేశాల మేరకు ఆయా రాష్ట్ర జిల్లా న్యాయ సేవాధికార సంస్థలు తదుపరి చర్యలు చేపడుతున్నాయన్నారు. ఈక్రమంలో విశాఖపట్నం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఫిజికల్/ వర్చువల్ విధానంలో ముందస్తుగా సుప్రీంకోర్టు నందు పెండింగ్లో ఉన్న కేసుల పరిష్కారం కోసం ఫ్రీ లోక్‌అదాలత్‌లు నిర్వహించి కేసులు రాజీ చేసుకునేందుకు కక్షిదారులకు వీలు కల్పిస్తున్నట్లు వివరించారు. నోటీసులు అందుకున్న కక్షిదారులు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నందు సంప్రదించి కేసులు రాజీ చేసుకునేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సుప్రీకోర్టు కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సుప్రీంకోర్టులో పెండింగ్లో ఉన్న కేసులను ఫిజికల్ లేదా వర్చువల్ విధానంలో పరిష్కరించుకోవాలని పర్మినెంట్ లోక్‌అదాలత్ అధ్యక్షులు జి. వల్లభనాయుడు విశాఖపట్నం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎంవీ శేషమ్మ కక్షిదారులకు హితవు పలికారు. వివరాలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ లేదా టోల్‌ఫ్రీ నెంబర్ 15100ను సంప్రదించవచ్చని సూచించారు.

## కార్పొరేషన్‌లో... అవినీతి దొరలు!

-టౌన్‌ప్లానింగ్‌లో అక్రమార్కులను సక్రమం చేయడంలో ప్రతిభావంతులు -డబ్బులు పడితేనే ప్లానులకు అనుమతిచ్చే కలెక్షన్ కింగ్‌లు- కిందిస్థాయి నుంచి పై స్థాయి వరకు వాటాలు..?

- ప్రభుత్వ స్థలాల్లో విచ్చలవిడిగా వెలుస్తున్న నిర్మాణాలకు సాక్ష్యాలు- ఉన్నతాధికారులు ఏం చేస్తున్నారో?



8లో

## దుర్గమ్మను దర్శించుకున్న మంత్రి అనిత



6లో

## ఆదివాసీలకు స్పెషల్ డిఎస్సీ ఇవ్వాలి

అల్లూరి జిల్లా ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్




6లో

చెరువులో పడి ..

## అక్కా,చెల్లెలు మృతి

- బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే శిరీష పరామర్శ




6లో

నిబంధనలు ఉల్లంఘించిన..

## ఏడు స్కూల్ బస్సులపై కేసు

- ఒక బస్సు సీజ్ - వెల్లడించిన ఉప రవాణా కమిషనర్ రాజారత్నం



6లో

## జిల్లాలో 46,741 మందికి అడల్ట్ బిసిజి వ్యాక్సిన్

- అల్లూరి జిల్లా వైద్యాధికారి జమాల్‌బాషా



8లో

# వైజాగ్‌లో ఆర్‌బిఐ ప్రాంతీయ కార్యాలయం

విశాఖపట్నం, జూన్ 13, ప్రభాతవార్త

విశాఖపట్నంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు చేయనున్నారు. విఎంఆర్‌డిఏ భవనంలో దీన్ని ఏర్పాటు చేయాలని ఆర్బీఐ అధికారులు భావిస్తున్నారు. ఈ భవనంలోని ఐదో అంతస్తును కేటాయించాల్సిందిగా జిల్లా కలెక్టర్ మల్లికార్జునను ఆర్బీఐ జనరల్ మేనేజర్ రాజేశ్‌కుమార్ కోరారు. కాగా ప్రతి రాష్ట్రంలోనూ ఈ కార్యాలయం ఏర్పాటు చేయనున్నారు.

# పోర్టును సందర్శించిన నేపాల్ ప్రతినిధి బృందం

విశాఖపట్నం, జూన్ 13, ప్రభాతవార్త

నేపాల్ కాన్సులేట్ జనరల్ ఈశ్వర్‌రాజ్ పాడెల్ నేతృత్వంలో జనక్‌భట్ట, డిప్యూటీ కాన్సులేట్ జనరల్, నేపాల్ రాయబార కార్యాలయం (కోల్‌కత్తా) తారనాథ్ అధికారి, ఎకనామిక్ మినిస్టర్ నేపాల్ ఎంబసి, ఢిల్లీలతో కూడిన బృందం విశాఖపట్నం పోర్టు ఆధారిటీలో గురువారం పర్యటించింది. పోర్టు ఛైర్‌పర్సన్ డా. ఎం.అంగముత్తు నేపాల్ బృందానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నేపాల్‌తో కంటైనర్ వాణిజ్యానికి సంబంధించిన పలు అంశాలపై వారు చర్చించారు. విశాఖ పోర్టు నేపాల్ కంటైనర్ కార్గోకు ముఖ్యమైన కేంద్రంగా ఉంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో నేపాల్‌కు సంబందించిన 42,550 కంటైనర్లకు విశాఖ పోర్టు హ్యాండిల్ చేసింది. అంతకుముందు 2022-23 ఆర్థిక సంవత్స రంతో పోల్చుకుంటే ఇది 161 శాతం అధికం. ఈ సమావేశంలో వచ్చే ఆర్థిక సంవత్సరంలో కంటైనర్ కార్గోలో మరింత పెరుగుదలను ఏ విధంగా తీసుకురావాలనే అంశంపై వ్యూహాత్యకమైన చర్చ జరిగింది. కస్టమర్స్ ట్రాన్సిట్ సదుపాయాలు వంటి కీలకమైన అంశాలను చర్చించారు. ప్రస్తుతం నేపాల్ ఆధారిత కంటైనర్ సరుకు రవాణాలో ఏవైతే పద్ధతులను పాటిస్తున్నామో అవన్నీ భవిష్యత్తులో నిరంతరం కొనసాగుతాయని ఛైర్‌పర్సన్ డా. ఎం. అంగముత్తు స్పష్టం చేశారు. నేపాల్ వాణిజ్య అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని వెల్లడించారు. వివరాలను పోర్టు కార్యదర్శి టి. వేణుగోపాల్ మీడియాకు అందజేశారు.

# ప్రజా సమస్యలు పరిష్కారం దిశగా వంశీకృష్ణ అడుగులు

విశాఖపట్నం, జూన్ 13, ప్రభాతవార్త



దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ కృష్ణ గార్డెన్స్ పార్టీ కార్యాలయంలో పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలను కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలను వంశీకృష్ణ దృష్టికి స్థానిక ప్రజలు తీసుకువచ్చారు. ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కార మార్గం చూపించాలని తెలిపారు. దక్షిణ నియోజక వర్గంలో ముఖ్యమైనటువంటి కాలుష్య సమస్యను పరిష్కార దిశగా పలు అంశాలను అధికారులకు సూచించారు. కాలుష్యంపై కొన్ని అంశాలను అధికారులకు సూచిస్తూ ప్రణాళికాబద్ధంగా అమలు చేసి , శాశ్వత పరిష్కారం చేయాలని అధికారులుకు ఎస్ఈ శ్రీనివాస్ రాజుకి సూచించారు. నియోజకవర్గంలో అధికారులు ప్రజలు పార్టీ శ్రేణులు వంశీని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# గంగమ్మ...ఈసారైనా కరుణిస్తుందా...!

విశాఖపట్నం, జూన్ 13, ప్రభాతవార్త

రెండునెలలపాటు వేటకు దూరమైన మత్స్యకారులు మళ్లీ బతుకు దెరువు కోసం సిద్ధమవతున్నారు. మత్స్యసంపద పెంపు కోసం ఏటా ఏప్రిల్ 15నుంచి జూన్ 15వరకు ప్రభుత్వం వేట నిషేధం అమలు చేస్తున్న విషయం తెలిసిందే ఈనెల 14వ తేది రాత్రి నుంచి వేట నిషేధం ఎత్తి వేస్తుండడంతో జాలర్లంతా వలలు సిద్ధం చేసుకున్నారు. బోట్లకు మరమ్మత్తులు పూర్తి చేశారు. వేట నిషేధం అమలులో కొంతమంది జాలర్లకు ఇప్పటికీ పూర్తిస్థాయిలో పరిహారం అందలేదు. విద్యుత్ బిల్లులు అధికంగా వుస్తున్నాయని ఆధార్ కారుల్లో తప్పులున్నాయంటూ అధికారులు తమ కాళ్ల చుట్టూ జాలర్లను తిప్పించుకుంటున్నారు. దీంతో వేట మొదలైతే కనీసం మూడు పూటలా తినేందురైనా ప్రోత్సహం లభిస్తుందనే గంపెడు ఆశతో జాలర్లున్నారు. గంగమ్మ తల్లికి పూజలు జరిపి శుక్రవారం రాత్రి నుంచి వేట మొదలెట్టేందుకు విశాఖ తీరాల్లో మత్స్యకారులు సిద్ధమయ్యారు.

# పౌర విమానయాన శాఖ మంత్రిగా రామ్మోహన్ బాధ్యతలు

7వ పేజీ తరువాయి..

అప్పగించారన్నారు. వంద రోజులు యాక్షన్ ప్లాన్ తయారు చేయాలనిఅన్ని శాఖలను మోడీ కోరారని మంత్రి చెప్పుకొచ్చారు. కేంద్రమంత్రిగా బాధ్యతలు చేపట్టడం చాలా అనందంగా ఉంది. భగవంతుడు మా నాన్న ఎర్రన్నాయుడు ఆశీస్సులు నాకు ఉన్నాయి. బాధ్యత రావడానికి కారణమైన చంద్రబాబు , లోకేష్, పవన్‌కళ్యాణ్ శ్రీకాకుళం తెలుగు ప్రజలకు ధన్యవాదాలు పౌర విమానయాన శాఖను మోదీకి కృతజ్ఞతలు దేశంలో ప్రపంచంలో అత్యధికంగా అభివృద్ధి సాధిస్తున్న రంగం విమాన యాన రంగం యువతకు బాధ్యత ఇస్తే సమర్థవంతంగా నిర్వహిస్తారని మోదీ నాకూను సమర్థవంతంగా నిర్వహిస్తా. వంద రోజుల ప్రణాళిక తయారుచేస్తాం 2047 నాటికివికసిత్ ఏవియేషన్‌లో ప్రణాళికలను రూపొందిస్తాం సామాన్య ప్రయాణికులు కోసం ఈస్ ఆఫ్ ఫ్లైయింగ్‌పై దృష్టి పెడతాం పర్యావరణ హితంగా మంత్రిత్వ శాఖను నిర్వహిస్తాం భవిష్యత్తులో వంద శాతం పర్యావరణ హితంగా మంత్రిత్వ శాఖ కార్యక్రమాలు నిర్వహిస్తాం మని రామ్మోహన్ చెప్పారు. ఏపీ, తెలంగాణ సహా రాష్ట్రాల వారిగా విమానాశ్రయాల అభివృద్ధిని వేగవంతం చేస్తామనివిజయవాడ టెర్మినల్ నిర్మాణం పూర్తి చేస్తాం విజయవాడ ఎయిర్‌పోర్టు కనెక్టివిటీ పెంచుతాం అని కేంద్ర మంత్రి రామ్మోహన్ మీడియాకు వెల్లడించారు.

# ప్రజల తీర్పుతో మరింత బాధ్యత పెరిగింది

విశాఖపట్నం, జూన్ 13, ప్రభాతవార్త

ప్రజల తీర్పుతో మరింత బాధ్యత పెరిగిందని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు గురువారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి కి ఉత్తరాంధ్ర ప్రజలు భారీ మెజారిటీతో ఇచ్చారు. ఉత్తరాంధ్ర ప్రజల తీర్పుతో మరింత బాధ్యత పెరిగింది అని అన్నారు. చంద్రబాబు విశాఖను ఆర్థిక రాజధానిగా ప్రకటించడం ఆనందం కలుగజేసింది. విశాఖను ఆర్థిక రాజధానిగా ప్రకటించినందుకు చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. టిక్కెట్టు పెరుగుదల విషయంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు కు పెద్ద పీట వేశారు అని చెప్పారు. వెంకటాపురం గవర్నమెంట్ కు చాలా కాలంగా డిఫాల్ట్ ఉన్నా చేయలేదు. అవి అన్నారు. ఉత్తరాంధ్ర రాష్ట్రానికి అవసరమని ఇతర రాష్ట్రాల్లో ఉన్న ప్రజలు వచ్చి ఓట్లు వేశారు అని అన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి కృషి చేస్తా కొంతమంది ప్రభుత్వం ఏర్పాటు కాకముందే విమర్శలు ప్రారంభించారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి జగన్మోహన్‌రెడ్డికి ఆహ్వానం పంపినా ఆయన హాజరుకాలేదు అని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో దాడులు జరుగుతున్నాయని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ప్రచార ప్రభుత్వం కాదు అన్నారు. రుషికొండ భవనాలు ప్రజల అవసరాలు కోసం ఉపయోగిస్తారా కూటమి ప్రభుత్వం లో చర్చించి ఉపయోగించుకుంటాం అని తెలిపారు. ఉత్తరాంధ్రలో అసైన్డ్ భూముల కుంభకోణం పై విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం ఉత్తరాంధ్రలో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులు పై దృష్టి పెడతామన్నారు. సమావేశంలో జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పాలవలస శ్రీనివాస రావు జిల్లా మీడియా కోఆర్డినేటర్ కె.గోపాలకృష్ణ పాల్గొన్నారు.

# డొమెస్టిక్ క్రూయిజ్ టూరిజం మెరుగుపై సమావేశం

విశాఖపట్నం, జూన్ 13, ప్రభాతవార్త

విశాఖపట్నంలో డొమెస్టిక్ క్రూయిజ్ టూరిజంను మెరుగుపరచడం అనే అంశంపై విపిఎ చైర్‌పర్సన్, విపిఏ, శ్రీదుర్గేశ్‌కుమార్ దూబే, ఐఆర్‌టిఎస్, డిప్యూటీ చైర్‌పర్సన్ డాక్టర్ మధ్యప్రదేశ్ అంతర్జాతీయ టూరిజం వాటాదారులు సమావేశాన్ని నిర్వహించారు. ఏపీ టూరిజం ఫోరమ్, ఏపి చాంబర్ ఆఫ్ కామర్స్, టూర్స్ అండ్ ట్రావెల్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రా, ఫెడరేషన్ ఆఫ్ హోటల్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రా సభ్యులు పాల్గొన్నారు. కె.విజయ్‌మోహన్, ఇతర సభ్యులు విశాఖపట్నంలో క్రూయిజ్ టూరిజం అభివృద్ధికి సమగ్రవ్యూహాన్ని రూపొందించడానికి ఇన్‌పుట్‌లను అందించారు. వైజాగ్‌ను ప్రపంచ క్రూయిజ్ టూరిజం మ్యాప్‌లో ఉంచారు. రాష్ట్రప్రభుత్వం, వాటాదారులతో క్రూయిజ్ అభివృద్ధికోసం ఒక కమిటీని ఏర్పాటుచేయా లని లేదా బోర్డును ఏర్పాటు చేయాలని అభిప్రాయపడ్డారు. కోర్డెలియా, రాయల్ కరీబియన్, కోస్టా, ఎంఎస్‌సి క్రూయిసెస్, కునార్డ్, నార్వేజియన్, సిల్వర్‌సీ, సెలబ్రిటీ, హాలండ్ అమెరికా, రిసార్ట్ వరల్డ్ క్రూయిజ్ వంటి క్రూయిజ్‌లైన్లతో వారి ప్రయాణాలలో భాగంగా విశాఖపట్నం వెళ్లే సెయిలింగ్‌లను చూసేందుకు బదా వారు తమ స్థానానికి మారుతున్నప్పుడు వారితో సంభాషణలు జరపడానికి ఆసియా నుండి యూరప్ వరకు క్రూయిజ్, సెయిలింగ్ షెడ్యూల్ మరియు ప్రయాణ ప్రణాళికలు 1.5 సంవత్సరాల నుండి 2 సంవత్సరాల వరకు ప్రణాళిక చేయబడినందున క్రూయిజ్ కంపెనీలు కలవడం చాలా ముఖ్యం, మేము ఇప్పుడు వారితో మాట్లాడితే తప్ప రెండు సంవత్సరాల ఫ్రేమ్‌లో మనకు ఎటువంటి క్రూయిజ్‌లు ఉండవు.

# జిల్లాలో 46,741 మందికి అడల్ట్ బిసిజి వ్యాక్సిన్

రాజవొమ్మంగి, జూన్ 13, ప్రభాతవార్త

అల్లూరి జిల్లాలో గల 64 ప్రభుత్వ ఆసుపత్రుల పరిధిలో గల అన్ని గ్రామాల్లో క్షయ వ్యాధిని గురికాకుండా ముందస్తుగా 46 వేల 741 మందికి అడల్ట్ బిసిజి వ్యాక్సినేషన్ వేయడం జరిగిందని జిల్లా వైద్యాధికారి జమాల్‌బాషా తెలిపారు. గురువారం రాజవొమ్మంగి పిహెచ్‌సిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసంతరం ల్యాబ్‌ను తనిఖీ చేసి మలేరియా కేసుల నమోదుపై ఆరా తీసి, బెర్త్ వెయిటింగ్ హాలును పరిశీలించారు. తర్వాత స్కానింగ్ మిషన్ పనితీరును అడిగి తెలుసుకున్నారు. 104, తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాలను లాగ్‌బుక్‌లను చూసారు. వాహన సిబ్బంది పనితీరుపై ఆరాతీయడంతో రాజవొమ్మంగి పిహెచ్‌సిలో స్టాఫ్‌నర్స్ కొరతలో భాగంగా సీతపల్లి ఆసుపత్రి నుండి ఒకస్టాఫ్ నర్స్‌ను డిప్యూటేషన్ వేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ప్రభుత్వంతో ఆయన మాట్లాడుతూ పాడేరు, రంపచోడవరం డివిజన్లలో 1000 మలేరియా పాజిటివ్ కేసులు నమోదు అవ్వడం జరిగిందన్నారు. మలేరియా ప్రబలకుండా ఇప్పటికే ఎపికల్ చేసి గ్రామాల్లో పిచికారి పూర్తి అయ్యిందన్నారు. జిల్లాలో గల 64 ఆసుపత్రులలో ప్రతీ నెలా 700 ప్రసవాలు జరుగుతున్నాయన్నారు. గంగవరం పిహెచ్‌సిని కూడా తనిఖీ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో డీయంఅండ్‌హెచ్ఓ జమాల్‌బాషా, సిహెచ్ఓ పద్మావతి, హెల్త్‌సూపర్‌వైజర్ సుధాకర్,104 సైబెట్ శివకుమార్, జయలక్ష్మీహెచ్‌పి సంపత్ పిహెచ్‌సి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జనసేన అధినేత పవన్, మంత్రి నాదేండ్లను సత్కరించిన బోడపాటి..

నక్కపల్లి, జూన్ 13, ప్రభాతవార్త



జనసేన పార్టీ అధినేత రాష్ట్ర మంత్రి పవన్ కళ్యాణ్ మరో రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనో హర్‌లను జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడ పాటి శివదత్తు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఇరువురిని శివదత్తు ఘనంగా సత్కరించారు. మీ నాయకత్వంలో మేం పని చేయడం ఎంతో గర్వంగా ఉందని మీరు చూపించిన బాటలో నడుస్తూ ప్రజాసేవలో అంకితం అవుతామని పవన్, నాదెండ్లకు శివ దత్తు చెప్పారు. ఈ సందర్భంగా పార్టీ కోసం కష్టపడిన శివ దత్తును పవన్ అభినందించారు.

# సామానులు మిస్సింగ్... పార్సిల్ సర్వీస్‌పై ఫిర్యాదు

అనకాపల్లి, జూన్ 13, ప్రభాతవార్త



భారత్ మోటార్ పార్సెల్ సర్వీస్‌లో సామానులు చోరీకి గురయ్యాయని బాధితుడు మాజీ కౌన్సిలర్ కర్రి శివన్నారాయణ ఫిర్యాదు చేశారు. గురువారం స్థానిక పర్తి సాయి షిరిడి సాయి సినిమాలు సమీపంలో ఉన్న భారత్ మోటార్ పార్సెల్ సర్వీస్ యాజమాన్యానికి ఫిర్యాదు అంద జేశారు. ఈ సందర్భంగా శివన్నారా యణ మాట్లాడుతూ గత నెల 27న బెంగళూరులో ఉంటున్న తన కుమార్తెకు విలువైన వస్తువులు భారత్ మోటార్ పార్సిల్ సర్వీస్ సంస్థ ద్వారా పంపించానన్నారు. అక్కడ నిర్వాహకులు డెలివరీ నిమిత్తం ఇంటికి ఆటోలో సామాన్లు పంపిం చారన్నారు. పూర్తిగా భద్రపరిచిన ప్యాకేజీ ఓపెన్ చేసి ఉండడాన్ని గమనించిన యజమానులు, తమ సామానులు చోరీకి గురైనట్టు గుర్తించి సదరు ఆటో వ్యక్తి దృష్టికి తీసుకు వెళ్ళగా ఆటో వ్యక్తి దురుసుగా వెళ్లిపోయినట్టు ఆయన తెలిపారు. తనకు జరిగిన అన్యాయంపై శివన్నారాయణ విజయవాడ, బెంగుళూరు, రాజమండ్రి, అనకాపల్లి సంస్థ ప్రధాన కార్యాలయాలకు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. అలాగే పోలీసులకు కూడా ఫిర్యాదు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# పాడేరు రోడ్డు ప్రమాదంపై ఎంపి సీఎం రమేష్ దిగ్భ్రాంతి..

## మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు సానుభూతి -క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని అధికారులకు ఆదేశం

అనకాపల్లి, జూన్ 13, ప్రభాతవార్త

పాడేరు ఘాట్ రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో పలువురు మృతి చెందడం పట్ల అనకాపల్లి ఎంపి సిఎం రమేష్ ఒక ప్రకటనలో తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సంఘటన తనను తీవ్రంగా కలచి వేసిందని పేర్కొన్నారు. మృతి చెందిన వారికి ప్రగాఢ సంతాపం, వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. కాగా బుధవారం పాడేరులో జరిగిన మోదకొండమ్మ ఉత్సవాలకు అనకాపల్లి పార్లమెంట్ పరిధి అచ్యుతాపురానికి చెందిన ఎస్ఎస్‌వి సౌండ్సువారు స్టేజ్ లైటింగ్, సౌండ్ సిస్టం ఏర్పాటు చేశారు. ఉత్సవాల ముగింపు అనంతరం తిరుగు ప్రయాణంలో ఘాట్ రోడ్డులో వీరు ప్రయాణిస్తున్న వ్యాన్‌కు బ్రేక్స్ ఫెయిల్ అవడంతో ఒక్కసారిగా తిరగబడటంతో, దానిపై ప్రయాణిస్తున్న పార్లమెంట్ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన లైటింగ్, సౌండ్ సిస్టమ్ ఏర్పాటు కోసం పనిచేస్తున్న దినసరి కార్మికులు లోయలోకి పడిపోయారు. వారిపై లైటింగ్,డెకరేషన్ సామాన్లు పడిపోవడంతో, ముగ్గురు చనిపోగా, మరో ఎనిమిది మంది పరిస్థితి విషమంగా ఉండటం బాధాకరమని అన్నారు. బాధిత కుటుంబ సభ్యులకు తగిన ప్రభుత్వ సహాయం అందే విధంగా కృషి చేస్తానని సిఎం రమేష్ హామీ ఇచ్చారు.

# శ్రీమరిడమ్మ పండుగలో... ఎడ్లబండ్ల పందాలు

గొలుగొండ, జూన్ 13, ప్రభాతవార్త



కొంగ సింగి గ్రామంలో మరిడమ్మ పండుగ జాతర మహోత్సవం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ నూకరత్నం, వరహాలు బాబుతో పాటు మాజీ సర్పంచ్ సత్య నారాయణ జన సైనికులు సంయుక్తంగా పండుగ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఎడ్లబండ్ల పందాల్లో 8 బండ్లు పాల్గొన్నాయి. ఈ పోటీల్లో పైడితల్లి అమ్మ తల్లి లెక్కలవారిపాలెం మొదట బహుమతి సాధించుగా, బండారు యావతేజ, లేక్కవానిపాలెం రెండో బహుమతి, లెక్కల నాయుడు అర్జునగిరి మూడవ బహుమతితో పాటు నాలుగు ఐదు బహుమతులు కూడా విజేతలకు అందజేశారు.

# రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనితను అభినందించిన ఆడారి మంజు

మునగపాక, జూన్ 13, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్లో ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులంతా భారీ మెజారిటీతో విజయాన్ని సాధించారు. పాయకరావుపేట నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఘనవిజయం సాధించిన వంగలపూడి అనితను రాష్ట్ర మంత్రి వర్గంలో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం ఎంతో ఆనందదాయకంగా ఉందని, మహిళా లోకానికి ఇది మంచి బహుమతని అనకాపల్లి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు ఆనందం వ్యక్తం చేశారు. మహిళలకు అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి, జాతీయ టీడీపీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు మంజు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వంగలపూడి అనితను మంజు సత్కరించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి మళ్ల రాజేష్, సూరిశెట్టి రాము పాల్గొన్నారు.

# కొత్తమహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న కర్రి సాయికృష్ణ

మునగపాక, జూన్ 13, ప్రభాతవార్త



మండలకేంద్రమైన మునగపాక గ్రామంలో శ్రీ కొత్త మహాలక్ష్మి అమ్మవారి పండగ గురువారం ఘనంగా జరిగింది. పురిటి గడ్డ రైతు సంఘం ఆహ్వానం మేరకు అమ్మవారిని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ, నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షులు పెంటకోట విజయ్, తెలుగురైతు రాష్ట్ర కార్యదర్శి దాడి ముసిలి నాయుడు, తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దాడి శివ, పురిటి గడ్డ రైతు సంఘం ప్రెసిడెంట్ బుద్ధ వెంకట్, దాడి శివ, దాడి అప్పలనాయుడు, విల్లూరి సాయిరాం, బీలా లక్ష్మణరావు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# కూటమి విజయానికి కృషి చేసిన ఎన్టీఆర్ కాలనీ ప్రజలకు ధన్యవాదములు

## జనసేన యువనేత బొడ్డేడ అప్పలనాయుడు

మునగపాక, జూన్ 13, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించిన సుందరపు విజయ్ కుమార్‌కు భారీ మెజార్టీ నందించిన మునగపాక గ్రామ ఎన్టీఆర్ కాలనీ ప్రజలందరికీ జనసేన యువనేత బొడ్డేడ అప్పలనాయుడు ప్రత్యేకమైన ధన్యవాదములు తెలిపారు. ఎన్టీఆర్ కాలనీ ఓటర్లు ప్రతి గడప గడపకి వెళ్లి బొడ్డేడ అప్పలనాయుడు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్టీఆర్ కాలనీ వాసులు జనసేన పార్టీ అధ్యక్షుడు టెక్కలి పరశురామ్‌కు, బొడ్డేడ అప్పలనాయుడుకు హారతులు పట్టారు. అలాగే మునగపాక జనసేన మండల పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురామ్, మూడవ వార్డ్ మెంబర్(గ్రామ పంచాయితీ ఉపసర్పంచ్) బొడ్డేడ అప్పలనాయుడు ఎన్టీఆర్ కాలనీ వాసులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మొల్లేటి సరళ, వేగి దేవతనాయుడు, బొడ్డేడ అప్పలనాయుడు మిత్రమండలి పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీపై మొదటి సంతకం చేసిన సి.ఎం చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు

## భీమిలి నియోజకవర్గం టీడీపీ యూత్ అధ్యక్షులు గరే సదానంద

భీమునిపట్నం, జూన్ 13, ప్రభాతవార్త



గత ప్రభుత్వంలో ఎన్నో పోరాటాలు చేసినా, కనీసం చలనం లేకపోవడంతో జగన్మోహన్ రెడ్డి ఒక్క డీఎస్సీ పోస్టును కూడా భర్తీ చేయలేదు. ఈ తరుణంలో అభ్యర్థులు అందరికీ అండగా ఉంటానని చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు మాట ఇవ్వడం జరిగింది. ఆ మాట నిలబెట్టుకుంటూ నేడు 16,347 డీఎస్సీ పోస్టులు భర్తీకి మొదటి సంతకం చేయడం చాలా ఆనందకరం. అలాగే ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై రెండో సంతకం, పెన్షన్ల పెంపుపై మూడో సంతకం, అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణపై నాలుగో సంతకం, స్కిల్ సెన్సెస్ (గణన)పై ఐదో సంతకం చేసిన ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడుకి తెలుగుయువత తరపున ధన్యవాదాలు తెలిపారు.

# 18న శ్రీ మోదకొండ అమ్మవారి ఉత్సవాలు

## భక్తులకు ఇబ్బంది లేకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలి

## మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి

అనకాపల్లి, జూన్ 13, ప్రభాతవార్త



సమిష్టి కృషితో మోదకొండమ్మ జాతరను విజయవంతం చేయాలని అధికారులను శాసనసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి ఆదేశించారు. ఈ నెల 18న జరగబోయే ఉత్తరాంధ్ర ఇలవేల్పు మాడుగుల మోదకొండమ్మ అమ్మవారి జాతర విజయవంతం చేయడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ, జాతరను విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం మోదమాంబ తులసీ కళ్యాణ మండపంలో జిల్లా, మండల స్థాయి అధికారులతో సమీక్షను ఆలయ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ జాతరకు సుమారు లక్ష మంది ప్రజలు వచ్చే అవకాశం ఉందని, అందుకు అనుగుణంగా త్రాగునీరు, మూడు రోజుల ముందు నుండే అందుబాటులోకి తీసుకు రావాలని, విద్యుత్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, పారిశుద్ధ్యం ఎప్పటికప్పుడు మెరుగుపర్చాలని, జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు పటిష్ఠ భద్రత ఏర్పాటు చేయాలని, వైద్య శాఖ ద్వారా జాతరలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, అంబులెన్సును అందుబాటులో ఉంచాలని అన్నారు. అలాగే పట్టణంలో పోలీస్ గ్రౌండ్స్, మోదకొండమ్మ గుడి రోడ్డు, వెంకటేశ్వర స్వామి గుడి రోడ్డులో జంగిల్స్ క్లియరెన్స్ చేయాలని ఎన్ఆర్ఈజిఎస్ అధికారు లను ఆదేశించారు. పారిశుద్ధ్యాన్ని మెరుగుపర్చేందుకు చోడవరం, యలమంచిలి, పాయకరావుపేట నుంచి పారిశుద్ధ్య కార్మికులను మాడుగులలో విధులు చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా పంచాయితీ అధికారిణి ఆర్.శిరీషా రాణి, ఎమ్మెల్యేకు వివరించారు. అలాగే జాతరలో 200 మంది పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నామని సిఐ బి.సిహెచ్.స్వామి నాయుడు, ఎస్సై పి.దామోదర నాయుడు తెలిపారు. పట్టణంలో త్రాగు నీటి ఎద్దడి తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సి.హెచ్.వి.నర్సింహారావు తెలిపారు. అలాగే విశాఖ డెయిరీ నుండి రెండు ట్యాంకర్ల ద్వారా కూలింగ్ వాటర్ సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకుంటామని శాసనసభ్యులు తెలిపారు. జాతరకు ఆర్టీసీ బస్సులు తగినన్ని ఏర్పాటు చేస్తామని ఆర్టీసీ అధికారులు తెలిపారు. అగ్నిమాపక అధికారులు కూడా సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, పైలా ప్రసాదరావు, డిఎం అండ్ హెచ్‌వో డా.ఎం.ఎస్.వి.కె.బాలాజీ, రెవిన్యూ అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్‌లో అవినీతి దొరలు .. !

## టౌన్‌ప్లానింగ్‌లో అక్రమాలను సక్రమం చేయడంలో ప్రతిభావంతులు - డబ్బులు పడితేనే ప్లానులకు అనుమతిచ్చే కలెక్షన్ కింగ్‌లు -క్రింద స్థాయి నుండి పై స్థాయి వరకు వాటాలు..? -ప్రభుత్వ స్థలాల్లో విచ్చలవిడిగా వెలుస్తున్న నిర్మాణాలకు సాక్ష్యాలు -ఉన్నతాధికారులు ఏం చేస్తున్నారో ..?

(విశాఖపట్నం - ప్రభాతవార్త)

గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ విభాగం అవినీతికి చిరునామాగా మారుతోంది. టౌన్ ప్లానింగ్ విభాగంలో పనిచేసే కొందరు అవినీతిలో మగ్గుతూనే పైకి మాత్రం దొరల్లా వ్యవహరిస్తున్నారు. అక్రమ నిర్మాణాలను సైతం సక్రమం చేసే ప్రతిభావంతుల కారణంగా జీవీఎంసీ పరువు ప్రతిష్టలకు భంగం కలుగుతుంది. కొందరు సచివాలయ ప్లానింగ్ సెక్రెటరీలు, టిపిఓలు, టిపిఎస్‌లు, ఏసిపిల స్థాయి అదికారులు అక్రమ నిర్మాణాలకు సహకరిస్తూ మరో వైపు ఉన్నతాధికారులను తప్పుడు నివేదికలతో మభ్యపెట్టడంలో చాకచక్యం ప్రదర్శిస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చే వేతనానికి అ'ధనం'గా అక్రమ నిర్మాణాలకు సహకరిస్తూ దండిగా వెనుక వేసుకోవడంలో కలెక్షన్ కింగ్‌లుగా నిలుస్తున్నారు. ఎక్కడో ఓ చోట అవినీతి నిరోధకశాఖ అధికారులకు లంచావతారాలు పట్టుబడుతున్నా ఏ మాత్రం జంకడం లేదు సరికదా.. వారిలో మాట వరుసకైనా మార్పు రావడం లేదు. ప్రభుత్వ భూములు కబ్జా చేసి నకిలీ పత్రాలు సృష్టించి వాటిలో యథేచ్ఛగా జరిగే అక్రమ నిర్మాణాలకు సదరు అవినీతి దొరలు అడ్రస్‌గా మారుతున్నారు. కోట్లలో చెల్లించాల్సిన పన్నులను లక్షలకు, అలాగే లక్షల్లో చెల్లించాల్సిన పన్నులను వేలల్లోకి తగ్గించి నిర్మాణదారులు నుండి ప్రభుత్వానికి చెల్లించేలా చేయడంలో అయ్యావార్లు చాకచక్యం తిరుగులేనిదని విమర్శలు కోకొల్లలు. నిర్మాణాలకు ప్లానులు సరిగా లేకపోయినా, వేకెంట్ ల్యాండ్ ట్యాక్సులు చెల్లించకపోయినా, టీడీఆర్‌లు ఎగ్గొట్టినా, సెట్ బ్యాక్స్ విడిచిపెట్టక పోయినా, నిర్మాణాలకు సరిపడా రోడ్లు లేకపోయినా అమ్యామ్యాయాలు ఇస్తే అనుమతులు వాటంతట అవే వెతుక్కొని వస్తాయంటూ అవినీతి దొరలపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### అందరూ చక్రాలు తిప్పే వాళ్లే..

అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా జివిఎంసి టౌన్ ప్లానింగ్ నిలుస్తుందని సర్వత్రా అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రజల సౌకర్యార్థం ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థలోని కొందరు ప్లానింగ్ సెక్రటరీలు మొదటగా అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ డబ్బులు సంపాదిస్తునట్టు ప్రచారం జరుగుతుంది. ఆ తర్వాత కొందరు టిపివో స్థాయి అధికారులు అక్రమ నిర్మాణాలకు అండదండలుగా వ్యవహరిస్తూ జివిఎంసి ఖ్యాతిని నాశనం చేస్తునట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వీళ్ళందరికీ హెడ్‌గా చెప్పుకొనే కొందరు టౌన్ ప్లానింగ్ ఏసీపీ స్థాయి అధికారులు అక్రమాలను సక్రమం చేస్తూ ప్రభుత్వ ఖజానాకు గండి పెడుతూ అక్రమార్జన గావిస్తున్నారని సర్వత్రా ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### పుట్టగొడుగుల్లా అక్రమ నిర్మాణాలు...

జివిఎంసి పరిధిలో ఎక్కడికక్కడ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు వెలుస్తున్నాయి. అక్రమ నిర్మాణాలు జరగకుండా చూసుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ ఉద్యోగులు పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు. ఉన్నతాధికారులకు అనుమానం రాకుండా అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చి భారీగా వెనకేసుకొంటున్నట్టు అలాంటి ఇలాంటి ప్రచారం జరగడం లేదు. సచివాలయ ప్లానింగ్ సెక్రెటరీలే చక్రం తిప్పే అవినీతి దొరలంటూ ప్రజలు వ్యంగంగా కీర్తిస్తున్నారు. ముఖ్యంగా జోన్-2 పరిధి ఆరిలోవ నుండి ఎండాడ, పిఎంపాలెం, మిధిలాపురి ఉడా కోలనీ, చంద్రంపాలెం, మధురవాడ, కొమ్మాది, మారికవలస, పరదేశిపాలెం వరకు అనేక ప్రాంతాల్లో వెలుస్తున్న అక్రమ నిర్మాణాలకు భారీగా డబ్బులు తీసుకొని అనుమతులు జారీ చేస్తున్నారంటూ సదరు అవినీతి దొరలపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

### అవినీతి జడలు విప్పుతున్నా...

జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ విభాగంలో అవినీతి జడలువిప్పుతున్నా ఏసీబీ మాత్రం జఢత్వం వీడటంలేదు. లంచం లేనిదే పనిజరగని పరిస్థితులు. టౌన్‌ప్లానింగ్ విభాగంలో పని చేసేవారిలో 90శాతం మంది అవినీతి వైపే మొగ్గుచూపు తారనే ఆరోపణలున్నాయి. ప్రతి భవనానికి రూ.లకారాల్లో ముడుతుందనేది బహిరంగ రహస్యం. నగరంలో అక్రమ భవన నిర్మాణాలు సర్వసాధారణమయ్యాయి. అనుమతులు లేకుండా నిర్మించడం నుంచి నిబంధనలకు విరుద్ధంగా కట్టడాల వరకు ప్రతిదీ అక్రమంగా మారుతోంది. సచివాలయ వ్యవస్థలో పనిచేసే ప్లానింగ్ సెక్రెటరీలు మొదలుకొని టిపిఓ ఆపై ఏసిపి స్థాయి అధికారి వరకు వాటాలు పంచుకోవడం సాధారణంగా మారిపోయిందనే విమర్శలు లేకపోలేదు. పత్రికల్లో వీటిపై తరచూ వార్తలు కూడా వస్తున్నాయి. అయినా వారిపై అవినీతి నిరోధక శాఖ ఎందుకు దృష్టిపెట్టడం లేదనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి.

# విశాఖ ఉక్కు అమరవీరులకు ఘన నివాళి

గాజువాక, జూన్ 13, ప్రభాతవార్త



స్మృతి దివస్ సందర్భంగా జూన్ 13, 2012న ఎస్ఎమ్మెస్-2 డిపార్ట్‌మెంట్‌లో ప్రమాదవశాత్తు మృతి చెందిన 19 మంది కార్మికులకు వైఎస్సార్ టియుసి నాయకులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌టియుసి ప్రధాన కార్యదర్శి వై.మస్తానప్ప మాట్లాడుతూ జూన్ 13, 2012 ఎస్ఎమ్మెస్-2 డిపార్ట్‌మెంట్‌లో జరిగిన ప్రమాదం వైజాగ్ స్టీల్ చరిత్రలోనే మరిచిపోలేని దుర్ఘటన. ఆ ప్రమాదంలో 19 మంది వివిధ హోదాలో గల అధికారులను కార్మికులను కోల్పోయామని, ప్లాంట్ విస్తరణలో విశాఖ ఉక్కు కర్మాగారంలో 7.3 మిలియన్ టన్నుల ఉక్కు లక్ష్యంలో భాగంగా 19 మంది అధికారులు కార్మికులు వారి ప్రాణాలను త్యాగం చేశారని, కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా సరే విశాఖ ఉక్కు కర్మాగారం ప్రభుత్వ రంగ సంస్థగా కొనసాగిస్తామని ప్రకటన చేయాలని, పూర్తిస్థాయిలో ఉత్పత్తి సాధించడం, విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రభుత్వ రంగ సంస్థగానే కొనసాగించడం అమరవీరులకు ఘనమైన నివాళి అని మస్తానప్ప గారు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎన్నేటి రమణ, దాసరి పుల్లారావు, గెద్దాడ అప్పలరాజు, నల్ల శ్రీనివాస్, సరియం భీమరాజు, వై.కోటి, ఎస్విఎస్ అప్పారావు, వై.నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తమహాలక్ష్మీ అమ్మవారిని సందర్శించిన కర్రి సాయికృష్ణ

విశాఖపట్నం, జూన్ 13, ప్రభాతవార్త



మునగపాక గ్రామంలో శ్రీ కొత్త మహాలక్ష్మీ అమ్మవారి పండుగ సందర్భంగా పురిటి గడ్డ రైతు సంఘం ఆహ్వానం మేరకు అమ్మవారిని దర్శించుకున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి కర్రి సాయి కృష్ణ వీరితో పాటు నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు పెంటకోట విజయ్ తెలుగురైతు రాష్ట్ర కార్యదర్శి దాడి ముసలి నాయుడు, తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దాడి శివ పురిటి గడ్డ రైతు సంఘం ప్రెసిడెంట్ బుద్ద వెంకట్ దాడి శివ, దాడి అప్పలనాయుడు, వెల్లూరి సాయిరాం, కాండ్రేగుల వరదేశ్వరావు బీలా లక్ష్మణరావు పాల్గొన్నారు.

## 17 నుంచి విశ్వేశ్వర స్వామి కల్యాణోత్సవాలు

విశాఖపట్నం, జూన్ 13, ప్రభాతవార్త



జగదాంబ జంక్షన్ సమీపంలోని శ్రీ విశ్వేశ్వరస్వామి వారి దేవస్థానంలో ఈనెల 17 నుంచి 23వ తేదీ వరకు శ్రీ విశ్వేశ్వర స్వామి బాలా త్రిపుర సుందరి అమ్మవారి కళ్యాణ మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ మేనేజర్ అడపా దేవుళ్ళు చెప్పారు. 17వ తేదీ ఉదయం మండపారాధన త్రిశుల పూజ సాయంత్రం శ్రీస్వామివారి కళ్యాణం జరుగుతుందని చెప్పారు. 18, 19, 20 తేదీల్లో హోమాలు తగ్గుతాయని 21న సాయంత్రం 5గంటలకు నాగవల్లి శేష హోమం 22న హోమాలు 23 రాత్రి 8.30 గంటలకు పుష్పాంజలి సేవ మధ్యాహ్నం 12.30 గంటలకు అన్నసమారాధన ఉంటుందన్నారు. కళ్యాణో త్సవాల్లో లలిత, విష్ణు సహస్ర నామ పారాయణం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని దేవుళ్ళు కోరారు.

## ఉచిత వైద్యశిబిరంలో 100 మందికి పరీక్షలు

ఆనందపురం, జూన్ 13, ప్రభాతవార్త



ఆనందపురం ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన ఉచిత దంత వైద్య శిబిరంలో 100మందికి పరీక్షలు నిర్వహించారు. సంగివలసలో ఉన్న అనిల్ నీరుకొండ దంత వైద్య కళాశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని హెచ్ఎం బి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వంద మందికి దంత పరీక్షలు చేసి ఉచితంగా మందులను అందజేశారు. దంతాలు లోపల ఉన్న వారికి ఆరోగ్యపరమైన సలహాలు అందజేశారు. ఈసందర్భంగా దంత వైద్యుడు విష్ణు వర్ధన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆహారం తీసుకున్న వెంటనే దంతాలను శుభ్రపరచుకోవాలి అన్నారు. ఉదయం సాయంత్రం దంతాలను శుభ్రం చేసుకున్నట్లయితే నోటి దుర్వాసనకు దూరంగా ఉండవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో దంత వైద్యులు నాగరాజు, దధిరావు కృష్ణవంశీ, శ్రియ శ్వేతాశ్రీ తదితరులు వైద్య సేవలు అందించారు.

## పంపిణీకి సిద్ధంగా పుస్తకాలు,కిట్లు

ఆనందపురం, జూన్ 13, ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పంపిణీ చేయడానికి పాఠ్యపుస్తకాలు కిట్లు సిద్ధంగా ఉన్నాయని ఎంఈఓ గంగరాజు తెలిపారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటి నుంచి పది వరకు 4734 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఇప్పటివరకు మొదటి సెమిస్టర్‌కి సంబంధించిన అన్ని తరగతుల పాఠ్యపుస్తకాలు మండల విద్యా వనరుల కేంద్రానికి చేరాయి. అలాగే 4734మంది విద్యార్థులకు అందించడానికి బ్యాగులు బూట్లు, బెల్టులు వచ్చాయన్నారు. యూనిఫామ్‌లు ఇంకా రావాల్సి ఉందన్నారు. ఈమేరకు మండలంలో గల అన్ని పాఠశాలలకు పుస్తకాలు కిట్లును చేరవేయడం జరిగిందని ఎంఈఓ గంగరాజు ఈసందర్భంగా చెప్పారు.

## నిబంధనలు అతిక్రమించిన విద్యాసంస్థల వాహనాలపై కేసులు


ఆనందపురం, జూన్ 13, ప్రభాతవార్త



నిభందనలు అతిక్రమించి తిరుగుతున్న విద్యాసంస్థల వాహనాలపై రవాణా శాఖ అధికారులు కొరడా ఝులిపిస్తున్నారు. ఉపరవాణా కమిషనర్ రాజబాబు ఆదేశాలు మేరకు అధికారులు పలు బృందాలగా విడిపోయి ఆనందపురం మండలంలోని గంభీరంతో పాటు నగరంలోని ఎన్ఏడి కొత్తరోడ్డు, మద్దిలపాలెం, గాజువాక తదితర ప్రాంతాలలో పాఠశాల కళాశాల బస్సును విస్తృతంగా తనిఖీలు చేశారు. ఈమేరకు ఒక బస్సును సీజ్ చేసి ఏడు బస్సులపై కేసులను నమోదు చేశారు. ఈకార్యక్రమంలో మోటార్ వాహనాల తనిఖీ అధికారులు ప్రవీణ్ కుమార్, గణేష్ రెడ్డి, హరిప్రసాద్, మాధవి, సుమన్‌కుమార్, శిరీషాదేవి, లలితా శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

## 10వ వార్డులో అభివృద్ధి కార్యక్రమానికి శంకుస్థాపన

ఆరిలోవ, జూన్ 13, ప్రభాతవార్త



స్థానిక 10వ వార్డు పరిధిలోగల ఆదర్శనగర్‌లో అభివృద్ధి కార్యక్రమానికి శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు హాజరయ్యారు. అనంతరం ఆయన చేతులు మీదుగా పూజ కార్యక్రమాలతో శంకుస్థాపన చేశారు. సుమారు 30 లక్షల జీవీయంసీ నిధులతో కాలువలు నిర్మించునున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి, వార్డు అధ్యక్షులు గాడు అప్పలనాయుడు, బలగాం సుధాకర్, పేపర్ నాయుడు, కొండమ్మ, జనసైనికులు తిరుపతి పాల్గొన్నారు.


**న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను**

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

**న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన కేంద్రాలు**

ఎన్ఎడి, వేపగుంట, పెందుర్తి

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 17-06-2024 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**

డోర్ నెం.50-1-16/10/బి

దుర్గాగణపతి గుడి వెనుక, గవర్నమెంట్ మున్సిపల్ స్కూల్ ఎదురుగా

సీతంపేట, విశాఖపట్నం -530016


## 33వ వార్డులో టిడిపి సంబరాలు

జగదాంబ, జూన్ 13, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారాచంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా టిడిపి రాష్ట్ర గవర సామాజిక డైరెక్టర్ శరగడం భాస్కర్ ఆధ్వర్యంలో జివిఎంసి 33వ వార్డు పరిధిలో గల అల్లిపురం బంగారమ్మ మెట్టవద్ద సంబరాలు అంబరాన్నంటాయి. కేక్ కటచేసి బాణాసంచాకాల్చి చంద్రబాబునాయుడుకు, ఇతర మంత్రులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం శరగడం భాస్కర్ మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం చాలా వెనుకబడిపోయిందని, టిడిపి అధికారంలోకి రావడంతో స్వర్ణయుగం మొదలౌతుందన్నారు. చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని గాడినపెట్టి ప్రజల కష్టాలు తీరుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్జిఆర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు భీమరశెట్టివాను, సెక్రటరీ దేవరాజు, ఉపాధ్యక్షుడు బొట్టారమేష్, కోశాధికారి దొడ్డి రాంబాబు, సీనియర్ కార్యకర్తలు కొండమ్మ,తిరుమలరెడ్డి, శ్రీనివాస్, రావులమ్మ,సునీత తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ క్లస్టర్ ఆఫీస్ ప్రారంభం

విశాఖపట్నం, జూన్ 13, ప్రభాతవార్త



ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ నూతన క్లస్టర్ ఆఫీస్ గురువారం సాయంత్రం జీవన్ సమృద్ధి ప్రాంగణంలోని నాలుగవ అంతస్తు నందు రీజనల్ మేనేజర్ పతంకుమార్ పట్నాయక్ చేతుల మీదుగా ప్రారంభించబడినది విశాఖ, విజయనగరం, గాజువాక, రాజమండ్రి, కాకినాడ, తుని భీమిలి ఏరియా ఆఫీసులకు సంబంధించినది గృహ రుణాలు మంజూరు కొరకు అప్పుడు ప్రారంభించబోయే క్లస్టర్ ఆఫీస్ పనిచేస్తుందని తపన్ కుమార్ పట్నాయక్ తెలిపారు. భారతీయ జీవిత భీమా సంస్థ అనుబంధ స్థలం అయిన హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు గాను సౌత్ ఈస్టర్న్ రీజనల్ ఆఫీస్ హైదరాబాద్‌లో ముఖ్య కార్యాలయం కలిగి గృహరుణ మంజూరులో దేశంలో ప్రథమ స్థానంలో నిలిచిందని ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 13000 కోట్ల రూపాయల పైబడి రుణ వితరణ లక్ష్యంతో పనిచేస్తోందని తెలిపారు. ఈకార్యక్రమంలో సంస్థ రీజనల్ హెడ్ వై వి వి ఎస్ రామకృష్ణారావు క్లస్టర్ హెడ్ విజయశ్రీ ఎల్ఐసి సీనియర్ డివిజనల్ మేనేజర్ శ్రీశారదా ప్రసాద్ దాస్ మేనేజర్ (ఆపరేషన్స్) వై కె కె శాస్త్రి నగరంలోని ప్రముఖ బిల్డర్స్ న్యాయవాదుల సివిల్ ఇంజనీర్స్ పాల్గొని ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ సంస్థ పురోభివృద్ధికి శుభాకాంక్షలు అందించడం జరిగింది.

## 13వ వార్డులో టీడీపీ శ్రేణుల సంబరాలు

ఆరిలోవ, జూన్ 13, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు నాలుగోసారి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా స్థానిక 13వ వార్డులో ఎఎస్ఆర్ నగర్ మహిళా సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు అత్యధితక మెజారిటీతో గెలుపొందడంతో గురవారం విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ మన రాష్ట్రానికి సైకో పాలన పోయిందని, రాష్ట్ర ప్రజలకు మంచి రోజులు వచ్చాయని ఆనందం వ్యక్తం చేశారు. జై చంద్రబాబు, జై వెలగపూడి అంటూ నివాదాలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు పాత్రికొండ ధర్మారావు, వార్డు మహిళ అధ్యక్షురాలు మజ్జి రమణి, వార్డు ప్రధాన కార్యదర్శి యల్లమల్లి సురేష్, వడిసేలు శ్రీను, కనకల శ్రీను, షరీఫ్ తదితరలు పాల్గొన్నారు.

## డౌనూరు 'ఆశ్రమ'ప్రవేశాలకై దరఖాస్తుల ఆహ్వానం

### ప్రధానోపాధ్యాయుడు ప్రభుదాస్ ప్రకటన

కొయ్యూరు, జూన్13, ప్రభాతవార్త



మండలంలోని డౌనూరు గిరి జనసంక్షేమ ఆశ్రమపాఠశాలలో 2024-25 విద్యాసంవత్సరానికి సంభంధించి ప్రవేశాలకై దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ప్రధానోపాధ్యాయులు ప్రభుదాస్ ఒకప్రకటనలో తెలిపారు. ఈమేరకు పాఠశాలలో తొమ్మిదొ తరగతిలో 6, ఏడోతరగతిలో 4, ఆరోతగరతిలో 21, ఐదోతరగ తిలో27, నాలుగోతరగతిలో 22, మూడోతరగతిలో 40 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. పాఠశాలలో ప్రారంభంనుండి పదోతరగతి శతశాతం ఉత్తీర్ణత సాదిస్తుందని, అన్ని సబ్జెక్టులకు నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులున్నారని హెచ్ఎం తెలిపారు. విద్యార్థులకు ఉత్తమ విద్యతోపాటు నాణ్యమైన భోజనం అందిస్తూ, పరిశుభ్రమైన పరిసరాల్లుకలిగిన తమపాఠశాలలో ఆసక్తిగల అర్హులైన విద్యార్థులు జాయిన్‌కావాలని కోరారు.

## గిరిజనుల మనోభావాలు దెబ్బతీస్తే సహించం

### భేషరతుగా క్షమాపణ చెప్పాలి-చింతపల్లి జెడ్పీటిసి పోతురాజు బాలయ్య

కొయ్యూరు, జూన్13, ప్రభాతవార్త



గిరిజనప్రాంతంలో ఉంటూ, గిరిజనుల మనోభావాలు దెబ్బతీసేలా వ్యవహరిస్తే సహించబోమని, గిరిజనులను కించపరుస్తూ ప్రకటనలిచ్చి నవారు వెంటనే భేషరతుగా క్షమాపణచెప్పాలని చింతపల్లి జెడ్పీటిసి పోతురాజు బాలయ్య డిమాండ్ చేసారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ-అరకు, పాడేరు నియోజకవర్గాల్లో కూటమి అభ్యర్థులు ఎస్సీ,ఎస్టీలవలనే ఓటమి పాలయ్యారంటూ బిసివిభాగనేత ప్రకటించడంపై ఆయనిలా స్పందించారు. గిరిజనుల మనోభావాలు దెబ్బతీసిన వారిపై సుమోగా స్వీకరించి ఎస్టీ,ఎస్సీ అట్రాసిటికేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేసారు. గిరిజనులను కించపర్చే విధంగా ప్రకటనలిచ్చినప్పుడు వాటిని ఖండించేందుకు గిరిజనులంతా ఏకంకావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గిరిజన ప్రాంతంలో ఉంటూ, గిరిజనచట్టాలకు లోబడి ఉండాల్సిన కొంతమంది గిరిజనేతరనేతలు గిరిజనులకు వ్యతిరేకంగా ప్రకటనలివ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. గిరిజన ప్రాంతంలో ఎటువంటి ప్రజాప్రతినిధులను గెలిపించుకోవాలో? గిరిజనులకు తెలుసునని, తమకు ఎవరి సలహాలు అవసరంలేదన్నారు. మరోసారి ఇటువంటి ప్రకటనలుచేస్తే ఊరుకోబోమన్నారు.

## సామాజిక సేవపై ఆసక్తి ఉన్నవారికి ఉపాధి కల్పన

రాజవొమ్మంగి, జూన్ 13, ప్రభాతవార్త

సామాజికసేవపై ఆశక్తి ఉన్న యువతీ యువకులకు ఉపాధి కల్పన చేస్తున్నామని అబిషిక్త్ మెడికల్ ఎడ్యుకేషన్ న్యూట్రీషన్ ట్రస్ట్ డివిజనల్ ఇన్‌చార్జిలు బి,శ్రీను, ప్రభాకర్ తెలిపారు. ఇంటర్, డిగ్రీ చదివిన వారు ఈనెల 16 తేదీ లోపు పోన్‌నెంబర్లు 8500347177, 7989391699కు సంప్రదించాలని పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

## మూడు జెడ్పి పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు అందజేత

### యంఇఓలు రాంబాబు, టి.సూరయ్యరెడ్డి

రాజవొమ్మంగి, జూన్ 13, ప్రభాతవార్త



మండలంలో గల మూడు జెడ్పి ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలను గురువారం అందజేసి నట్లు యంఇఓలు ఎల్.రాంబాబుటి.సూర య్య రెడ్డి తెలిపారు. రాజవొమ్మంగి జెడ్పి ఉన్నత పాఠశాలకు 4,598 పాఠ్యపుస్తకాలను ఉపా ద్యాయులకు యంఇఓలు అందజేసారు. జెడ్డంగి జెడ్పి ఉన్నత పాఠశాలకు 1,381 పుస్తకాలు, లాగరాయి ఉన్నత పాఠశాలకు 781 పుస్తకాలను ఇవ్వడం జరిగిందని యంఇఓలు రాంబాబు, సూరయ్యరెడ్డిలు వెల్లడించారు. సిఆర్పీలు విష్ణువర్ధన్, శ్రీనివాస్, సతీష్, మంగరాజు, ఆదినారాయణరెడ్డి,సిబ్బంది సుజాత, ఉష, అటెండర్ ఏసుబాబు పాల్గొన్నారు.

## కొయ్యూరు సంక్షేమ బాలుర పాఠశాల-2లో 109 సీట్లు...

### రాజేంద్రపాలెం బాలికల పాఠశాలలో 336 సీట్లు ఖాళీ

కొయ్యూరు, జూన్13, ప్రభాతవార్త



మండలకేంద్రమైన కొయ్యూరు గిరిజన సంక్షేమ బాలుర -2లో 2024-25 విద్యాసంవత్సరానికి సంభంధించి 109 ఖాళీలు ఉన్నట్టు, ఆసక్తిగల అర్హులైన విద్యార్థులు జాయిన్‌కావాలని హెచ్ఎం దట్టెం బాలమురళీకృష్ణ ఒకప్రకటనలో తెలిపారు. ఈమేరకు పాఠశాల మూడోతరగతిలో 40, నాలుగో తరగతిలో 20, ఐదోతరగతిలో10, ఆరోతరగతిలో25, ఎనిమిదోతరగతిలో9, తొమ్మిదొ తరగతిలో5 మొత్తం 109 సీట్లుఖాళీలు ఉన్నట్టు వివరించారు. కాగా మండలంలోని రాజేంద్రపాలెం గిరిజనసంక్షేమ బాలికల ఆశ్రమపాఠశాలలో 2024-25 విద్యాసంవత్సరానికి సంభంధించి 336సీట్లు ఖాళీలు ఉన్నట్టు పాఠశాల హెచ్ఎం తెలిపారు. ఈమేరకు మూడోతరగతిలో 80, నాలుగోతరగతిలో 55, ఐదోతర గతిలో 50, ఆరోతరగతిలో52, ఏడోతరగతి లో21, ఎనిమిదో తరగతిలో34, తొమ్మిదోతరగతిలో 20, పదోతరగతిలో 24 మొత్తం 336సీట్లు ఖాళీలు ఉన్నట్టు వివరించారు. ఆసక్తిగల విద్యార్థునులు జాయిన్‌కావాలని హెచ్ఎం వివరించారు.

## సింగంపల్లిలో టిడిపి జెండా ఆవిష్కరణ

రాజవొమ్మంగి, జూన్ 13, ప్రభాతవార్త



సింగంపల్లి గ్రామంలో గురువారం టిడిపి పార్టీ జెండా ఆవిష్కరణతో బాటు విజయోత్సవ సంబరాలను పార్టీ శ్రేణులు ఘనంగా చేసారు. టిడిపి మండల పార్టీ అధ్యక్షులు గొల్ల పూడి పెద్దిరాజు టిడిపి జెండాను ఆవిష్కరించారు. కేక్‌ను కట్ అందరికీ పంపిణీ చేసారు. రంపచోడవరం నియోజకవర్గంలో టిడిపి ఎమ్మెల్యేగా శిరీషాదేవి, విజయ బాస్కర్ విజయోత్సవంలో భాగంగా ఈసంబరాలను చేస్తున్నామని నేతలు అన్నారు. మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, జెడ్పిటిసి వడుగుల జ్యోతి, మండల ప్రధాన కార్యదర్శి ముప్పన కేశవ్, మాజీ సొసైటీ అధ్యక్షులు గణజాల తాతారావు, సీనియర్ నాయకులు విశ్వా సత్తిరాజు, గణజాల రాము, నక్కా రాజు, జెట్టి మధు, మరిచర్ల శ్రీను, వరద సత్తిబాబు, మాజీ యంపిటిసి కొంగర సావిత్రి, తంటికొండ పంచాయితీ పార్టీ అధ్యక్షులు ఊటా చిన్న, విశ్వా గోపి, లోవ, పల్లి నానాజీ, దేశగిరి శివ, రాము, బద్రి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంచకర్లకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన 98వ వార్డు జనసేన ,టిడిపి, నేతలు

సింహాచలం జూన్ 13 ప్రభాతవార్త



ఎదిగిన కోద్ది ఒదిగి ఉండే నాయకుడు పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల.రమేష్‌బాబు జన్మదిన వేడుకలు వేపగుంట పంక్షన్ హాల్‌లో అంగరంగవైభవంగా జరిగాయి. ఉదయం 7 గంటలు నుండి అభిమానులు తరలివచ్చారు. 98 వార్డు జనసేన అధ్యక్షులు మజ్జి.సూరిబాబు, టిడిపి అధికార ప్రతినిధి సతివాడ.శంకరరావు, మజ్జి.చంద్రశ్రీనువాసరావు, ఫణిమనోహర్ ద్వారపూడి శ్రీనువాసరావు, మజ్జి.శ్రీనువాసరావు ,జనసేన పంచకర్ల.రమేష్‌బాబుకు జన్మదిన శుభకాంక్షాలు తెలిపారు. అనంతరం పుష్పగుంఛం అందజేసి సాలువా కప్పి సన్మానించారు. అనంతరం అర్చుకులతో వేద ఆశీర్వచనం చేశారు. పలు గ్రామాలు నుండి వచ్చిన అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు.

## రంపచోడవరంలో పారిశుధ్య పనులు

రంపచోడవరం, జూన్ 13, ప్రభాతవార్త



ప్రజలు అంటువ్యాధులు బారినపడకుండా ముందస్తులో భాగంగా పారిశుధ్య నిర్మూలనా కార్యక్రమాలను చేస్తున్నామని రంపచోడవరం పంచాయితీసర్పంచ్ మంగా బొజ్జయ్య అన్నారు. గురువారం రంపచోడవరం నుండి దేవీపట్నం వైపు వెళ్ళే రోడ్డును ఇరుప్రక్కల డ్రెయిన్లలో చెత్తను ప్రొక్లయిన్ సహాయంతో తీయించి సుదూర ప్రాంతాలను వాటిని తరలించారు. రంపచోడవరంలో అన్ని వీధులుల్లో గల డ్రెయిన్లలో చెత్తను తొలగించడం జరుగుతుందన్నారు. ప్రజల ఆరోగ్యభద్రతకు ఈచర్యలను చేపట్టామన్నారు.

## వంచంగిలో ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం

రాజవొమ్మంగి, జూన్ 13, ప్రభాతవార్త



వంచంగి గ్రామంలో ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం గురువారం జరిగింది. 55 మంది రోగులకు వైద్యసిబ్బంది పరీక్షలను చేసి మందులను ఇచ్చారు. ఈకార్యక్రమంలో హెల్త్‌అసిస్టెంట్ కోన్ల రాజబాబు, ఎఎన్ఎమ్‌లు రాజులమ్మ, కుమారి, 104 డిఇఓ శ్రీనివాస్, పైలెట్ శివకనకరాజు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.


**బ్యాంక్ ఆఫ్ బరోడా**

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

ఆశీలమెట్ట బ్రాంచ్, ప్లాట్ నెం.103, డి.నెం.47-7-41, 4వ లేన్, ద్వారకానగర్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్. ఫోన్ : 0891-2754240, 2703643, ఇ-మెయిల్ : asilme@bankofbaroda.com

**బంగారు నగల వేలం ప్రకటన**

దిగువ పేర్కొనబడిన వ్యక్తులు మా బ్యాంక్ నందు బంగారు నగలు తాకట్టు పెట్టి మా బ్యాంకు ద్వారా ఋణం పొందియున్నారు. సదరు ఋణములను చెల్లింపు పై ఎన్ని నోటీసులు పంపిననూ చెప్పిన గడువులోగా చెల్లించనందువలన బ్యాంకు నిబంధనల ప్రకారం బంగారు నగు బహిరంగ వేలము వేయుటకు నిర్ణయించడమైనది. సదరు ఋణగ్రహీతలు బ్రాంచ్ మేనేజర్‌ను సంప్రదించి బకాయి మొత్తాన్ని **తేది.27.06.2024 లోగా** చెల్లించవలెను. లేని యెడల **తేది.28.06.2024 శుక్రవారం మధ్యాహ్నం 3 గం॥లకు ఆశీలమెట్ట బ్రాంచ్** ఆవరణములో బంగారు నగలు వేలము వేయబడును. వేలములో పాల్గొనదలచినవారు **తేది.28.06.2024 మధ్యాహ్నం 3 గం॥లలోపు** ధరావత్తు సొమ్ము చెల్లించవలెను. ఆర్.బి.ఐ వారి ఉత్తర్వులు ప్రకారం ఒక ఋనగ్రహీతకు మంజూరు చేయబడిన వివిధ ఋణములలో ఏదైన ఒక ఋణము నిరర్ధక ఆస్తి (ఎన్.పి.ఎ) గా గుర్తించబడినచో అతనికి లేదా ఆమెకు చెందిన మిగతా అన్ని ఋనములు నిరర్ధక ఆస్తులుగా పరిగణించబడును.

**షరతులు & నిబంధనలు :** 1) హెచ్చు పాటదారుడు మొత్తం సొమ్ము అదే రోజు చెల్లించి వస్తువులను పొందవలెను. 2) ఏవిధమైన కారణం చూపకనే వేలం షరతులు మార్చుకొనుటకు గాని, వాయిదా వేయుటకు గాని వేలం ఆపుటకు గాని, రద్దు చేయుటకు గాని బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. 3) అడ్రస్సు నిర్ధారించు ఆధార్ కార్డు కాపీని గాని,పాన్‌కార్డు కాపీని గాని జతపరచవలెను. 4) ఈ ఖాతాదారు మరణించిన యెడల వారి వారసులకు ఈ ప్రకటన పూర్వకంగా తెలియపరిచినట్లుగా భావించవలెను. 5) అప్పులు నోటీసులు అందనివారు & నోటీసులు తిరస్కరించినవారు ఈ ప్రకటనను తుది నోటీసుగా భావించి **తేది.27.06.2024** తేదీలోగా సొమ్ము చెల్లించవలెను. 6) ఈ ప్రకటన ఖర్చు ఇందులో కనబరిచిన వారే భరించవలెను.

| ఖాతా నెంబర్లు | ఖాతాదారు పేరు & చిరునామా | బంగారు స్థూల బరువు |
|---|---|---|
| 12700600003675<br>12700600003777<br>12700600003899 | శ్రీ రమేష్ కుమార్ నాయుడు, తండ్రి. సాంబమూర్తి నాయుడు, డోర్‌నెం.11-246/1, చాందనపురి కాలనీ, ప్రహ్లాదపురం, విశాఖపట్నం-530027 | 19.37 గ్రా॥లు<br>19.80 గ్రా॥లు<br>23.26 గ్రా॥లు |

తేది : 13.06.2024

స్థలం : విశాఖపట్నం

సం/- బ్రాంచ్ మేనేజర్

బ్యాంక్ ఆఫ్ బరోడా



**ఫారం నెం. URC - 2**

**(2013 కంపెనీల చట్టం సెక్షన్ 374(b) ననుసరించి మరియు 2014 కంపెనీల నియమావళి యొక్క (అధీకృతమైన నమోదుకు) నియమం 4(1) ననుసరించి) చాప్టర్ XXI నందలి పార్ట్-1 పరిధిలో రిజిస్ట్రేషన్ గురించిన ప్రకటన.**

1. T.N.R. కనస్ట్రక్షన్స్ పార్టనర్‌షిప్ వారు వాటాలు (షేర్లు) ద్వారా "కంపెనీ లిమిటెడ్"గా నమోదు పొందుటకొరకు 2013 కంపెనీల చట్టం 366వ విభాగం ఉపవిభాగం (2) ననుసరించి నేటి నుండి 15 రోజుల తరువాత అలాగే 30 రోజులలోపు సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్ (CRC), ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ ఎఫైర్స్ (IICA), ప్లాట్ నెం.6,7 మరియు 8, సెక్టార్-5, ఐ.ఎమ్.టి. మానేసర్, గుర్గావ్ జిల్లా (హర్యానా), పిన్ నెం.122050 వారికి దరఖాస్తు చేసెదము అని ఈ ప్రకటన మూలముగా తెలియజేయుచున్నాము.
2. కంపెనీ ప్రధాన లక్ష్యాలు దిగువ సూచించటమైనది:- బిల్డర్స్, రియల్‌ఎస్టేట్ డెవలపర్స్, కాంట్రాక్టర్లు, డీలర్లుయొక్క అన్ని వ్యాపారాలు నిర్వహించుట మరియు నగదును అడ్వాన్స్ చేయటం ద్వారా మరియు కాంట్రాక్టులు చేసుకోవటం మరియు బిల్డర్స్, అద్దెదారులు, ఆక్రమణదారులు మరియు ఇతరులతో అన్ని రకాల ఏర్పాట్లు చేసుకోవటం, భూమి అభివృద్ధి చేయుట, సర్వీసు అపార్టుమెంట్లు, సర్వీస్డ్ ప్లాట్స్, హోటల్స్, మోటెల్స్, రెస్టారెంట్లు, హాలిడే మరియు హెల్త్ రిసార్ట్స్, ఫామ్ హౌస్‌లు, గెస్ట్‌హౌస్‌లు, నివాస మరియు వాణిజ్య ప్రాంగణములుతో పాటు వ్యాపార కేంద్రాలు మరియు ఆఫీసులు నిర్మించుట, భూముల భద్రత, ప్రైవేట్ లేదా ప్రభుత్వ టౌన్‌షిప్స్ ఏర్పాటు చేయుట మరియు అభివృద్ధి పరచుట, మరియు భూములు, భవనములు, ఫ్యాక్టరీలు, గృహాలు, ప్లాట్స్ మరియు ఇతర నివేశన మరియు వాణిజ్య ప్లాట్స్ కొరకు ఏజంటుగా లావాదేవీలు జరుపుట మరియు నివేశన, వాణిజ్య, పారిశ్రామిక ప్లాట్స్ మరియు ఆస్తులు నిర్మాణం / నిర్వహణ మరియు మార్పు చేయుట, మరియు వాటికి అన్ని ఆధునిక సదుపాయములు కల్పించుట మరియు అభివృద్ధి పరచుట ద్వారా అమ్మకం లేదా లీజు, మరియు నిర్మాణం కొరకు పెట్టుబడులు, నిధులు మరియు రుణాలు పొందటం, మరియు ఈ తరహా ప్రయోజనాలు కొరకు ఇతర సంస్థలను అభివృద్ధిచేయుట కార్యక్రమాలలో కంపెనీ నిమగ్నమైనది.
3. కంపెనీ ప్రతిపాదించిన మెమొరాండం ముసాయిదా మరియు అసోసియేషన్ ఆర్టికల్ కాపీని కంపెనీ రిజిస్టర్డ్ కార్యాలయం, డో.నెం. 22-89-7, 2వ పోర్షన్, పెదగంట్యాడ, విశాఖపట్నం -530044, ఆంధ్రప్రదేశ్ వద్ద తనిఖీ చేసుకోవచ్చును.
4. ఈ ప్రతిపాదన దరఖాస్తుపట్ల ఏ వ్యక్తికిఅయిన అభ్యంతరం ఉన్నచో తమ అభ్యంతరములను లిఖితపూర్వకంగా రిజిస్ట్రార్ చిరునామా సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్ (CRC), ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ ఎఫైర్స్ (IICA), ప్లాట్ నెం.6,7 మరియు 8, సెక్టార్-5, ఐ.ఎమ్.టి. మానేసర్, గుర్గావ్ జిల్లా (హర్యానా), పిన్ నెం.122050 వారికి ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి ఇరవై ఒక్క దినములు లోగా దాఖలు చేయాలి మరియు సదరు కాపీని దరఖాస్తుదారు కంపెనీ యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం చిరునామాకు పంపాలి.

తేదీ: 14 జూన్ 2024,

ప్రదేశం : విశాఖపట్నం

దరఖాస్తుదారుల పేర్లు:

(1) తిప్పల నాగిరెడ్డి (2) తిప్పల రాధ

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## మహాత్మాగాంధీ క్యాన్సర్ ఆసుపత్రిలో వైద్య శిబిరం గ్రాండ్ సక్సెస్




సాలూరు, జూన్ 13, ప్రభాతవార్త

సాలూరు పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా ఉన్న నవజీవన్‌పూర్ చిల్డ్రన్ హాస్టల్ లో గురువారం విశాఖపట్నం మహాత్మాగాంధీ క్యాన్సర్ ఆసు పత్రి, రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ వారి సౌజన్యంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం సక్సెస్ అయింది. ఈ శిబిరంలో వైద్య నిపుణులు డాక్టర్ సుభద్ర, రమ్య, సౌజన్య మహిళలకు క్యాన్సర్ నిర్ధారణ వైద్య పరీక్షలు ఇంకా స్త్రీలకు బ్రెస్ట్ క్యాన్సర్ వైద్య పరీక్షలు అలాగే క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్‌లు నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో 75 మందికి వైద్య పరీక్షలు నిర్వహించామని వారిలో క్యాన్సర్ కేసులు తొమ్మిది మందికి నిర్ధారణ అయ్యాయని అలాగే ఆరోగ్యశ్రీ పథకం ద్వారా చికిత్స అందిస్తామని డాక్టర్లు తెలియజేశారు. ఫ్రీ క్యాన్సర్ క్యాంప్ కండక్ట్ చేసిన వారు నవజీవన్ హాస్టల్ మేనేజర్ చిక్కాల చిన్నమ్మలు, రీసెర్చ్ కోఆర్డినేటర్ చిక్కాల స్వాతిశ్రీ, సుమన్, నాయుడు పాల్గొన్నారు.

## అక్కడ కళ నెరవేరింది : ఇక్కడ కళ చెదిరింది..



శృంగవరపుకోట, జూన్ 13, ప్రభాతవార్త

ఉమ్మడి విజయనగరం జిల్లాలో సాలూరు నియోజకవర్గ నుంచి కూటమి తరపున ఎమ్మెల్యేగా పోటీ చేసి మొదటిసారిగా గెలుపొందిన గుమ్మిడి సంధ్యారాణి ఏకంగా మంత్రి పదవిని చేజిక్కించుని ఆమె కళ నెరవేరింది. ఎస్.కోట నియోజకవర్గం నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలుపొందిన కోళ్ళ లలితకుమారికి వస్తుందన్న మంత్రి పదవి కళ చెదిరింది. మరి మంత్రివర్గ కూర్పులో ఏమి జరిగిందో గాని కోళ్ళకు మంత్రి పదవికి మొండిచేయి చూపించినట్లు తెలుస్తోంది. జిల్లాలో ఎమ్మెల్యేల జాబితాలో కోళ్ళకు మంచి సీనియారిటీ ఉంది. అంతేకాకుండా కోళ్ళ కుటుంబానికి యాభై ఏళ్ళకు పైగా రాజకీయ చరిత్ర ఉంది. ఈ ఒక్కసారైనా కోళ్ళకు మంత్రి పదవి వస్తుందని నియోజకవర్గంలో టీడీపీ శ్రేణులు గట్టి నమ్మకంతో ఉండేవారు. అయితే నమ్మకాలన్నీ ఒక్కసారిగా వమ్ము అయ్యాయనే చెప్పుకోవాలి మరోక విషయం ఏమిటంటే ప్రస్తుతం మంత్రి వర్గంలో 24 మంత్రి పదవులకు సంబందించి 23 మంది మంత్రి పదవులకు ప్రమాణ స్వీకారం జరిగింది ఇక ఒక్క మంత్రి పదవి చేయాల్సి ఉంది. మరి ఆ ఒక్క మంత్రి పదవికి కోళ్ళకు కేటాయిస్తారా లేదా రెండో విడత మంత్రి వర్గాన్ని కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేస్తే తరువాత అయినా కోళ్ళకు మంత్రి పదవి అవకాశం దక్కుతుందో చూడాల్సి ఉంది. ఏదిఏమైనా కోళ్ళ కుటుంబానికి ఉన్న రాజకీయ చరిత్ర చూసైనా ప్రస్తుతం మంత్రి దక్కకపోవడ ఆశ్చర్యకరమనే చెప్పక తప్పదు. మరి ప్రస్తుతం జరిగిన పరిణామాలు బట్టి తరువాత అయినా కోళ్ళకు మంత్రి పదవి దకు ్కతుందని నియోజకవర్గ ప్రజలు వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారనవడంతో ఎటువంటి సందేహం లేదు.

## ఎంపిటిసికి రాజీనామా చేసిన ఎమ్మెల్యే జగదీశ్వరి



కురుపాం, జూన్ 13, ప్రభాతవార్త

ఎల్విన్‌పేట ఎంపిటిసిగా ఉంటూ కరుపాం ఎమ్మెల్యేగా ఎన్నికైన తోయక జగదీశ్వరి తన ఎంటిసి పదవికి రాజీనామా చేశారు. జగదీశ్వరి రాజీనామా ఆమోదిస్తూ విజయనగరం జిల్లా పరిషత్ కార్యనిర్వాహణ అధికారి ఉత్తర్వులు జారీ చేశారు. తోయక జగదీశ్వరి ఎంపిటిసిగా ఉంటూ సార్వత్రిక ఎన్నికలలో కురుపాం ఎమ్మెల్యేగా పోటీ చేశారు. ఈ నెల మూడున ఎన్నికల ఫలితాల్లో ఆమె అధిక మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలుపొందారు. దీంతో ఒకే పదవి ఉండాలని నిబంధనలకు అనుగుణంగా ఈ నెల 6వ తేదీ తన రాజీనామా లేఖను గుమ్మలక్ష్మీపురం ఎంపిడివో ద్వారా జిల్లా పరిషత్ కార్యానిర్వాహణ అదికారికి పంపించారు. తన రాజీనామాను ఆమోదిస్తూ జిల్లా పరిషత్ కార్య నిర్వాహణ అధికారి ఉత్తర్వులు జారీ చేశారు.

## దేశం నాయకులను కలిసిన విఆర్వోఓలు



గరివిడి, జూన్ 13, ప్రభాతవార్త

గరివిడి మండల విఆర్ఓలు గురువారం గరివిడి మండల తెలుగుదేశం నాయకులను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు గురువారం బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో శుభాకాంక్షలు తెలుపుతూ గరివిడి మాజీ ఎంపిపి, జిల్లా రైతు సంఘ అద్యక్షుడు పైల బలరాం, మొదల టీడీపీ అధ్యక్షుడు సారేపాక సురేష్‌లను మండల విఆర్ఒల సంఘ ప్రతినిధులు కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బలరాం, సురేష్‌లు విఆర్ఒలతో కరచలనం చేశారు. కాగా చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీఎంగా బాద్యతలు నిర్వహించిన వెంటనే మెగా డిఎస్సీ, నాలుగు వేలకు పేదలకు పైకం పెంపు, అన్నా క్యాంటీన్‌లు నిర్వహణ, తదితర హామీలపై తొలి సంతకం చేయడం పట్ల బలరాం, సురేష్‌లు హర్షం వ్యక్తం చేశారు.

## వ్యాధులు ప్రబలకుండా చర్యలు



గరుగుబిల్లి, జూన్ 13, ప్రభాతవార్త

పంచాయతీ పరిధిలో అంటువ్యాధులు ప్రబలకుండా అవసరమైన చర్యలు చేపడుతున్నామని జిల్లా పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ అన్నారు. గురువారం శివ్వాం, గొట్టివలస తదితర గ్రామాలలో మురుగు నిల్వలు తొలగించడంతో పాటు తాగునీటి వనరుల ప్రాంతాలను పరిశీలించారు. కలుషిత నీరు కారణంగా వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. శివ్వాం గ్రామంలో కాలువలు పూడికతీత, జలజీవన్ మిషన్ ద్వారా నీటి సరఫరా పనితీరున పరిశీలించాఉ. ఇంటింటి కొళాయిలో భాగంగా 15 కొళాయిలను మరమ్మతు పనులు చేపట్టి తాగునీరు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ ఓ ప్రభాకరరావు, ఏఈ గౌరీ శంకరరావు, ఈవోపిఆర్‌డి లెంక గోపాలరావు, పంచాయతీ కార్యదర్శి బంటు అప్పారావుతో పాటు ఇంజనీరింగ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.



విజయనగరం మండలం, జొన్నవలస గ్రామంలో రైతుభరోసా కేంద్రం వద్ద వ్యవసాయ శాఖ అధ్వర్యంలో నిర్వహించిన 2024 ఖరీఫ్ కాలానికి సంబంధించి రైతులకు సబ్సిడీపై విత్తనాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు (విజయనగరం -ప్రభాతవార్త)

## ఉపాధి మస్తర్ యాప్ తొలగింపుపై కూలీలు ఆందోళన



రామభద్రపురం జూన్ 13, ప్రభాతవార్త

మండలంలో నర్సాపురం గ్రామంలో 150 మంది ఆరు గ్రూపుల కూలీలకు, మస్తర్ వేయకుండా రాజకీయాలకు అతీతంగా గురువారం మస్తర్ యాప్‌ను అధికారులు తొలగించారని ఎంపిడివో ఉపాధి హామీ పథకం ఏపీవోను చుట్టి ముట్టి కూలీలు ఆందోళనకు దిగారు. వెంటనే పోలీసు సిబ్బంది వచ్చి కూలీలను వెనుక్కి తగ్గించారు. ఈ విషయమై ఏపీవోను కూలీలు అడుగుగా టెక్నికల్ ఇబ్బందుల యాప్ అవలేదని సమాధానం ఇచ్చారు. ఈ గ్రామంలో రెండు వర్గాల వారు ఉండటంతో పనులు అధికార పార్టీ వర్గానికి ఇస్తున్నారని అధికారులతో ఘర్షణకు దిగారు. పనులు జరిగే చోట సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల మేట్ మగవాళ్లను తప్పించి ఆడవాళ్ళని నియమించి ఏ విధంగా పనులు జరుగుతున్నాయో ఏపీవో, సాంకేతిక సలహాదారుడు పర్యవేక్షణ చేపట్టాలని స్థానిక ఎంపిడివోకు తెలియజేశారు. వారం రోజులు మస్తర్ వెరిఫికేషణ అధికారులు చేయడం లేదని అధికారులు దూర ప్రాంతాల నుంచి రావడమే కష్టతరంగా ఉందని ఈ సమస్యను జిల్లా అధికారులు స్పందించి ఇరు వరాగ్ల వారికి సమానంగా పని కల్పించి రాజకీయాలకు వెళ్లకుండా కూలీలకు న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు.

## సెంచూరియన్ స్కాలర్ శ్రీదేవికి పిహెచ్‌డి ప్రధానం



నెల్లిమర్ల, జూన్ 13, ప్రభాతవార్త

సెంచూరియన్ విశ్వవిద్యాలయం సిఎస్ఇ విభాగం స్కాలర్ గద్దె శ్రీదేవికి వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత్ కుమార్ మహంతి బుధవారం పిహెచ్‌డి ప్రధానం చేశారు. శ్రీదేవి చేసిన ఎ స్టడీ ఆన్ డ్రగ్ రెస్పాన్స్ అండ్ సెన్సిటివిటి ప్రెడెక్షన ఆన్ క్యాన్సర్ ప్రొటీన్ యూజింగ్ రెగ్రెషన్ బేస్డ్ కన్వోల్యూషన్ నెట్ వర్క్స్ అండ్ క్యాన్సర్ డిసీజ్ క్లాసిఫికేషన్ యూజింగ్ ఫజ్జి సెట్స్ అనే అంశానికి చేసిన పరిశోధన కు గాను ఈ పిహెచ్‌డి ప్రధానం చేశారు. డీన్ ప్రొఫెసర్ మురళీ పర్యవేక్షణలో ఈ పరిశోధన జరిగింది. రీసెర్చ్ డీన్ డాక్టర్ కె.విజయబాబు కన్వీనర్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు ఆమెను అభినందించారు.

## స్టూడెంట్ కిట్ స్టోర్ పాయింట్‌ను సందర్శించిన రాష్ట్ర పరిశీలకురాలు కల్పన



నెల్లిమర్ల, జూన్ 13, ప్రభాతవార్త

మండల కేం ద్రం నెల్లిమర్లలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఏర్పాటుచేసిన స్టూడెంట్ కిట్ పాయింట్ ను రాష్ట్ర పరిశీకులకురాలు కల్పన, డిప్యూటీ డిఇఓ కె.వెంకటరమణ, సిఎంఓ ఆదినారాయణ తదితరులు గురువారం సందర్శించారు. మండలంలోని పాఠశాలలు, విద్యార్థులు సంఖ్య, మండలానికి సరఫరా అయిన పుస్తకాలు తదితరు వివరాలపై ఆరా తీశారు.పాఠశాలలకు పుస్తకాలను పంపిణీ చేసే ప్రణాళిక గురించి ఎంఇఓ ఈపు విజయ్‌కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. సక్రమంగా పుస్ ్తకాలు పంపిణీ చేయాలని, శత శాతం పుస్తకాలు విద్యార్థులకు చేరాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ2 ఈపు విజయకుమార్‌తో పాటు సిఆర్‌పిలు బురదా వెంకటరమణ, మొయిద అచ్చింనాయుడు, గరుగుబిల్లి లక్ష్మణరావు, ఈశ్వరరావు, రేవతి తదితరులు పాల్గొన్నారు.

## అచ్చెన్నాయుడును సత్కరించిన టీడీపీ నేత బంగార్రాజు



నెల్లిమర్ల, జూన్ 13, ప్రభాతవార్త

టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు, రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును విజయవాడలోని ఆయన స్వగృహంలో టిడిపి నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే దుశ్శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బంగార్రాజు మాట్లాడుతు రా ష్ట్రంలో టిడిపి, జనసేన,బిజెపి విజయదుందుభి మోగించిందని అన్నారు. మంత్రిగా ఎంపికయిన అచ్చెన్నాయుడును అభినందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ పిడుగు తోటారావుతో పాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబు విప్లమాత్మక నిర్ణయాలపై ప్రజల హర్షం

### నూతన క్యాబినెట్‌కు శుభాకాంక్షలు -నిరుద్యోగులకు మెగా డీఎస్సీ వరం -ప్రజలు సంక్షేమం - రాష్టాభివృద్ధికే ప్రాధాన్యం -టిడిపి జిల్లా అధ్యక్షులు కిమిడి నాగార్జున

చీపురుపల్లి,జూన్ 13, ప్రభాతవార్త



ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ ముఖ్యమంత్రి హోదాలో నారా చంద్రబాబు నాయుడు మెగా డీఎస్సీ ఫైల్‌పై మొదటి సంతకం చేయడంతో రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగుల నుంచి హర్షం వ్యక్తం అవుతుందని విజయనగరం జిల్లా టిడిపి అధ్యక్షులు కిమిడి నాగార్జున అన్నారు. రాష్ట్ర మంత్రులు గా ప్రమాణం చేసిన పవన్ కళ్యాణ్‌కి, లోకేష్‌కి, కొండపల్లి శ్రీనివాస్, గుమ్మడి సంధ్యారాణికి, ఇతర మంత్రి వర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్డీఎ కూటమీ అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ ఫైల్‌పై మొదటి సంతకం చేస్తానని చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ 16,347 డీఎస్సీ పోస్టులు భర్తీకి మొదటి సంతకం చేయడం చాలా గొప్ప విషయం అన్నారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, పెన్షన్ల పెంపు, అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ, స్కిల్ సెన్సెస్ దస్త్రాలు పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గురువారం ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే సంతకాలు చేశారన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన మొదటి రోజే పలు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకోవడం పట్ల ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఎన్డీఏ ప్రభుత్వ సారథ్యంలో రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందన్నారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షల మేరకే ఎన్డీఏ ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు.

## చింతకాయల అయ్యన్నపాత్రుడుని కలిసిన కొండపల్లి కొండలరావు



విజయనగరం, జూన్ 13,ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పోలేటబ్యూరో సభ్యుల, శాసనసభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడుని అమరావతిలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్, గంట్యాడ మాజీ ఎంపీపీ సభ్యులు కొండపల్లి కొండలరావు మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది.

## దొంగలు సంచరిస్తున్నారు... అప్రమత్తంగా ఉండాలి : సిఐ దివాకర్



బూర్జ, జూన్ 13, ప్రభాతవార్త

దొంగలు గ్రామీణ ప్రాంతాల్లో సంచరిస్తున్నారని ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని ఆముదాలవలస సీఐ దివాకర్ యాదవ్ అన్నారు. గురువారం బూర్జ పోలీస్‌స్టేషన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. విలువైన బంగారం, వెండి ఆభరణాలతో పాటు నగదు, ముఖ్యమైన వస్తువులను జాగ్రత్తగా భద్రపర్చుకోవాలని తెలిపారు. పగటి పూట గ్రామాల్లో అనుమానాస్పదంగా ఎవరు సంచరించినా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. రాత్రి వేళలో ఆరుబయట నిద్రపోకూడదని, అలాగే ఆలయాల్లో విలువైన వస్తువుల పట్ల జాగ్రత్త తీసుకోవాలని సూచించారు. ఇప్పటి వరకు నమోదైన చోరీకేసులపై ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నామని, దొంగతనాలకు పాల్పడిన వారిని పట్టుకుని బాధిత కుటుంబాలకు న్యాయం చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మండల ఎస్సై ప్రసాద్, పోలీసులు పాల్గొన్నారు.


## రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడుకు శుభాకాంక్షలు



జలుమూరు, జూన్ 13, ప్రభాతవార్త

రాష్ట్రమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకు గురువారం మంగళగిరిలో అతని నివాసం వద్ద జిల్లా పార్టీ అధ్యక్షులు కలమట మోహన్‌రావు, నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, సారవకోట ఎంపీపీ చిన్నాల కూర్మినాయుడు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా వీరితో పాటు జలుమూరు జెడ్పీటీసీ ప్రతినిధి, టీడీపీ నాయకులు మెండ రాంబాబు, పోలాకి మాజీ ఎంపీపీ తమ్మినేని భూషణ్‌రావు, చిన్నయ్య మాస్టార్, మెండ దాసునాయుడు గౌరవపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## సీఎం చీఫ్ సెక్రటరీగా రవిచంద్ర




జలుమూరు, జూన్ 13, ప్రభాతవార్త

రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు తొలి అధికారి, చీఫ్ సెక్రటరీగా జలుమూరు మండలం సవిరిగాం నివాసి ముద్దాడ రవిచంద్రను నియమించారు. తన ముఖ్య కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి ముద్దాడ రవిచంద్రను నియామకం పట్ల చాలా మంది అధికారులు, నాయకులు సంతోషిస్తున్నారు. ఈ నియామకం పట్ల సవిరిగాం వాసికి అరుదైన అవకాశం రావడంతో గ్రామ ప్రజలతో పాటు నియోజకవర్గ ప్రజలు అభినందనలు తెలిపారు.

## ఎమ్మెల్యే గొండు శంకర్‌కు కలెక్టర్ అభినందనలు

శ్రీకాకుళం, జూన్ 13, ప్రభాతవార్త



ఇటీవల జరిగిన ఎన్నికల్లో భారీ మెజార్టీతో శ్రీకాకుళం శాసనసభ్యునిగా ఎన్నికైన గొండు శంకర్‌కు జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ మనజీర్ జిలాని సమూన్ అభినందనలు తెలిపారు. గురువారం ఉదయం కలెక్టర్‌ను ఎమ్మెల్యే గొండు శంకర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మనజీర్ జిలాని సమూన్ ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి దుశ్శాలువతో సత్కరించారు. అనంతరం నియోజకవర్గ సమస్యలు, అభి వృద్ధి తదితర అంశాలపై చర్చించారు. నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కలెక్టర్‌ను శంకర్ కోరారు.

## శతశాతం ఉత్తీర్ణత సాధనకు కృషి చేసిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం

కొత్తూరు, జూన్ 13, ప్రభాతవార్త




గతేడాది పదో తరగతి ఫలితాల్లో మండలంలోని కడుము జెడ్పీహెచ్ పాఠశాలలో ఐదు వందల మార్కులు పైబడి పన్నెండు మంది సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొర్లె తిరుమలరావు అన్నారు. ఈ ఫలితాలతో మండలంలో మా పాఠశాల ద్వితీయ స్థానంలో నిలిచిందని ఆయన తెలియజేశారు. ఇంతటి ఘన విజయం వెనుక అహర్నిశలు శ్రమించిన ఉపాధ్యాయులను హెచ్ఎం తిరుమలరావు కొనియాడారు. ముఖ్యంగా హిందీ సబ్జెక్టులో పదో తరగతి విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించిన నేపథ్యంలో హిందీ ఉపాధ్యాయులైన బత్తుల వినీల, బోనెల కిరణ్‌కుమార్‌లను ప్రత్యేకంగా అభినందిస్తూ పుష్ప గుచ్ఛం అందించి దుశ్శాలువతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొర్లె తిరుమలరావు, పాఠశాల సిబ్బంది, కార్యదర్శి నేషనల్ గ్రీన్ క్రోర్ కార్యదర్శి తూతిక సురేష్, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది ఘనంగా సన్మానించారు. అంతకంటే ముందు అందరికీ నూతన విద్యా సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గొర్లె తిరుమలరావు, ఉపాధ్యాయులు తూతిక సురేష్, దార జ్యోతి, పెయ్యల రాజశేఖరం, బండారు గాయత్రి, వల్లూరు లక్ష్మనాయుడు, శివకల శ్రీవాణి బత్తుల వినీల, పడాల సునీల్, జన్నిచిన్నయ్య, కుదమ తిరుమలరావు, ముదిల శంకరరావు, కింజరాపు నిర్మలాదేవి, బోనెల కిరణ్‌కుమార్, గేదెల వెంకట భాస్కరరావు, గుంటు చంద్రం, యందవ నరేంద్రకుమార్ రబికుమార్ మహాపాత్రో, సుశ్మితా పాడి, సింగంశెట్టి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు పట్ల హర్షం

ఇచ్ఛాపురం, జూన్ 13, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నారా చంద్రబాబు నాయుడు వివాదాస్పద ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడం పట్ల ఐఎఎల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగరాజు పాత్రో హర్షం వ్యక్తం చేశారు. అలాగే 16వ వార్డులో విజయోత్సవాలు నిర్వహించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాల్గవసారి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు అధికారం చేపట్టడం, అతి చిన్న వయస్సులో అత్యధిక మెజార్టీతో గెలుపొంది హ్యాట్రిక్ సాధించి కేంద్ర మంత్రిగా కింజరాపు రామ్మోహన్‌నాయుడు ప్రమాణస్వీకారం, తెలుగుదేశం కంచుకోటలో హ్యాట్రిక్ విజయంతో ఎమ్మెల్యేగా డాక్టర్ బెందాళం అశోక్ ప్రమాణ స్వీకారం నేపథ్యంలో గురువారం 16వ వార్డులో విజయోత్సవాలు నిర్వహించుకున్నారు. పట్టణ ఉపాధ్యక్షులు నాగరాజుపాత్రో కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులతో ఆనందాన్ని పంచుకున్నారు. గత ప్రభుత్వానికి భిన్నంగా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు జరుగుతాయని ప్రజలు పార్టీ శ్రేణులు ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దిలీప్ సాహు, రమేష్‌పట్నాయక్, ఎల్.రవి, శ్యాంసుందరం యాదవ్, లక్ష్మిరెడ్డి రాజు, భైరవ్‌నాయక్, ప్రకాష్, శ్రీకాంత్, మచ్చ రాజా, రామకృష్ణ పండా, దట్టిమనోజ్, పాలేపు వాసు, సునీల్ సాహు, జినగ పుణ్యావతి, పూజారి అలేఖ్య, సప్పటి మీనాక్షి, సప్పటి ప్రభావతి, రోషిణి, సంఘవి, వనితా, అనూష, రోజా, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అచ్చెన్నకు సత్కారం

కోటబొమ్మాళి, జూన్ 13, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, టెక్కలి శాసనసభ్యులు కింజరాపు అచ్చె న్నాయుడు బుధవారం రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడంతో ఆయనను కోటబొమ్మాళి మండలం దంత గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు గురువారం విజయవాడలోని అచ్చెన్నాయుడు చాంబర్‌లో ఆయనకు శాలువాతో ఘనంగా సన్మా నించి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు, కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడుల నాయకత్వంలో శ్రీకాకుళం జిల్లా అభివృద్ధి పథంలో నడుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చల్ల సింహాచలం (సివిల్ కాంట్రాక్టర్), మండవెల్లి జగదీష్, ఐతం కాలేజీ అసిస్టెంట్ ప్లేస్‌మెంట్ అధికారి లంక చైతన , వెలమల రాము, జనసేన యూత్ నక్క సోమేశ్వరరావు, లండ పవన్‌కుమార్, తుంగ మహేష్ తదితరులు ఉన్నారు.

## పవన్ కళ్యాణ్‌కు అభినందనలు తెలిపిన పేడాడ

ఆముదాలవలస, జూన్ 13, ప్రభాతవార్త



జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా గురువారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆముదాలవలస నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేడాడ రామ్మోహన్‌రావు కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆముదాలవలస నియోజకవర్గంలో రాజకీయ పరిస్థితులపై చర్చించి, కూటమి అభ్యర్థి విజయం పట్ల రామ్మోహన్‌ను పవన్‌కళ్యాణ్ అభినందించారు. అనంతరం శాలువతో సత్కరించి, పొందూరు ఖద్దరును పవన్ కళ్యాణ్‌కు అందజేసి ఆ ఖద్దరు ధరించి శాసనసభలో అడుగు పెట్టాలని కోరారు.

## విత్తనాల కోసం ముందస్తు పేర్లు నమోదు చేసుకోవాలి

### ఇన్‌చార్జి వ్యవసాయాధికారి అప్పారావు



సంతబొమ్మాళి, జూన్ 13, ప్రభాతవార్త

ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి వ్యవసాయ శాఖ ద్వారా రాయితీపై వివిధ రకాల వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని సంతబొమ్మాళి ఇన్‌చార్జ్ మండల వ్యవసాయాధికారి ఆర్.అప్పారావు తెలిపారు. రాయితీ విత్తనాలు కావల్సిన రైతులు వారికి అందుబాటులో ఉన్న రైతు భరోసా కేంద్రాల్లో ముందుగా తమ పేర్లు నమోదు చేయించుకోవాలన్నారు. ఎంటియు 7029, ఎంటియు1224, ఎంటియు 1061, ఎంటియు 1064, ఎంటియు 1121, బిపిటి3291, బిపిటి 5204, ఎంటియు 1318 మరియు ఆర్‌జిఎల్ 2537 రకాల వరి విత్తనాలు రాయితీపై అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నమోదు చేయించుకున్న రైతులకు రెండు రోజుల్లో రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాలు పంపిణీ చేస్తామని ఏఒ అన్నారు.

## తూర్పు కార్పొరేషన్ డైరెక్టర్ పదవికి రాజీనామా చేసిన స్వామినాయుడు

సంతకవిటి, జూన్ 13, ప్రభాతవార్త



మండలంలో ఐదు సంవత్సరాలుగా పదోన్నతిని చేసిన గురుగుబిల్లి స్వామినాయుడు తూర్పు కార్పోరేషన్ డైరెక్టర్ పదవికి రాజీనామా చేసి ఎండిఓ కార్యాలయంలో రాజీనామా పత్రాన్ని ఎంపిడిఓకు అందజేయడం జరిగింది. ప్రభుత్వం మారడంతో ఆయన పదవికి రాజీనామా చేయాలని ఆర్డర్స్ రావడం జరిగింది.

## పవన్ కళ్యాణ్‌ను సత్కరించిన సత్తిబాబు



వీరఘట్టం, జూన్ 13, ప్రభాతవార్త

జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్‌కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా జనసేన పార్టీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ఉపాధ్యక్షులు గర్భాన సత్తిబాబు గురువారం మంగళగిరి లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలి పారు. ఈ సందర్భంగా పాలకొండ నియో జకవర్గంలో రాజకీయ పరిస్థితులపై చర్చించి కూటమి అభ్యర్థి విజయం పట్ల గర్భాన సత్తిబాబు పవన్ కళ్యాణ్ అభినందించారు. అనంతరం పాలకొండ నియోజకవర్గంలో ప్రధాన సమస్యలను పవన్ కళ్యాణ్‌కు వివరించి పత్రాన్ని అందజేశారు.

## మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన కళింగ కోమటిలు

కోటబొమ్మాళి, జూన్ 13, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, టెక్కలి శాసనసభ్యులు కింజరాపు అచ్చె న్నాయుడు బుధవారం రాష్ట్ర టీడీపీ కళింగ కోమటి సాధికారిక కన్వీనర్ బోయిన గోవిందరాజులు, ఉత్తరాంధ్ర కళింగ కోమటిలు గురువారం విజయవాడలోని అచ్చెన్నాయుడు చాంబర్‌లో ఆయనకు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో టీడీపీ, కేంద్రంలో బిజెపి అధికారంలోకి వస్తే కళింగ కోమటిలను ఓబిసిలో చేర్చుతామని ఎన్నికల ముందు శ్రీకాకుళం జిల్లా ప్రచారానికి వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ప్రకటించారు. దీంతో మరికొద్ది రోజుల్లో కళింగ కోమటిలను ఓబిసిలో చేర్చుతారని సంతోషంతో ఉన్నారు.

## చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం

రాజాం, జూన్ 13, ప్రభాతవార్త



ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే సుమారుగా 16వేల ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేస్తూ మెగా డిఎస్సీపై తొలి సంతకం చేశారు. ఈ సందర్భంగా రాజాం పట్టణంలో ఓ కోచింగ్ సెంటర్‌లో డిఎస్సీకు శిక్షణ తీసుకుంటున్న అభ్యర్థులు చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. డిఎస్సీ అభ్యర్థులు మాట్లాడుతూ తమ ఐదేళ్ల కలను సాకారం చేయడానికి తన సంతకంతో శ్రీకారం చుట్టిన చంద్ర బాబు, పవన్‌కళ్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. డిఎస్సీ నోటిఫికేషన్ ఎదురు చూపులు ఒక ఫలితం దక్కిందని అన్నారు.

## కొత్తూరులో ప్రైవేటు పాఠశాలలను తనిఖీ చేసిన మండల కమిటి

కొత్తూరు, జూన్ 13, ప్రభాతవార్త



రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ వారి ఆదేశాల మేరకు మండలంలోని ప్రైవేటు పాఠశాలలను గురువారం మండల కమిటీ సభ్యులు తనిఖీలు చేపట్టారు. మండల కమిటీలో సభ్యులైన మండల విద్యాశాఖాధికారి సిహెచ్ గోవింద్‌తో పాటు కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.గోవిందరావు ఉన్నారు. తనిఖీల్లో భాగంగా మండల కేంద్రం కొత్తూరులోని మహర్షి విద్యాలయ శ్రీరాజ్ శ్రీనివాస్ ఇంగ్లీష్‌మీడియం స్కూళ్లను ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ముఖ్యంగా ప్రైవేటు పాఠశాలల అనుమతి పత్రాలు పాఠశాలలలో ఉన్న మౌళిక సదుపాయాలు తదితర అంశాలను కమిటీ పరిశీలించింది. ఈ మేరకు మౌళిక సదుపాయాల పట్ల కమిటీ సంతృప్తిని వ్యక్తం చేసినట్లు తెలిసింది. అలాగే పాఠవాలల యాజమాన్యాలకు పలు సూచనలు చేసినట్లు తెలుస్తోంది. ప్రధానంగా స్కూల్ యూనిఫారం గాని నోట్ బుక్స్ గాని అధిక ధరలకు అమ్మినా, ఒత్తిడితో కూడిన మరియు సెలవు దినాల్లో ప్రత్యేక తరగతులు అనుమతులు లేకుండా నిర్వహించినా చర్యలు తప్పవని ఈ సందర్భంగా సూచించారు. వీటితో పాటు తరగతి గదుల్లో పరిమితికి మించి విద్యార్థులు ఉండరాదన్నారు. అలాగే యూడైస్ ప్లస్‌తో భౌతికంగా విద్యార్థులు సరిపోవాలని తెలిపారు. ఇదిలా ఉండగా పాఠశాలల పరిశీలనలో గుర్తించిన అంశాల నివేదికలను ఉన్నతాధికారులకు సమర్పించడం జరుగుతుందని మండల కమిటీ సభ్యులైన మండల విద్యాశాఖాధికారి సిహెచ్ గోవింద్, కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం ఎ.గోవిందరావులతో సహా ఎమ్మార్సీ సిబ్బంది కె.రాజేష్ పాల్గొన్నారు.

## మంత్రి అచ్చెన్నాయుడుకు అభినందనల వెల్లువ

సంతబొమ్మాళి, జూన్ 13, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు రాష్ట్ర మంత్రిగా ప్రమాణం చేసిన సంద ర్భంగా సంతబొమ్మాళి మండలానికి చెందిన పలువురు తెదేపా నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. సంత బొమ్మాళి మాజీ సొసైటీ అధ్యక్షులు అట్టాడ రాంప్రసాద్, సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షులు రెడ్డి అప్పన్న, కోట రాము మంత్రిని కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. అలాగే పార్వతీపురం మన్యం వాస్తవ్యులు ప్రముఖ నాడీ జ్యోతిష్యులు కాళిదాసు శర్మ కూడా మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపి ఆశీస్సులు అందించారు.

## సంప్రదాయ గురుకులాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం

**ప్రపంచం కూచిపూడి సంప్రదాయం వైపు చూసేలా చేద్దాం -హైందవ సంప్రదాయాన్ని భావితరాలకు అందిద్దాం -సంప్రదాయం వేసవి శిక్షణ తరగతుల శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ -భారతీయ కళలు, సంస్కృతిలను కాపాడుకోవాలి: డాక్టర్ దానేటి శ్రీధర్**



శ్రీకాకుళం, జూన్ 13, ప్రభాతవార్త

భవిష్యత్తులో సంప్రదాయ గురుకులాన్ని గొప్ప పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ తెలిపారు. శ్రీకాకుళం రూరల్ మండలం కల్లేపల్లి సంప్రదాయ గురుకులంలో సంప్రదాయం డైరెక్టర్ స్వాతి సోమనాథ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గురువారం వేసవి శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ ప్రపంచం కూచిపూడి సంప్రదాయం వైపు చూసేలా సంప్రదాయం గురుకులాన్ని తీర్చిదిద్దుదామని పేర్కొన్నారు. సంప్రదాయ గురుకులం ప్రశాంతతకు నిలయంగా ఉందని చెప్పారు. సంప్రదాయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి శ్రీకాకుళం పేరును ప్రపంచంలో వినిపించేలా ప్రతి ఒక్కరం కృషి చేద్దామన్నారు. హైందవ సాంప్రదాయ ధర్మాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. సంప్రదాయానికి 10 ఎకరాల స్థలాన్ని కేటాయించిన సందర్భంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. భవిష్యత్తులో ఏ అవసరం ఉన్నా తాను అండగా ఉంటానని గొండు శంకర్ హామీ ఇచ్చారు. అనంతరం గౌరవ అతిథి జనసేన నాయకులు డాక్టర్ దానేటి శ్రీధర్ మాట్లాడుతూ భారతీయ కళలకు, సాంస్కృతులకు ప్రాధాన్యం తగ్గిపోతున్న తరుణంలో సాంప్రదాయ గురుకులానికి ఏర్పాటు చేసి కూచిపూడి నాట్యం ద్వారా ఆ కలలను కాపాడుతున్న స్వాతి స్వామినాథ్ కు అభినందనలు తెలిపారు. కూచిపూడిలో శ్రీకాకుళం జిల్లాకు గొప్ప పేరు తీసుకొచ్చారని పేర్కొన్నారు. సాంప్రదాయమంటే తల్లిదండ్రులకు ఒక నమ్మకమని చెప్పారు. సాంప్రదాయ గురుకులం విద్యార్థులు ప్రదర్శించిన నాట్య కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం ఎమ్మెల్యే గొండు శంకర్ ను, డాక్టర్ దానేటి శ్రీధర్ ను ఘనంగా సత్కరించారు. చివరిగా విద్యార్థులకు ధ్రువపత్రాలను ఎమ్మెల్యే గొండు శంకర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ మూకళ్ళ శ్రీనివాసరావు, సాధు శ్రీనివాసరావు, మూకళ్ళ జయానంద్, వైస్ ప్రెసిడెంట్ మూకళ్ళ హైమావతి, మాజీ ఎంపిటిసి దుంగ శ్రీధర్, దుంగ రామకృష్ణ, వాడాడ భీమారావు, ఉప సర్పంచ్ సాధు రామారావు, మూకళ్ల వెంకట్రావు, గొద్దు సూర్యనారాయణ, గొద్దు మిత్ర, సాదు శ్రీనివాసరావు, సాధు కామేశ్వరరావు, ఎం సింహాచలంతోపాటు ఏడు పంచాయతీలకు చెందిన ముఖ్య నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్యం పనులను సమీక్షిస్తున్న కమిషనర్ రామప్పలనాయుడు



రాజాం, జూన్ 13, ప్రభాతవార్త

రాజాం పురపాలక సంఘం పరిధిలో ఉన్న పలు వార్డుల్లో వర్షాకాలం సీజన్ ప్రారంభం కావడంతో అంటు వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా బ్లీచింగ్ పౌడర్‌ను పిచికారి చేయిస్తూ పారిశుధ్యం పనులను సమీక్షిస్తున్నట్లు తెలిపారు. పురపాలక సంఘం పరిధిలో పలు వీధుల్లో ఉన్న మురికి గుంటలు, బావులు, బోరింగులు వద్ద సున్నంతో కలిపిన బ్లీచింగ్ పౌడర్‌ను దోమల నివారణకు ఫాగింగ్ ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ సిబ్బంది ఆదేశాలు జారీ చేశారు. కొత్తగా నిర్మించుకునే ఇళ్లకు ప్లాన్ కలిగి ఉండాలని, మున్సిపాలిటీ వారు అనుమతి తప్పనిసరిగా పొందాలని తెలిపారు.కమిషనర్‌తో పాటు శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ చేగొండి ప్రసాద్, శానిటరీ సూపర్‌వైజర్ ఆర్.జయరాజ్, శానిటరీ సెక్రటరీ రాంబాబు, టౌన్ ప్లానింగ్ సెక్రటరీ అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీకాకుళం వార్త

## పార్టీ సేవలకు గుర్తింపు ఏది?

### కాళింగులను గుర్తించని టీడీపీ - అభిమానుల్లో ఆందోళన

ఆముదాలవలస, జూన్ 13, ప్రభాతవార్త

ఆముదాలవలస ఎమ్మెల్యేగా ఎన్నికైన కూన రవికుమార్ పార్టీ కోసం చేసిన సేవలకు గుర్తింపు లేకపోవడంతో పాటుగా కాళింగ సామాజిక వర్గానికి మంత్రివర్గంలో ప్రాధాన్యత లేకపోవడం ఆ సామాజిక వర్గంలో సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతుంది. జిల్లాలో ప్రధాన సామాజిక వర్గంగా గుర్తింపు పొందడంతో పాటు విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణ జిల్లాలలో ఈ సామాజికవర్గ ప్రజలు అధికంగా ఉన్నారు. జిల్లాలో సీనియర్ నాయకుడిగా గుర్తింపు పొందడంతో పాటు కష్టకాలంలో చేతి చమురు వదిలించుకుని జిల్లా పార్టీలో అన్ని వర్గాలతో వివాదం లేకుండా పార్టీని నడిపించి ఇటీవల జరిగిన ఎన్నికల్లో పార్టీ ఘనవిజయం సాధించేందుకు తనదైన కృషి చేసిన కూన రవికుమార్‌కు గుర్తింపు నివ్వకపోవడంపై అటు సామాజికవర్గంలోనూ ఇటు కార్యకర్తల్లోనూ ఆందోళన ఆగ్రహం వ్యక్తమవుతుంది. రవికుమార్‌కు మంత్రివర్గంలో చోటు దక్కుతుందని కుటుంబ సభ్యులతో హాజరు కావాలని అధిష్టానం చెప్పినప్పటికి టీడీపీలో కొందరు సీనియర్ నాయకుల కుటిల రాజకీయాలతో మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత సీను మారి జాబితాలో పేరు లేకపోవడంపై సర్వత్రా చర్చ జరగడంతో పాటు కొందరు పుట్టిన రాజకీయ యత్నమే అంటూ చెప్పుకుంటున్నారు. ఒకే కుటుంబంలో ఒకే సామాజికవర్గానికి చెందిన వారికి రాష్ట్ర క్యాబినెట్‌లో స్థానం కల్పించడం, జిల్లాలో అతిపెద్ద సామాజిక వర్గానికి చెందిన కళింగ సామాజిక వర్గానికి చోటు లేకపోవడంపై ఆ వర్గం వారు రుసరుసలాడుతున్నారు. 2014లో కూడా టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ప్రాధాన్యత లేని విప్ పదవి అంటగట్టి చేతులు దులుపుకున్నారని అసహనం వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ అధికారంలో ఉండగా కళింగ సామాజిక వర్గానికి రాజ్యాంగ బద్ధమైన స్పీకర్ పదవి ఇచ్చినట్లు గుర్తుచేస్తున్నారు. వైసీపీ పాలనలో కళింగ కులస్తులకు స్పీకర్ పదవితో పాటు జిల్లా పరిషత్ చైర్మన్ పదవి కూడా కట్టబెట్టారని చెప్పుకుంటున్నారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఓటమి తర్వాత పార్టీ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా ఉన్న సమయంలో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ఇచ్చిన బాధ్యతను మోస్తూనే సొంత డబ్బులతో పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తూ వచ్చారు. వైసీపీ ప్రభుత్వం తప్పిదాలను పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షునిగా రవికుమార్ ప్రశ్నిస్తూ వచ్చారు. అదే క్రమంలో ప్రశ్నించే గొంతులను నొక్కే ప్రయత్నంలో అప్పటి ప్రభుత్వం రవికుమార్‌పై 14కు పైగా కేసులు నిర్బంధాలు, అరెస్టులు చేసినా వెరవకుండా పార్టీ జెండా తన అజెండాగా మార్చుకుని కార్యకర్తలకు అండగా ఉంటూ భరోసాని నింపారు. వైసీపీ వచ్చిన తర్వాత జిల్లాలో మొట్టమొదటగా కేసు నమోదు కాబడి అరెస్ట్ కాబడిన నాయకుల్లో రవికుమార్ ముందు వరుసలో ఉన్నారని చెప్పవచ్చు. నియోజకవర్గంలోనే కాకుండా జిల్లాలో అనేక సామాజిక వర్గాలకు రవికుమార్ అంటే ఎనలేని అభిమానం. ముక్కుసూటితనం, పోరాడేతత్వం, నీతి నిజాయితీకి మారుపేరుగా నిలుస్తారు. బంధాలకు బంధుత్వాలు చూడకుండా రాజకీయ అజెండాతో సొంత మేనమామను సైతం ధాటిగా విమర్శిస్తూ పాలనాపరమైన లోపాలను ఎత్తిచూపుతూ వచ్చారు. ఇటు నియోజకవర్గంలోనూ, జిల్లాలోనూ పార్టీ పరమైన కార్యక్రమాలు నిర్వహిస్తూ కార్యకర్తల్లో నిబ్బరాన్ని నింపుతూ వచ్చారు. రాష్ట్ర పార్టీ ఇచ్చినటువంటి కార్యక్రమాలతో ప్రభుత్వ పరిపాలన విధాన లోపాలపై విమర్శిస్తూ వచ్చారు. జిల్లాలో ఆయనకు ఉన్న గుర్తింపును చూసి ఓర్వలేక కొందరు రాజకీయ స్వార్థ ప్రయోజనాలతో మంత్రి పదవి రాకుండా అడ్డుకున్నారు అనేది కార్యకర్తల్లో బాహాటంగా నాటుకుపోయింది. వందలాదిగా కార్యకర్తలు బస్సులు ప్రత్యేక వాహనాలతో విజయవాడ ప్రయాణమై వెళ్లారు. తమ నాయకుడు మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తే చూడాలని భావించారు. తెల్లవారేసరికి పేరు లేదని తెలుసుకుని కార్యకర్తలు తెల్లముఖాలు వేసుకుని నిరాశతో నియోజకవర్గానికి వెనుదిరిగిన పరిస్థితి కనిపించింది. రాష్ట్రంలో ఉన్న అన్ని సామాజికవర్గాలకు ప్రాధాన్యత ఇచ్చిన పార్టీ అధ్యక్షులు చంద్రబాబునాయుడు జిల్లాలో ఉన్న కాళింగ సామాజికవర్గాన్ని గుర్తించకపోవడం ఏమిటని లోలోన రగిలిపోతున్నారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు యువగళం లాంటి కార్యక్రమాలకు ఇచ్చిన ఖర్చుకు వెనుకాడకుండా నియోజకవర్గంలో కార్యక్రమాలు చేపట్టేవారు. తమ్మినేని సీతారాం పార్టీని వీడి వెళ్లిన తర్వాత 2009లో నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ, కార్యకర్తల పరిస్థితి అయోమయంగా మారింది. ఆనాటి ప్రతికూల పరిస్థితులు ఉన్న సమయంలో కూడా పార్టీని భుజాన వేసుకుంటూ కార్యకర్తలకు పార్టీకి భరోసాగా నిలిచారు. నియోజకవర్గంలో అటు తమ్మినేని, ఇటు బొడ్డేపల్లి కోటలకు బీటలు చేర్చి తెలుగుదేశం పార్టీని నిలిపారు. కాళింగ సామాజిక వర్గంలో టీడీపీలో ఎంతో మంది నాయకులు ఉన్నప్పటికి రవికుమార్ పెద్దదిక్కుగా భావిస్తున్నారు. అటువంటి రవికుమార్‌కు మంత్రివర్గంలో చోటు లేకపోవడంతో ఒక్క టీడీపీలోనే కాదు అన్ని పార్టీల్లోనూ చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికైనా ఆ పార్టీ అధినాయకత్వం కళింగ సామాజికవర్గానికి చెందిన రవికుమార్ కొందరు రాజకీయ ప్రయోజనాలు ఆశించి రవికుమార్‌కు మంత్రి పదవి రానీయకుండా అడ్డుకట్ట వేస్తే భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ కళింగ సామాజిక వర్గం ఆగ్రహానికి గురి కావల్సి వస్తుందని సర్వత్రా చెప్పుకుంటున్నారు.

## పదవీ బాధ్యతలు స్వీకరించిన కింజరాపు రామ్మోహన్ నాయుడు

శ్రీకాకుళం, జూన్ 13, ప్రభాతవార్త



ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల్లో ఎంపీగా గెలుపొందిన కింజరాపు రామ్మోహన్ నాయుడు ఆయన తండ్రి దివంగత ఎర్రన్నాయుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, నరేంద్ర మోడీ, జిల్లా ప్రజల ఆశీర్వాదంతో పౌర విమానయాన శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈజ్ ఆఫ్ ఫ్లయింగ్ అనే ఉద్దేశ్యంతో తన పదవీ కాలంలో భారతీయ విమానయాన రంగాన్ని గ్లోబల్ లీడర్‌లలో ఒకటిగా చేయాలని ఆయన తెలిపారు. దేశంలో ఉండే ఎయిర్‌పోర్ట్స్ గాని, మనం చేసే కార్యక్రమాలు గాని ఎకో ఫ్రెండ్లీ, పర్యావరణానికి అనూకలంగా చేసే విధంగా కార్యక్రమాలు చేస్తామని అన్నారు. దానితో పాటు ఎయిర్ పోర్ట్స్ నిర్మాణాలు చేపడతామని, బడ్జెట్ కూడా నెల రోజుల్లో ప్రవేశపెట్టబోతున్నారు కాబట్టి దానికి కావల్సినటువంటి ఫండ్స్, స్కీంలు మా తాలుక ఆలోచన అంతా టైర్ టు టైర్ సీటీస్ కూడా ఎయిర్‌పోర్ట్ స్, సౌకర్యాలు చేరువ చేస్తామన్నారు. ఒక సాధారణ వాహనం కింద ఎయిర్ ఫ్లైయింగ్‌ని సామాన్యునికి అందుబాటులో తెస్తామని దీని కోసం మౌళిక సదుపాయాలు, ప్రాజెక్ట్స్ కొత్తగా మొదలు పెట్టాల్సినవి కావు గతం నుంచి నిర్వహించబడుతున్నాయని, కొన్ని మధ్యలో ఉన్నాయని, కేంద్ర ప్రభుత్వ సహకారంతో పూర్తిస్థాయిలో చేస్తామని తెలిపారు.

## పాఠశాలలకు విద్యార్థుల కిట్లు పంపిణీ



కోటబొమ్మాళి, జూన్ 13, ప్రభాతవార్త

ప్రభుత్వ యాజమాన్యంలో ఉన్న 12 ఉన్నత, 94 ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఈ విద్యా సంవత్సరానికి గాను చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు అందజేయడానికి సంబంధిత పాఠశాలలకు విద్యార్థుల కిట్లును గురువారం పంపిణీ చేస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారులు ఎస్.అప్పలరాజు, ఎల్.వి.ప్రతాప్‌లు తెలిపారు. ఈ మేరకు బుధ, గురువారాల్లో కిట్‌లను ఆయా పాఠశాలలకు పంపించడం జరిగిందని, అక్కడ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు ఈ కిట్లు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. 1 నుంచి 10వ తరగతి విద్యార్థులకు 5710 స్కూల్ బ్యాగ్‌లు, 4122 బెల్టులు, 5704 జతల బూట్లు, 11408 షాక్స్, 35124 నోటు పుస్తకాలు, 44929 పాఠ్యపుస్తకాలు మండలానికి చేరగా వాటని పంపిణీ చేస్తున్నట్లు ఎంఈఓలు తెలిపారు. ఒక్కో విద్యార్థికి మూడు జతలు చొప్పున యూనిఫాంలు ఇంకా రావాల్సి ఉందని, మండలానికి చేరిన వెంటనే పంపిణీ చేస్తామని తెలిపారు.

**SURNAME CHANGE**

I, **ROUTU VARALAKSHMI**, W/o Routhu **Lakshmana Rao**, R/at D.No.3-101, Pydibheemavaram Village & Post, Ranastalam Mandalam, Srikakulam Dist. Pin - 532409, I have changed my name from **ROWTU VARALAKSHMI** (OLD NAME) to **ROUTU VARALAKSHMI** (New Name). Shall henceforth be known as **ROUTU VARALAKSHMI** for all practical purposes.

**SURNAME CHANGE**

I, **ROUTHU LAKSHMANA RAO**, S/o Late **Pentayya** R/at D.No.3-101, Pydibheemavaram Village & Post, Ranastalam Mandalam, Srikakulam Dist. Pin - 532409, I have changed my name from **ROWTU LAKSHMANA RAO** (OLD NAME) to **ROUTHU LAKSHMANA RAO** (New Name) shall henceforth be known as **ROUTHU LAKSHMANA RAO** for all practical purposes.

14-6pg10.qxd:14-6pg10.qxd 1/1/02 6:06 AM Page 1



ఆట

# ఆస్ట్రేలియా ఓపెన్‌లో భారత్ షట్లర్ల శుభారభం



**ఢిల్లీ:** ఆస్ట్రేలియా ఓపెననబ్యాడ్మింటన్ టోర్నీలో భారత షట్లర్లు శుభారంభం చేశారు. సిడ్నీలో జరుగుతున్న ఆస్ట్రేలియా ఓపెన్ బ్యాడ్మింటన్ పురుషుల, మహిళల సింగిల్స్ విభాగాల్లో పలువురు తొలి రౌండ్ విఘ్నాన్ని విజయవంతంగా దాటారు. మిక్స్‌డ్ డబుల్స్‌లో సుమిత్- అర్జున్ అవార్డు గ్రహీత సిక్కిరెడ్డి ద్వయం 21-17, 21-19తో మలేషియాకు చెందిన లిమ్-వొంగ్‌ను ఓడించి రెండో రౌండ్‌కు దూసుకెళ్లారు. పురుషుల తొలి రౌండ్‌లో హెచ్‌ఎస్ ప్రణయ్ 21-10, 23-21తో బ్రెజిల్‌కు చెందిన కోలెహాడి ఒలివిరను ఓడించగా, కిరణ్ జార్జి 21-17, 21-10తో కెనడాకు చెందిన జియ డొంగ్‌ను చిత్తు చేసి రెండో రౌండ్‌కు చేరారు. సమీర్ వర్మ 21-10, 21-10తో ఆస్ట్రేఇయాను మట్టి కరిపించాడు. ఇక మంజునాథ్, రవి, సుబ్రహ్మణ్యస్, అభిషేక్ ఓటమిపాలయ్యారు. మహిళల సింగిల్స్‌లో మాళవిక బన్సోద్ 21-10, 21-8తో భారత్‌కే చెందిన మొపటిని ఓడించిగా, ఆకర్షి కశ్యప్ 21-14, 21-11తో ఉక్రెయిన్‌కు చెందిన పొలిన బురొవను చిత్తు చేసింది. అనుపమ ఉపాధ్యాయ 21-14, 23-21తో మలేషియాకు చెందిన వాంగ్ లియాంగ్‌ను ఓటమిపాల్చేసింది.

# ఇండియన్ గ్రాండ్ ఫ్రి లో తెలంగాణ నిత్యకు స్వర్ణం



**ఢిల్లీ:** ఇండియన్ గ్రాండ్‌ప్రి-3లో తెలంగాణ యువ అథ్లెట్‌కు స్వర్ణ పతకం దక్కింది. బెంగుళూరు వేదికగా జరుగుతున్న ఇండియన్ గ్రాండ్‌ఫ్రి-3లో అథ్లెట్ గందె నిత్య స్వర్ణ పతకంతో మెరిసింది. మహిళల 200 మీటర్ల రేసును నిత్య 24.23 సెకన్లలో ముగించి అగ్రస్థానంలో నిలిచింది. కాగా కర్నాటకకు చెందిన కావేరీ 24.38 సెక్లనలో, తమిళ నాడుకు చెందిన అభినయ 24.39 సెకన్లలో ముగించి వరుసగా రజత, కాంస్య పతకాలను కైవసం చేసుకున్నారు.

# టి 20 నుండి న్యూజిలాండ్ ఔట్

## 13 పరుగుల తేడాతో వెస్టిండీస్ గెలుపు

## సూపర్ 8కి చేరుకున్న కరేబియన్ జట్టు





**ఢిల్లీ:** ప్రతిష్టాత్మక ఐసీసీ టీ20 వరల్డ్ కప్-2024 టోర్నీ నుండి న్యూజిలాండ్ వైదొలగింది. ఈ టోర్నీలో మొదటి నుండి న్యూజిలాండ్ పేలవ ప్రదర్శన కొనసాగిస్తూనే ఉంది. దీంతో గురువారం వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో న్యూజిలాండ్ 13 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. ఫలితంగా టీ 20 వరల్డ్ కప్, 9వ ఎడిషన్ నుండి న్యూజిలాండ్ ఇంటి దారి పట్టాల్సి వచ్చింది. న్యూజిలాండ్ విజయం సాధించి సూపర్ 8కు చేరుకుంది. తరౌబా స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 149 పరుగులు చేసింది. వెస్టిండీస్ బ్యాటర్లలో రూథర్ ఫర్డ్ 39 బంతుల్లో 68 పరుగులు, 2 ఫోర్లు, 6 సిక్సర్ల కొట్టి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. మిగిలిన కరేబియన్ బ్యాటర్లు చెప్పుకోదగ్గ ప్రదర్శన చేయలేకపోయారు.

నికోలాస్ పూరన్ 12 బంతుల్లో 17 పరుగులు, బ్రాండన్ కింగ్ 12 బంతుల్లో 9 పరుగులు, అఖేల్ హుస్సేన్ 17 బంతుల్లో 15 పరుగులు, అంద్రూ రసూల్ 7 బంతుల్లో 14 పరుగులు, రామరో షెఫ్‌హార్డ్ 13 బంతుల్లో 13 పరుగులు, అల్జరీ జోసఫ్ 6 బంతుల్లో 6 పరుగులు చేయగలిగారు. న్యూజిలాండ్ బౌలర్లలో ట్రెంట్ బౌల్ట్ 3 వికెట్లతో సత్తా చాటగా, సౌథీ, ఫెర్గ్యూసన్ తలా రెండు వికెట్లు, నీషమ్, శాంట్నర్ చెరో వికెట్ సాధించారు. అనంతరం 150 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 136 పరుగులకే పరిమితమైంది. విండీస్ పేసన్ అల్జరీ సోసఫ్ 4 వికెట్లతో కివీస్‌ను దెబ్బతీశాడు. జోసఫ్ తన నాలుగు ఓవర్ల కోటాలో కేవలం 19 పరుగులు మాత్రమే ఇచ్చి 4 వికెట్లు సాధించాడు. అతడితో పాటు, స్పిన్నర్ మోటీ 3 వికెట్లతో చెలరేగాడు. ఇక బ్లాక్ క్యాప్స్ బ్యాటర్లలో గ్లెన్ ఫిలిప్స్ 33 బంతుల్లో 40 పరుగులే. 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో జట్టులో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అలాగే ఫిన్ అల్లెన్ 23 బంతుల్లో 26 పరుగులు, 3 ఫోర్లు, 1 సిక్స్, మిచెల్ సంట్నర్ 12 బంతుల్లో 21 పరుగులు చేసి జట్టుకు స్కోరు పెంచాడు. మిగిలిన వారు బ్యాటింగ్‌లో విఫమయ్యారు. డేవాన్ కాన్వే 5 పరుగులు, రచిన్ రవీంద్ర 10 పరుగులు, కానే విలియమ్స్‌న్ 1 పరుగు, డైరల్ మిచెల్ 12 పరుగులు, జేమ్స్ నీషమ్ 10 పరుగులు, టార్గెట్ బౌల్ట్ 7 పరులతో సరిపెట్టారు. కాగా ఈ విజయంతో వెస్టిండీస్ గ్రూప్ సి నుండి సూపర్-8కి అర్హత సాధించింది. ఇక ఓటమి పాలైన న్యూజిలాండ్ తమ సూపర్-8 అవకాశాలను మరింత సంక్లిష్టం చేసుకుంది. వాస్తవంగా అయితే ఈ టోర్నీ నుండి న్యూజిలాండ్ దాదాపు ఇంటి ముఖంపట్టిందనే చెప్పవచ్చు. రెండు ఓటములతో న్యూజిలాండ్ పాయింట్ల పట్టికలో 4వ స్థానంలో కొనసాగుతోంది. ఇప్పటికే గ్రూప్ సి నుండి విండీస్ సూపర్-8కు క్వాలిఫై కాగా, మ రో బెర్త్ కోసం ఆఫ్ఘనిస్థాన్ అడుగు దూరంలో నిలిచింది. ఇప్పటి వరకూ ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ ఆఫ్ఘన్ ఘన విజయం సాధించి గ్రూప్ సి పాయింట్ల పట్టికలో 2వ స్థానంలో ఉంది. ఆఫ్ఘన్‌కు ఇంకా రెండు మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. ఒక్క మ్యాచ్‌లో విజయం సాధించినా నేరుగా సూపర్-8కు ఆఫ్ఘనిస్థాన్ క్వాలిఫై అవుతుంది.

# టీమిండియా విజయంతో పాక్ హ్యాపీ

## సూపర్-8పై ఆశలు చిగురించిన దాయాది దేశం

## ఇక అమెరికా, పాక్‌కు ఐర్లాండ్ ఆట తీరే ఆధారం





**ఢిల్లీ:** టీ 20 వరల్డ్ కప్-2024 టోర్నీలో అమెరికాతో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా విజయం సాధించడం పట్ల భారత్‌కు చిరకాల శత్రువు పాకిస్థాన్ సంతోషంతో మునిగిపోయింది. సూపర్-8కు చేరుకోవడంలో విఫలమై ఇంటిదారి పట్టేందుకు సిద్ధమవుతున్న తరుణంలో టీమిండియా విజయం మళ్లీ పాక్ జట్టుకు ఆశలు చిగురించేలా చేసింది. సూపర్-8 దశకు చేరునే క్రమంలో తమ ఆశలు పదిలం కావడంతో పాక్ ఆనందంతో ఉబ్బితబ్బిబ్బవుతోంది. ఇదే సమయంలో ఇక చివరి అవకాశంగా అమెరికా, పాక్‌కు ఐర్లాండ్‌తో ఆడే మ్యాచ్ తీరుతోనే ఈ రెంటిలో ఏది సూపర్-8కు చేరుకుంటుందనేది ఆధారపడి ఉంటుంది. టీ 20 ప్రపంచ కప్-2024 ఆరంభంలో పాకిస్థాన్ వరుసగా రెండు మ్యాచ్‌లు ఓడిపోయింది. గ్రూప్ ఎ లో ఉన్న అమెరికా, టీమిండియా చేతిలో చిత్తైన బాబర్ అజం నేతృత్వంలోని పాక్ టీమ్ కెనడాపై గెలుపుతో ఒకింత ఊపిరి పీల్చుకుంది. అయితే సూపర్-8లోకి అడుగు పెట్టాలంటే అమెరికాతో పోటీ పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. అప్పటికే మొనాంక్ పటేల్ సేన రెండు విజయాలు సాధించి పాకిస్థాన్ కంటే మెరుగైన స్థితిలో ఉండటమే ఇందుకు కారణం. ఇలాంటి దశలో టీమిండియా-అమెరికా మ్యాచ్ ఫలితంపై పాకిస్థాన్ ఆశలు పెట్టుకుంది. ఈ మ్యాచ్‌లో రోహిత్ సేన అమెరికాను ఓడిస్తే పాక్ సూపర్-8కు చేరువయ్యే అవకాశం ఉంటుంది. అందుకు తగినట్లుగానే భారత్ టీమ్ బుధవారం నాటి మ్యాచ్‌లో అమెనికాను 7 వికెట్ల తేడాతో ఓడించింది. దీంతో పాయింట్ల పరంగా అమెరికా కంటే వెనకబడి ఉన్నా, రన్ రేటు పరంగా ఆ జట్టు కంటే మెరుగైన స్థితిలోకి పాక్ జట్టు వెళ్లింది. ఈ క్రమంలో తదుపరి ఐర్లాండ్తట మ్యాచ్‌లో తాము గెలవడం, అమెరికా ఓడటం జరిగితే పాక్ సూపర్-8కు చేరువయ్యే అవకాశం ముంగిట నిలిచింది. కాగా పాకిస్థాన్ సూపర్-8కు చేరాలంటే గ్రూప్ ఎ లో ఉన్న టీమిండియా ఇప్పటికే మూడు విజయాలతో ఆరు పాయింట్లతో టాపర్‌గా నిలిచి సూపర్-8కు చేరుకుంది. రెండో స్థానం కోసం అమెరికా, పాకిస్థాన్ పోటీ పడుతున్నాయి. ఈ రెండు జట్లు ఇప్పటికే గ్రూప్ దశలో మూడేసి మ్యాచ్‌లు ఆడాయి. అమెరికా రెండి విజయాలతో 4 పాయింట్లు సాధించగా, పాకిస్థాన్ ఒకటి గెలిచి 2 పాయింట్లతో నిలిచింది. అయితే టీమిండియా చేతిలో ఓటమి తర్వాత నెట్ రేట్ పరంగా అమెరికా పాక్ కంటే వెనుకబడింది. భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో ఓటమి కారణంగా అమెరికా నెట్ రేట్ +0.127 ఉండగా, పాకిస్థాన్ నెట్ రేట్ +0.191గా నమోదైంది. ఈ నేపధ్యంలో లీగ్ దశలో తమకు మిగిలిన ఆఖరి మ్యాచ్‌లో గెలిచిన జట్టు నేరుగా సూపర్-8కు చేరుతుంది. అయితే రెండూ తమ తమ మ్యాచ్‌లలో గెలిస్తే అప్పుడు నెట్ రన్ రేటు కీలకంగా మారుతుంది. ఇక ఆఖరి మ్యాచ్‌లో అమెరికా, పాకిస్థాన్‌ల ప్రత్యర్థి ఐర్లాండ్ కావడం విశేషం. ఈ రెండు జట్లలో ఏది సూపర్-8కు చేరాలన్నా ఐర్లాండ్ ఆటతీరుపై ఆధారపడి ఉంటుంది.

# వివాదాస్పద గోల్‌తో భారత్ ఓటమి

## ఫిఫా, ఎఎఫ్‌సిలకు ఫుట్‌బాల్ సమాఖ్య లేఖ



**ఢిల్లీ:** వివాదాస్పద గోల్ కారణంగా ఓటమి చెంద డంపై భారత్ సీరియస్‌గా తీసుకుంది. ఫెడరేషన్ ఇంటర్నేషనల్ డి ఫుట్‌బాల్ అసోసియేషన్ (ఫిఫా) వరల్డ్ కప్ క్వాలిఫికేషన్ ఆసియా జోన్‌లో మూడో రౌండ్‌కు ముందంజ వేయాలంటే తప్పనిసరిగా గెలవాల్సిన మ్యాచ్‌లో అనూహ్య పరిణామాల నేపధ్యంలో భారత్ ఓటమి చెందింది. ఈ మ్యాచ్‌లో ఖతార్ చేసిన వివాదాస్పద గోల్‌పై ఫిఫాతో పాటు, ఆసియా ఫుట్‌బాల్ సమాఖ్య (ఏఎఫ్‌సీ)లకు ఆలిండియా ఫుట్‌బాల్ సమాఖ్య (ఏఐఎఫ్ఎఫ్) అభ్యంతరం వ్యక్తం చేస్తూ లేఖ రాసింది. ఖతార్‌తో జరిగిన ఈ మ్యాచ్ 72వ నిముషంలో ఆ జట్టు ఆటగాడు యూఊసెఫ్ ఐమెన్ చేసిన గోల్ వివాదాస్పదమైంది. గోల్ లైన్ అవతల పడ్డ బంతిని అందుకున్న యూసుఫ్ గోల్ కొట్టినా రిఫరీ మాత్రం దానిని సరైందిగానే గుర్తించాడు. దీంతో ఆ నిర్ణయం వివాదాస్పదమైంది. దీనిపై ఆలిండియా ఫుట్‌బాల్ సమాఖ్య స్పందిస్తూ ఖతార్‌తో మ్యాచ్ ఓడటం భారత్ ఫుట్‌బాల్ అభిమానులను తీవ్ర నిరాశ పరించిందని తెలిపింది. అయితే ఆటలో గెలుపు ఓటములు సహజమని, కానీ క్రీడా స్ఫూర్తి చాలా ముఖ్యమని పేర్కొంది. మా టీమ్‌కు జరిగిన అన్యాయంపై విచారణ జరిపించాలని కోరుతున్నట్లు ఆ లేఖలో భారత్ పేర్కొంది.

# వడ్డీరేట్ల పెంపుజోలికి వెళ్లని ఫెడ్ రిజర్వ్

**వాషింగ్టన్, జూన్ 13:** అమెరికా కేంద్ర బ్యాంకు ఫెడ్‌రిజర్వు వడ్డీరేట్లను స్థిరంగా కొనసాగించడంతో టాప్ ఐటి సంస్థల్లో ఇన్వెస్టర్లు 25వేల కోట్ల వరకూ పెట్టుబడులు పెంచారు. ద్రవ్యోల్బణం కొంత మేర పెరిగే అవకాశాలుండటంతో వడ్డీరేట్ల జోలికి పోలేదు. అమెరికా కేంద్రబ్యాంకు పాలసీ రేట్లను కేవలం 5.25 నుంచి 5.50శాతం మధ్యనే ఉంచింది. 2024లో కేవలం ఒకే ఒక్క రేట్‌కట్‌కు వెళ్లవచ్చని అంచనాలు. ద్రవ్యోల్బణం తగ్గించేదిశగా చర్యలు తీసుకునేందుకే ఒకే ఒక్క రేట్ కట్ ఇవ్వాలని భావించినట్లు తెలుస్తోంది. రెండుశాతం ద్రవ్యోల్బణ లక్ష్యాలను అధిగమించేందుకు వీలుగా వడ్డీరేట్ల జోలికి వెళ్లలేదని తేలింది. దీర్ఘకాలంలో 2.8శాతంగా ఉండవచ్చని, అందువల్లనే ద్రవ్యోల్బణం 2.6శాతంనుంచి 2.4 శాతం మేర ఉండవచ్చని అంచనావేసింది. వడ్డీరేట్ల కట్స్ ఈఏడాదిలో తక్కువగానే ఉంటాయని అందువల్లనే ఇన్వెస్టర్లు ఈక్విటీ మార్కెట్లవైపునకు వెళ్లవచ్చన్న అంచనాలున్నాయి. 2025 లేదా 2026 సంవత్సరాల్లోనే ఒక పూర్తి పర్సంటేజ్‌పాయింట్ తగ్గించవచ్చన్న అంచనాలున్నాయి. నిరుద్యోగిత రేటు నాలుగుశాతంగా ఉంటుందని అంచనాఉంది. ఫెడ్‌రిజర్వు వడ్డీరేట్లను 2022లోను 2023లోను కూడా పెంచుతూ వచ్చింది. రెండేళ్లక్రితం అమెరికా ద్రవ్యోల్బణం 40 ఏళ్ల గరిష్టానికి చేరినపుడే వడ్డీరేట్లను తగ్గిస్తూ వచ్చింది. ఫెడ్ ఛైర్మన్ జెరోమ్ పావెల్ వడ్డీరేట్లకు సంబంధించి రేట్ కట్‌పై తుది సమీక్ష నిర్వహిస్తారని అంచనా. ద్రవ్యోల్బణం రెండుశాతానికి దిగి వచ్చిన తరుణంలోనే వడ్డీరేట్లజోలికి వెళ్లాలని నిర్ణయించారు. వినియోగరంగ ధరలు ఏడాది కంటే గరిష్టంగా 3.3శాతం పెరిగాయి. ముందునెల కంటే వార్షికవృద్ధిలో పెరిగింది. వినియోగరంగ ధరలసూచీ ఏప్రిల్, మేనెలల్లో నిలకడగా ఉంది. గ్యాసోలైన్ ధరలు క్షీణించడంకొంత మేలుచేసినా అద్దెలు, రెస్టారెంట్ ధరలు పెరగడంతో ధరలసూచీ కొంతమేర పెరిగింది. ఉపాధికల్పన పరంగా 2.72 లక్షల ఉద్యోగాలను మేనెలలో కొత్తగా వచ్చిచేరాయి. సగటువేతనాలు కూడా ఏడాది క్రితం కంటే 4.1 శాతంగా పెరిగాయి.



# 22న జీఎస్టీ మండలి 53వ సమావేశం

## కొత్త ప్రభుత్వంలో ఆర్థికమంత్రి తొలి సమీక్ష

**న్యూఢిల్లీ,జూన్ 13:** సార్వత్రికఎన్నికలు ముగిసాయి. ఇక కొత్తప్రభుత్వానికి వందరోజుల కార్యాచరణ కీలకంగా మారింది. ముందు రాబడులు పెంచుకోవడం, ప్రత్యక్ష పరోక్ష పన్నుల రాబడులను సమీక్షించడం కొత్త ఆర్థిక మంత్రి వంతుగా వచ్చింది. అందు కోసమే అన్నట్లుగానే బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొట్టమొదటి సారిగా 53వ జిఎస్టీ మండలి సమావేశం నిర్వహించనున్నారు. ఈనెల 22వ తేదీ ఢిల్లీలోనే ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన మండలి సమావేశం జరుగుతుందని జిఎస్టీ మండలి ఎక్స్ ఖాతాలో పోస్టుచేసింది. ఈ సమావేశానికి రాష్ట్రాల ఆర్థికమంత్రులు అందరూ హాజరవుతారు. జిఎస్టీ రంగానికి సంబంధించి అన్ని అంశాలను కూలంకషంగా చర్చించేందుకువీలుగా జిఎస్టీ మండలి సమావేశం క్రమానుగతంగా జరుగుతుంటుంది. పన్నురేట్లు, పాలసీ మార్పులు, పాలనాపరమైన అంశాలకు సంబంధించి ఎప్పటికప్పుడు సమీక్షచేస్తుంది. పరోక్ష పన్నులహయాంలో జీఎస్టీ మండలి అత్యంత కీలకంగా పనిచేస్తోంది. దేశ ఆర్థిక లక్ష్యాలు, పౌరులపై పన్నుభారం లేకుండా సరళీకృతం చేయడం, వ్యాపారులకు పన్నులభారం లేకుండాచూడటం వంటి అంశాల్లో కీలకంగా వ్యవహరిస్తోంది. 53వ జీఎస్టీ




మండలిలో వచ్చిన నిర్ణయాలు, సిఫారసులను వివిధ రంగాల నిపుణులు, వ్యాపారవేత్తలు, విధాన నిర్ణేతలు పౌరసంఘాలు వంటివాటితో చర్చించిన తర్వాత వాటిని అమలుచేయాలా వద్దా అన్నది నిర్ణయిస్తారు. పన్నువిధానం, వాణిజ్యం మొత్తం స్వరూపస్వభావాలను కూడా వీరే చర్చిస్తారు. 2017 జులై ఒకటవ తేదీనుంచిపరోక్ష పన్నుల వ్యవస్థలో జీఎస్టీ విధానం అమలుకు వచ్చింది. రాష్ట్రాలకు ఐదేళ్లపాటు ఈ పన్నులద్వారా ఒనగూరే నష్టానిభరించే విధంగా ఆనాడు జీఎస్టీ చట్టాన్ని రూపొందించారు. ఆ ప్రకారమే జీఎస్టీబకాయిలను రాష్ట్రాలకు విడుదల చేస్తున్నారు. మరోపక్క 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రధానిమోడీ మూడో ఎన్టీయే ప్రభుత్వం కేంద్ర ఆర్థిక బడ్జెట్‌రూపకల్పనలో కసరత్తులుచేస్తోంది. ఆర్థికమంత్రి ముందురోజే బాధ్యతలు స్వీకరించి బడ్జెట్ పరంగా సీనియర్ అధికారులతో చర్చలు జరిపారు. బడ్జెట్ రూపకల్పనకు ముందు ప్రాధాన్యతనివ్వాలని ప్రణాళిక, సమగ్ర విశ్లేషణకు అనుగుణంగా ఉండాలన్నారు. దేశఆర్థిక ప్రాధాన్యతలు, సవాళ్లకు అనుగుణంగా బడ్జెట్ ఉండాలని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ సూచించారు. మంత్రిత్వ శాఖలోని మొత్తం అధికారుల బృందం వ్యూహాత్మక, సమగ్ర ప్రణాళికను వచ్చే ఆర్థిక సంవత్సరానికిరూపొందించాలనిఆమె సూచించారు.

# వాణిజ్యం

## సెన్సెక్స్, నిఫ్టీలపై ఫెడ్‌రిజర్వు ఎఫెక్ట్!

**ముంబయి, జూన్ 13:** రికార్డుస్థాయిని చేరిన స్టాక్ మార్కెట్లు వెనక్కి తగ్గి చివరకు స్వల్ప లాభాలతోనే సరిపెట్టుకున్నాయి. బిఎస్ఇ సెన్సెక్స్ జీవనకాల గరిస్థానికి తొలి ట్రేడింగ్‌లో నమోదుచేసింది. 77,145.5 పాయింట్లకు చేరిన సెన్సెక్స్ చివరకు 76,811 పాయింట్ల వద్ద స్థిరపడింది. 204 పాయింట్ల ఎగువన ట్రేడింగ్ ముగిస్తే నిఫ్టీ 50 సూచీ కూడా 23,399 పాయింట్లువద్దకు చేరి 76 పాయింట్ల ఎగువన ట్రేడింగ్ నిలిపివేసింది. రికార్డుస్థాయిలో ట్రేడింగ్ గరిస్థానికి కూడా చేరింది. 23,481.5 పాయింట్ల వద్దకు చేరి చివరకు 23,399 పాయింట్ల వద్ద ముగిసింది. మహీంద్ర, టైటాన్ కంపెనీ, ఎల్అండ్‌టి, ఇండస్ ఇండ్ బ్యాంకు, టెక్ మహీంద్ర, అల్ట్రాటెక్ సిమెంట్, విప్రో, టిసిఎస్ వంటిసంస్థలు కీలక సూచీలకు మద్దతునిచ్చాయి. అంటే షేర్లు గరిష్టంగా పెరిగాయి. బిఎస్ఇ మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు 0.89 శాతం, చొప్పున పెరిగాయి. వివిధ సెక్టార్లపరంగా చూస్తే నిఫ్టీ బ్యాంకు, ప్రైవేటు బ్యాంకు సూచీలు 0.12 శాతం దిగువన ముగిసాయి. ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకే ఆసక్తి చూపించారు. నిఫ్టీ ఎఫ్ఎంసిజి 0.7శాతం దిగజారింది. నిఫ్టీ రియాల్టీ సూచీ మాత్రం రెండు శాతంపెరిగింది. ఇక సెన్సెక్స్ కంపెనీల్లో విప్రో,టెక్‌మహీంద్ర, నెస్లే, టైటాన్, హెచ్‌సిఎల్ టెక్, బజాజ్‌ఫైనాన్స్, ఇన్ఫోసిస్, కోటక్‌మహీంద్రా బ్యాంకు, టిసిఎస్, బజాజ్ ఫిన్‌సెర్వ్ సంస్థలు ఎక్కువ లాభాల్లో ముగిసాయి. హిందూస్థాన్ యూనిలీవర్, పవర్ గ్రిడ్‌సంస్థలు మాత్రమే వెనుకంజవేసినట్లు కనిపిస్తోంది. ఆసియామార్కెట్లలో సియోల్, హాంకాంగ్ మార్కెట్లు గరిష్టంగా ముగిస్తే టోక్యో,షాంఘై సంస్థలు దిగువనముగిసాయి. అమెరికా మార్కెట్లు ఆసాంతం లాభాల్లోనే ముగిసాయి. ఇక దేశీయ మార్కెట్లకు రిటైల్‌ద్రవ్యోల్బణం కూడా ప్రభావి తం చేసింది. మేనెలలో 4.75శాతం వద్ద నమోదయింది. ఏడాది కనిష్టానికి తగ్గిందని రిజర్వుబ్యాంకు అంచనాలకు అనుగుణంగానే ఉన్నట్లు వెల్లడి అయింది. రిజర్వుబ్యాంకు ఆరుశాతానికి అటూ ఇటూగా రిటైల్‌ద్రవ్యోల్బణం ఉంటుందని వెల్లడించిన సంగతి తెలిసిందే.



# రుణాల కోసం 'కార్పొరేట్'లో డిమాండ్: ఎస్‌బిఐ చీఫ్ దినేష్ ఖారా

**ముంబై, జూన్ 13:** కార్పొరేట్ రంగం నుంచి రుణాల కోసం డిమాండ్ పెరుగుతోందని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఛైర్మన్ దినేష్ కుమార్ ఖారాఅన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఉన్నటువంటి పరిస్థితులు ప్రస్తుతం మారాయి. కార్పొరేట్ సంస్థలు తమ బ్యాలెన్స్ షీట్‌లో తగినంత నగదు మిగులును కలిగి ఉన్నప్పుడు, వర్కింగ్ కేపిటల్ అవసరాలు, తమ కంపెనీ సామర్థ్య విస్తరణకు నిధులు సమకూర్చడానికి రుణాల కోసం వెతకడం ప్రారంభిస్తున్నాయి. వారి అవసరాల కోసం బ్యాంకులను సంప్రదిస్తున్నారు. ముఖ్యంగా రూ.5 లక్షల కోట్ల రుణాలు ఈ వరుసలో ఉన్నాయని దినేష్ ఖరా అన్నారు. వీటన్నింటినీ చూస్తే, ప్రైవేట్ రంగంలో మరిన్ని అవసరాల కోసంబ్యాంకులను సంప్రదిస్తున్నారు. ముఖ్యంగా రూ.5లక్షల కోట్ల రూపాయల రుణాలు ఈ వరుసలో ఉన్నాయని దినేష్ ఖారా చెప్పారు. వీటన్నింటిని చూస్తే, ప్రైవేట్‌రంగంలో మరిన్నిఅవకాశాలు ఉండబోతున్నాయని, ఈ రంగానికి విలువను సృష్టించే స్థితిలో ఎస్‌బిఐ ఉంటుందని ఆయన అన్నారు. రిటైల్ అగ్రికల్చర్, ఎంఎస్ఎంఇ రుణాలకు సంబంధించి, అధిక వడ్డీరేటు ఉన్నప్పటికీ కూడా ఎస్‌బిఐ ఈ సంవత్సరంలో రుణ పుస్తకంలో 16శాతం వృద్ధిని నమోదు చేయగలదని, పూచీకత్తు కోసం అసెస్‌మెంట్ చేస్తున్నప్పుడు, రుణగ్రహీతలు సకాలంలో రుణాన్ని తిరిగి చెల్లించగల సామర్థ్యం ఉందని తెలుసుకున్నామని తెలిపారు. హౌసింగ్, వెహికల్ లోన్‌లపై ఎలాంటి ఒత్తిడి లేదని ఖారా పేర్కొన్నారు.

# ఫెడ్ రిజర్వు నిర్ణయంతో ఐటి ఇన్వెస్టర్లకు రూ.25వేల కోట్ల లాభం

**ముంబయి, జూన్ 13:** ఫెడ్‌రిజర్వు పాలక వర్గం వడ్డీరేట్ల పెంపు లేదా కట్ జోలికి వెళ్లకపోవడంతో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సంస్థలకు సంబంధించిన షేర్లు గణనీయంగా పెరిగాయి. దీనితో ఇన్వెస్టర్ల సంపద 25 వేల కోట్లకుపైగా పెరిగింది. అమెరికా ద్రవ్యోల్బణ గణాంకాలు కొంత సరళీకృతం కావడం మానిటరీ పాలసీలో కొంతమేర సడలింపులకు దోహదం చేసింది. ఐటి కంపెనీల మార్కెట్ విలువలు 25,300 కోట్లు పెరిగి 31.23 లక్షల కోట్లకు చేరింది. అన్ని ఐటి కంపెనీల షేర్లు కూడా ఎన్ఎస్ఇ నిఫ్టీ ఐటి సూచీకి మద్దతునిచ్చాయి. వరుసగా మూడో రోజు ట్రేడింగ్‌లోకూడా పెరిగాయి. వినియోగరంగ ధరల సూచీ 3.3శాతం క్షీణించింది. మార్కెట్ అంచనాలు 3.4 శాతం కంటే తక్కువగా ఉండటం కూడా కొంతమేర స్టాక్స్‌కు కలిసొచ్చింది. ఉపాధికల్పన పెరగడం వల్లనే ఫెడ్‌రిజర్వు వడ్డీరేట్లను 50 బేసిస్ పాయింట్లు ఈ ఏడాది కోత విధిస్తుందని అంచనాలువేసారు. అయితే 25 బేసిస్ పాయింట్లు మాత్రమే ఈ ఏడాది కోత విధించే అంచనాలు ఫెడ్‌రిజర్వు ప్రకటించింది. ఫెడ్ ఫండ్ ఫ్యూచర్స్ ట్రేడర్లు ఈ ఏడాది చివరినాటికి 75 బేసిస్ పాయింట్లు కోత ఉంటుందని అంచనావేసారు. ఈ ఏడాది చివరి నాటికి మాత్రమే ఫెడరల్ ఓపెన్ మార్కెట్‌కమిటీ 25 బేసిస్ పాయింట్లు తగ్గించాలన్న సిఫారసులు కూడా ఐటి సంస్థలకు ఊతం ఇచ్చిందని తెలుస్తోంది. ఎందుకంటే స్టాక్స్ ఒక్కసారిగా పెరిగి ఇన్వెస్టర్ల సంపద 25 వేల కోట్ల వరకూ పెరిగింది. అమెరికాలోని స్థూల ఆర్థిక వ్యవస్థ స్థితిగతులకు అనుగుణంగా ఐటి సంస్థల పనితీరు ఉంటుంది. ఎందుకంటే ఎక్కువశాతం ఇండియా ఐటి కంపెనీలు అమెరికా క్లయింట్లతోనే డీల్స్ కలిగి ఉంటాయి. ఫెడ్ వడ్డీరేట్ల నిర్ణయంతోనే నిఫ్టీ ఐటి సూచీ ఒక్కసారిగా మూడోరోజు కూడా పెరిగింది.



# మే నెల రిటైల్ ద్రవ్యోల్బణం 4.75%

**న్యూఢిల్లీ, జూన్ 13:** వినియోగరంగ ధరలసూచి ఆధారిత ద్రవ్యోల్బణం అంటే రిటైల్ ద్రవ్యోల్బణం మేనెలలో 4.75 శాతానికి తగ్గింది. అంతకుముందునెలలో నమోదయిన 4.83శాతం నుంచి గణనీయంగా తగ్గింది. ఆహార ద్రవ్యోల్బణం మాత్రం స్థిరంగా 8.7శాతం వద్దనే ఉంది. దీనివల్ల పట్టణప్రాంతాల్లో గృహిణులకు కొంతమేర ఆహారధరల్లో 8.83శాతం అదనపు ఖర్చు ఉంటుంది. రిటైల్‌ద్రవ్యోల్బణం గత ఏడాది మేనెలలో 4.31శాతంగా నమోదయింది. ఆనాడు ఆహారధరలు మూడు శాతంకంటే తక్కువ నమోదయ్యాయి. సిపిఐ 0.5శాతం నెలవారీ పద్ధతిలోపెరిగింది. ఆహార ఉత్పత్తులధరల సూచీ మాత్రం 0.73శాతం పెరిగినట్లు తెలుస్తోంది. పట్టణగ్రామీణ వినియోగదారుల మధ్య ఈ ద్రవ్యోల్బణం వినిమయ ఖర్చుపరంగా కొంత తేడాలను తెస్తోంది. మేనెలలోగ్రామీణ కుటుంబ వ్యవస్థలకు ధరల్లో 5.3శాతం పెరుగుదల చవిచూసారు. పట్టణ ప్రాంత వినియోగదారుల్లో రిటైల్ ద్రవ్యోల్బణం రేట్ 4.15శాతంగా ఉంది. అంటే 4.14శాతం మార్చినెలలో ఉంటే 4.11శాతం ఏప్రిల్‌లోఉంది. ఆర్‌బిఐ అంచనాలు రిటైల్‌ద్రవ్యోల్బణం పరంగా 4.5శాతంగా ఉంటుందని వెల్లడించిన సంగతి తెలిసిందే. అంతేకాకుండా ఏప్రిల్ నుంచి జూన్‌త్రైమాసికంలో 4.9శాతం మేర ఉండవచ్చని అంచనావేసింది. మే నెల ధరలసూచీనిచూస్తే ఎక్కువ శాతం ఆహార ఉత్పత్తుల్లోనే పెరుగుదల నమోదయింది. కూరగాయలధరలు 27.3 శాతం, తృణధాన్యాలు 8.7శాతం, గుడ్లు 7.6శాతం, పండ్లు 6.7శాతం, పప్పుదినుసులు 17.14శాతంగా నమోదయ్యాయి. ఏడాదిమొత్తంగాచూస్తే పదిశాతంద్రవ్యోల్బణంగా అంచనావేసారు. ఇక మాంసం, చేపల ధరలు మేనెలలో 7.3శాతంగా ఉన్నాయి. ఏప్రిల్‌లో 8.2శాతం కంటే స్వల్పంగా తగ్గాయి. వంటనూనల ధరలు 6.7శాతంగా ఉన్నాయి. గతఏడాదితో పోలిస్తే గణనీయంగా తగ్గాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.